RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 343 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, మార్చి, 20, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

## రూ.3,04,965 కోట్లతో..

# తెలంగాణ బడ్జెట్



- శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క
- సభలో ఉప ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగం
- రాష్ట్ర సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం: భట్టి



## తెలంగాణలో ఇకపై గ్రామీణ రోడ్లకు కూడా

# టోల్ ఛార్జీలు..?

**హైదరాబాద్,మార్చి,19, తెలంగాణ పత్రిక:** తెలంగాణ శాసనసభలో ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో బడ్జెట్ కు రూపకల్పన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. సభలో బడ్జెట్ ప్రవేశపెడుతూ భట్టి విక్రమార్క ప్రసంగించారు. తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ పాలనను అందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చెప్పిన 'నీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో' అనే మాటలను పాటిస్తూ తమ ప్రభుత్వం ముందుకెళుతోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రయోజనాలు, ప్రజలకు జవాబుదారీతనం.. సుపరి పాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని, ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాము తాకట్టు పెట్టలేదన్నారు.

## తెలంగాణ హైకోర్టులో

# కేటీఆర్‌కు ఊరట



**హైదరాబాద్, మార్చి,19, తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరా మారావుకు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. సీఎంపై చేసిన వ్యాఖ్యల కేసును కొట్టేస్తూ బుధవారం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రెచ్చగొట్టే విధంగా కేటీఆర్ మాట్లాడారంటూ ఎంపీ అనిల్ సైఫాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. అయితే ఆ కేసును కొట్టేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షలతో తనపై కేసు నమోదు చేశారని వాదనల సందర్భంగా కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

## క్రేన్ వక్కపొడి సంస్థ కార్యాలయాలపై

# నేడు కూడా ఐటీ దాడులు!




**హైదరాబాద్, మార్చి,19, తెలంగాణ పత్రిక:** తెలుగు రాష్ట్రాల్లో క్రేన్ వక్కపొడి గురించి తెలియని వారుండరు. అయితే, క్రేన్ వక్కపొడి సంస్థ కార్యాలయాలపై నిన్నటి నుంచి ఐటీ దాడులు జరుగుతున్నాయి. ఇవాళ కూడా ఐటీ దాడులు కొనసాగాయి. గుంటూరులోని క్రేన్ వక్కపొడి సంస్థ చైర్మన్ కాంతారావు నివాసంలోనూ, ఆయన బంధువుల ఇళ్లలోనూ, కంపెనీ డైరెక్టర్ల ఇళ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు.
40 కిలోల బంగారం, 100 కిలోల వెండి, రూ.18 లక్షల నగదు సీజ్ చేసినట్టు సమాచారం.

## 'అంచనాలు భారీ..

# అమల్లో మాత్రం సారీ'

### - రాష్ట్ర బడ్జెట్‌పై కిషన్ రెడ్డి విమర్శలు




**హైదరాబాద్, మార్చి,19, తెలంగాణ పత్రిక:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 'అంచనాలు భారీ.. అమల్లో మాత్రం సారీ' అనేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు అమలు చేయలేమని తెలిసి.. తప్పించుకోవాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో అన్ని రంగాలను మోసం చేశారని సీరియస్ అయ్యారు. రాష్ట్రఅభివృద్ధిని మరిచిన బడ్జెట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటన చేశారు. ఇచ్చిన గ్యారంటీలు అన్ని అమలు చేసే వరకు తాము కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని అన్నారు. ప్రజలకు లబ్ధి జరిగే వరకు వెంటాడుతామని అన్నారు.

## భానుడి

# భగ భగ..

### దంచికొడుతున్న ఎండలు



**హైదరాబాద్,మార్చి,19,తెలంగాణ పత్రిక :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండలు దంచి కొడుతున్నాయి. భానుడి భగ భగలతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాధారణంగా మార్చిలో నమోదయ్యే ఉష్ణోగ్రతలకు భిన్నంగా ఈసారి ఎండల తీవ్రత అధికంగా ఉంది. కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గతేడాదితో పోల్చితే ఈసారి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. సాధారణం కంటే 3.3డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జనం ఉదయం 11గంటలు దాటిందంటే చాలు రోడ్డుమీదకు రావాలంటే జంకుతున్నారు. ఎండల తీవ్రతతో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగామారు తున్నాయి. 12 గంటలు దాటిందంటే జనంతో రద్దీగా ఉండే ప్రాంతాలన్నీ జనం లేక వెలవెలబోతున్నాయి. మిట్ట మధ్యాహ్నం రోడ్లపై జనం లేక కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ప్రజలు ఉదయం 11 గంటల నుంచి12 గంటలలోపు వారిపనులు ముగించుకుని ఇళ్లకు చేరుకుంటున్నారు. సహజంగా ఏప్రిల్‌లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది. కానీ ఈఏడాది మార్చి 2వ వారంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల తీవ్రత అధికంకావడంతో ఉక్కపోతతో జనంఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరో రెండురోజుల పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అ ధికారులు ఇప్పటికే హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు భయాందోళ నకు గురవుతున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఇక ఏప్రిల్, మేలో ఎలా ఉంటుందోనని ఆందోళనకు గురవుతున్నారు.

## మీరు పట్టుదల అంటే

# ఏంటో చూపించారు

### సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్షం నుంచి భూమిపైకి సునీత, బుచ్ విల్మోర్

### వ్యోమగాములను ప్రశంసిస్తూ ప్రధాని మోదీ ట్వీట్

### వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తి అని కొనియాడిన ప్రధాని



న్యూఢిల్లీ, మార్చి,19: సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపైకి తిరిగొచ్చిన సునీతా విలియమ్స్, ఇతర వ్యోమగాములను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. పట్టుదల అంటే ఏంటో చూపించారని, ఎంతో మందికి స్ఫూర్తి అంటూ వ్యోమగాములను కొనియాడుతూ ప్రధాని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. 'తిరిగి స్వాగతం క్రూ9. మిమ్మల్ని భూమి చాలా మిస్ అయింది. సునీతా విలియమ్స్, క్రూ9 వ్యోమగాములు మరోసారి పట్టుదల అంటే ఏమిటో మనకు చూపించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే వారి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తుంది. అంతరిక్ష అన్వేషణ అంటే మానవ సామర్థ్యాన్ని మించి సరిహద్దుల్ని దాటుకుని వెళ్లడం, కలల్ని నిజం చేసుకునే ధైర్యాన్ని కలిగి ఉండటం. సునీత ఒక ఐకాన్. తన కెరీర్ అంతటా స్ఫూర్తిని ప్రదర్శించారు. వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారందరినీ చూసి మేము చాలా గర్వపడుతున్నాం. కచ్చితత్వం, అభిరుచి, సాంకేతికత, పట్టుదల కలిస్తే ఏం జరుగుతుందో వారు చూపించారు"అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.



## కాంగ్రెస్ అసమర్థత వల్లనే

# రాష్ట్రంలో కరువు

### : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, మార్చి,19,తెలంగాణ పత్రిక :** శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. వర్షాలు సమృద్ధిగా పడ్డాయి నీళ్లు ఉన్నయి ఎండల వల్ల పంటలు ఎండుతున్నయి అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గు చేటు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్మెంట్ తెలియక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువులు నింపారు. కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయి.

## బడ్జెట్‌లో ఆడబిడ్డలకు

# తీరని అన్యాయం: కెటిఆర్

### కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం.. భట్టి బడ్జెట్‌పై కేటీఆర్ విమర్శ



**హైదరాబాద్, మార్చి,19,తెలంగాణ పత్రిక :** కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ విషయం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా స్పష్టంగా కనబడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్ర ఆర్థిక చోదక శక్తి హైదరాబాద్ మహానగరం.. ఇవాళ ఈ నగరం అధ్వాన్నంగా మారింది. పెండింగ్ ప్రాజెక్టులు పెండింగ్‌గా మిగిలిపోయాయి. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ మంత్రి. నగరంలో చేపట్టిన 42 ఫ్లై ఓవర్లకు గానూ 36 పూర్తి చేశాం. మిగతా 6 పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం రేవంత్ రెడ్డిది. ప్రభుత్వ హాస్పిటల్‌ను విధ్వంసం చేశారు. హాస్పిటల్స్‌లో మందులు దొరకని పరిస్థితి నెలకొందని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ ప్రభుత్వం. ఆర్థిక వ్యవస్థ పేకమేడలాగా కుప్పకూలుతుంది. కరోనా వైరస్ కంటే కాంగ్రెస్ వైరస్ ప్రమాదం.. ఇది బడ్జెట్ ద్వారా స్పష్టంగా కనబడుతుంది. పెద్ద పెద్ద డైలాగులు ట్రిలియన్ డాలర్ చేస్తరట.. ట్రిలియన్ డాలర్ అంటే ఎన్ని సున్నాలున్నాయో కూడా తెలియదు ఈ సన్నాసులకు.. ఎవరో చెబితే వీళ్లు చదివారు తప్ప వీళ్లకు ఉన్నదాన్ని కాపాడే పరిస్థితి లేదు. ట్రిలియన్ డాలర్లకు ఆర్థిక వ్యవస్థ చేసుడు కాదు.. ట్రిలియన్ డాలర్లకు అప్పుజేసే పరిస్థితి కనిపిస్తుంది. పదేండ్లలో కేసీఆర్ 4లక్షల 17వేల కోట్లు అప్పుజేస్తేకాంగ్రెస్ పార్టీ కారు కూతలు కోసింది.. కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఒకటే ఏడాదిలో ఒక లక్షా60 వేల కోట్లు అప్పు చేసింది ఇది వాస్తవమని రేవంత్ ఒప్పుకున్నారు అని కేటీఆర్ తెలిపారు. వీరిది 20 శాతం కమీషన్ పాలన.. దేశానికి సిగ్గుచేటు పాలన.. ఇది ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదు. ఆరు గ్యారెంటీలను గోవిందా అనిపించి ఢిల్లీకి మూటల పంపే బడ్జెట్ అని ఆరోపించారు.

## కాశీ బస్వరాజ్ పాటిల్10వ తరగతి పాఠశాల విద్యార్థులకు,పరిక్ష ప్యాడ్లు అందించటం జరిగింది




రాయికోడు తెలంగాణ పత్రిక మార్చ్ 19రాయికోడు మండల పరిధిలోని రాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో రాయిపల్లి మిత్ర బృదం తరుపున తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్10వ తరగతి పాఠశాల విద్యార్థులకు,పరిక్ష ప్యాడ్లు అందించటం జరిగింది. విద్యార్థులకు పరిక్షలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు వివరించి, సలహా సూచన ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేశ్, వినోద్,శశికల,మిత్ర బృంద సభ్యులు కాశి బస్వరాజ్, ధనంజయ్ పటేల్ సాయిలు శేఖర్,అంగన్వాడీ టీచర్ సమదాన తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదం పొందడంపై సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు



(తెలంగాణ పత్రిక రేగోడు మార్చ్ 19) ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదం పొందడంతో అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నందుకు రేగోడు మండల కాంగ్రెస్ నాయకులు రేగోడు లోని గాంధీచౌక్ వద్ద టపాకాయలు కాల్చి సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహా చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావ్, కో ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు శంకరప్ప, కొండాపురం మాజీ సర్పంచ్ సంగమేశ్వర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



(తెలంగాణ పత్రిక రేగోడు మార్చ్ 19) మండల కేంద్రమైన రేగోడులోని ఎంపీడీవో కార్యాలయం ముందు సీఎంఆర్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావ్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, కో ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, రేగోడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శంకరప్ప, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పజిల్, కుమ్మరి నారాయణ, శ్యామ్ రావు కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం(ములుగు) మార్చి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు 2020 సంవత్సరంలో ఎల్.ఆర్.ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ప్రస్తుతం ఫీజు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని, ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ 2020 కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించామని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు రి దరఖాస్తు అధికారులు పరిశీలించి రెండు రోజుల్లోనే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని అన్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించి క్రమబద్దీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్దీకరణ చేసుకోవాలని, ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్నివినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టెన్త్ క్లాస్ గవర్నమెంట్ హై స్కూల్

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న జెల్ల రవీందర్ కొండ నాగేంద్ర



తెలంగాణ పత్రిక మార్చ్ 19 జగిత్యాల జిల్లా ప్రతినిధి: ఈరోజు జగిత్యాల పట్టణ పరిధిలోని టి ఆర్ నగర్ లోని తెలుగు మీడియం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి విద్యార్థుల వేడుకలు సమావేశంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తారకరామా నగర్ జెల్ల రవీందర్ గారు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ గారు ఉపాధ్యాయ బృందము మరియు అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జెల్ల సరోజిన గారు,కొండ నాగేంద్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా రవీందర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులుఉన్నత విద్యను అభ్యసించి విద్యతోపాటు సమాజాభివృద్ధిలో మార్గదర్శకులుగా నిలు వాలని ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు పొంది భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అభినందించారు

## సంక్షేమ అభివృద్ధికి కేరాఫ్ రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి పరంగా దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ



తెలంగాణ పత్రిక మార్చి 19 జగిత్యాల జిల్లా ప్రతినిధి ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధికి మరియు సంక్షేమానికి పెద్దపీట వేసే విధంగా ఉందని టి ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెల్ల రవీందర్ అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వ విజయంగా భావిస్తున్నామన్నారు త్వరలో అర్హులందరికీ రేషన్ కార్డులు వివిధ సంక్షేమ పథకాలు అందుతాయని ఆశిస్తున్నామన్నారు

# విద్యా శాఖలో వసూలు రాజా..!

**- డబుల్ బెడ్రూం ఇప్పిస్తానంటూ డబ్బుల వసూలు - ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ మోసాలు చేస్తున్న వైనం - అమాయక ప్రజలే అతని టార్గెట్- కుకునూరుపల్లి మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆ ఉపాధ్యాయుడు- కీలకం కానున్న బాధితుని స్టేట్మెంట్..!**

కుకునూరుపల్లి, మార్చి 19,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ, అమాయకపు ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇప్పిస్తానంటూ మోసం చేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన సదరు వ్యక్తి వ్యవస్థకే చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నం చేశాడు. కొన్ని రోజుల క్రితం కుకునూరుపల్లి మండలంలోని ఒక వ్యక్తి వద్ద డబుల్ బెడ్రూం ఇప్పిస్తానంటూ, కొన్ని డబ్బులు వసూలు చేశాడు. డబుల్ బెడ్రూం వస్తది కావచ్చు అనుకున్న ఆ పేద, మధ్యతరగతి, ఇళ్ళు లేని వ్యక్తి ఆ ఉపాధ్యాయుడిని నమ్మి డబ్బులు ఇచ్చాడు. తన దగ్గర డబ్బులు లేవు అని ఎంత చెప్పిన వినకుండా, మాయ మాటలతో బాధితుణ్ణి ముగ్గులోకి దించి ఆ వ్యక్తి అతని వద్ద కొన్ని డబ్బులు తీసుకున్నాడు. నీకు డబుల్ బెడ్రూం రాని యెడల తీసుకున్న డబ్బులు కూడా తిరిగి ఇస్తానని కూడా అంగీకారం కుదుర్చుకున్నాడు. రోజులు గడుస్తున్న కొద్దీ, తనకు డబుల్ బెడ్రూం ఎందుకు రాలేదని సదరు వ్యక్తి ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుడిని ప్రశ్నించగా ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరింపులకు దిగసాగాడని డబ్బులు ఇచ్చిన వ్యక్తి తన సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. వేల రూపాయల జీతాన్ని పొందుతూ, ఉపాధ్యాయుని హోదాలో ఉన్నటువంటి ఆ ఉపాధ్యాయుని వ్యవహారం మొత్తం ఉపాధ్యాయ సమాజానికే కలంకం తెచ్చే విధంగా ఉండడం గమనార్హం. బాధిత వ్యక్తి ఈ విషయంపై తెలంగాణ పత్రిక ప్రతినిధిని ఆశ్రయించగా ఆ ఉపాధ్యాయున్ని ఈ విషయంపై పత్రిక ప్రతినిధి ఫోన్ లైన్ లో ఆరా తీసే ప్రయత్నం చేయగా సదరు ఉపాధ్యాయుడు





పత్రిక ప్రతినిధి పట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఇలాంటి క్రియలకు పాల్పడటం ప్రతి ఒక్కరు ఆలోచించదగ్గ విషయం. ఈ విషయం ఇప్పటికే జిల్లా విద్యా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి చేరినట్టు విశ్వసనీయ సమాచారం.

సదరు ఉపాధ్యాయున్ని విధుల నుండి తొలగించ డం ఖాయమేనన్న వాదన బలంగా వినిపిస్తుంది. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఆ వ్యక్తి చేస్తున్న వసూళ్లు ఒకటి మాత్రమే ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. వెలుగులోకి రాని వసూళ్లు మరెన్నో, బయటకు రాని బాధితులు మరెంత అమాయకులు ఉన్నారో అన్ని విషయాలు బయటకు రావాలంటే విద్యా శాఖ అధికారులు అతన్ని విధుల నుండి తప్పించి, ఆ వ్యక్తిని విచారణ సంస్థలకు అప్పగించి, ఇలాంటి అనధికార అవినీతికి అడ్డుకట్ట వేయాల్సిందే. చూడాలి మరి విద్యా శాఖ అధికారులు, జిల్లా విద్యాధికారి ఎలాంటి చర్యలు తీసుకుంటారో..!

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ అందజేత

**- మిత్రుని జ్ఞాపకార్థం 1999-2000 బ్యాచ్ విద్యార్థుల చేయూత- అభినందించిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు**

చిన్నకోడూరు, మార్చి 19, (తెలంగాణ పత్రిక):అకాల మరణం పొందిన మిత్రుని జ్ఞాపకార్థం చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ, నోట్ బుక్స్ అందించి మిత్రుత్వాన్ని చాటుకున్నారు. బుధవారం రామంచ ఉన్నత పాఠశాల 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇటీవల అకాల మరణం చెందిన ఎడ్ల శ్రీకాంత్ రెడ్డి జ్ఞాపకార్థం 15 వేల విలువగల సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అందించిన చేయూతను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాన ఉపాధ్యాయులు సత్తవ్వ, అబ్దుల్ షరీఫ్, అమ్మ కమిటీ చైర్మన్ భారతమ్మ, మిత్ర బృందం సభ్యులు బాలస్వామి, సుధాకర్,



నాగరాజు, కనకయ్య ఎల్లం, రాజేశం, నాగరాజు యాదయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

గజ్వేల్ టౌన్, మార్చి 19,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ లో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో తేదీ 21-3 -2025 రోజున ఉదయం 10 గంటల నుండి మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనితా అబ్రహం, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ శోభారాణి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ ఉద్యోగమేళాకు హాజరయ్యే అభ్యర్థులు పిజి, డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు అర్హులని, వీరు రెజ్యూమ్ జిరాక్స్ సర్టిఫికెట్స్ తీసుకొని రావాలని, రిజిస్ట్రేషన్ ఇతర వివరములకు 89857 10323 నెంబర్ కు సంప్రదించాలని తెలియజే శారు. ఇందులో ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫినాన్స్, ఐఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్, అపోలో, జెప్టో ఇతర కంపెనీలు పాల్గొంటాయని, అభ్యర్థులు



సకాలంలో రావాలని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

## తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఫోరం ,ములుగు జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ.




ఏటూరునాగారం(ములుగు) మార్చి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: తెలంగాణ పశుసంవర్ధక శాఖ ఫోరమ్ ములుగు జిల్లా (టీఎన్జీవోస్ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ రజిత మరియు కార్యదర్శి ఎం సుదర్శన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ముఖ్యఅతిథిగా హాజరై వెటర్నరీ ఫోరం నూతన క్యాలెండర్ నుఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ ఫోరం కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు కలిసికట్టుగా సంఘటితంగా పోరాడితేనే సమస్యల్ని పరిష్కరించుకోగలుగుతామని ఉద్యోగుల హక్కుల సాధనకై అందరు ముందుకు రావాలని కార్యవర్గ సభ్యులకి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఫోరం అధ్యక్షురాలు సిహెచ్ రజిత మాట్లాడుతూ టీఎన్జీవోస్ గొడుగు కింద తమరిని చేర్చుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి ఎ .కుమారస్వామి, మహిళా విభాగం కోశాధికారి వి.కవిత, వెటర్నరీ ఫోరం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తుల చేసుకోండి :కాంగ్రెస్



సిద్దిపేట ,మార్చి 19 (తెలంగాణ పత్రిక): రాజీవ్ యువ వికాసం'కు అర్హులం దరూ దరఖాస్తు కాంగ్రెస్ పార్టీ నాయకులు రడం కిరణ్ కుమార్ రావు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం ఈనెల 17 నుండి దరఖాస్తులను స్వీకరింస్తుదని తెలిపారు. క్యాటగిరీ-1 కింద రూ.లక్ష వరకు రుణం అందించి 80 శాతం రాయితీ ఇస్తుందని.. క్యా టగిరీ-2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుంది... క్యాటగిరీ-3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలలోపు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ ఇవ్వనుందని తెలిపారు.ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ ఐదవ తారీకు వరకు దరఖాస్తు వెబ్సైట్ టీజీ ఓబి ఎంఎంఎస్. సిజిజి. జి ఓ వి. ఐఎన్(tgobmms.cgg.gov.in) ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులూ..ఒత్తిడికి గురి కావద్దు. కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు యాదవ రెడ్డి



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 19: వార్షిక పరీక్షలలో 10వ, తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా రాయాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు యాదవ రెడ్డి స్టూడెంట్స్ కు సూచించారు. మండలంలోని మేచరాజు పల్లి హై స్కూల్ టెన్త్ విద్యార్థినీ విద్యార్థులకు వేం చారిటబుల్ ట్రస్ట్ వితరణ చేసిన ప్యాడ్స్ పెన్స్ పెన్సిళ్ల ను ఆయన హెచ్ఎం మంగతాయి తో కలిసి బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంచి మార్కుల సాధనకు ఇష్టంతో ప్రిపేర్ కావాలన్నారు.వేం చారిటబుల్ సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,కూరపాటి వెంకటేశ్వర్లు,కారోబార్ ధూబార్ల సాయిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకులం బాలికలకు'స్పెట్స్' అందజేత



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 19: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం లోని దృష్టిలోపం గల బాలికలకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి బుధవారం స్పెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా.సురేష్ మాట్లాడుతూ.. కళ్ళజోళ్ల ను సద్వినియోగం చేసుకోవాలని బాలికలకు సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.సురేష్, ప్రిన్సిపాల్ జయశ్రీ,ఆర్ బి ఎస్ కే డాక్టర్స్ శివరాం,సుభాషిని,హెచ్ఈఓ బిక్షపతి, హెచ్ వి కృష్ణకుమారి,ఫార్మసిస్ట్ సునీల్, ఏఎన్ఎం సుమలత పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి,మార్చి19(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎస్ .సి కాలనీ కి చెందిన గాదెపాక ఎల్లయ్య అనారోగ్యంతో ఈ నెల 9వ తేదీన మృతి చెందగా వారి కుల పెద్ద మనిషి గాదెపాక యాదగిరి అభ్యర్థన మేరకు పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మంగళవారం ఎల్లయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి కుమారుడు గాదెపాక (రిజిస్టర్)సోమన్నకు 10 వేల రూపాయలు అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు సునీత , సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె యాకయ్య, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, బురుక కుమార్, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, పసులాది ఐలయ్య, పసులాది ప్రశాంత్, గాదెపాక రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థకు ట్రంప్ చికిత్స!

ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక, అమెరికా నాయకత్వంలో నడుస్తున్న ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మొత్తంగా వ్యవస్థీకృత మార్పులకు లోనవుతోంది. దీనికి చోదకశక్తి అంతర్గతంగానే పని చేస్తోంది. గతంలో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు 'మహా మాంద్యం' ఏర్పడినప్పుడు 'న్యూ డీల్'ను ప్రకటించారు. 1970 దశకంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పినప్పుడు నయా ఉదారవాద విధానాలను ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. దానికి స్పందనగా ట్రంప్ నాయకత్వంలో ఈ మార్పులు జరుగుతున్నాయి. ఆర్థిక రంగంలో ట్రంప్ ప్రభుత్వం ప్రధానంగా ప్రవేశ పెడుతున్న మార్పులు అయిదు విధాలుగా ఉన్నాయి. వాటిలో మొదటిది: అధిక దిగుమతి సుంకాలను విధించడం. బైటకు తరలిపోయిన పరిశ్రమలను తిరిగి అమెరికాకు రప్పించడానికి, తద్వారా అక్కడ ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సుంకాల పెంపు చేపట్టినట్టు చెప్పి సమర్థించుకుంటున్నారు. దేశ భద్రతకు సైతం ఈ విధానం అవసరం అంటూ చెప్తున్నారు. అయితే, ఈ విషయంలో లోతుగా, ముందుచూపుతో వ్యవహరిస్తున్నట్టు తోచదు. ఈ విధానం అమలు విషయంలో ఊగిసలాటలు కూడా కనిపిస్తున్నాయి. చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టగల దేశాలకు తరలిపోయిన సరుకుల ఉత్పత్తి పరిశ్రమలు ఏ మేరకు వెనక్కి వస్తాయన్నది ప్రశ్నార్థకమే. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం దిగుమతి సుంకం విధించారు. తర్వాత వెనక్కి తగ్గారు. కొంత జాగు తర్వాత తిరిగి సుంకం విధించారు. చైనాపై విధించే సుంకాలను పెంచారు. కార్లు, ఇతర వాహనాలు, స్టీల్, అల్యూమినియం తదితర ఉత్పత్తుల మీద కూడా సుంకాలను ప్రకటించారు. దానికి ప్రతిస్పందనగా అమెరికాతో వాణిజ్యం నడిపే దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలను ప్రకటిస్తున్నాయి. రెండవ మార్పు: బడా పెట్టుబడిదారులు అమెరికన్ రాజ్య వ్యవస్థను స్వాధీనం చేసుకోవడం. ఇంతవరకూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వంటి నియంత్రణ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా ఉన్నాయి. గతంలో ఎస్ఇసి క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పగ్గాలు వేయడానికి ప్రయత్నించింది. అమెజాన్, మెటా వంటి గుత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫాం సంస్థలను అదుపు చేయడానికి ఎఫ్‌టిసి ప్రయత్నించింది. ఇప్పుడు ఈ స్వతంత్ర సంస్థలను అమెరికన్ అధ్యక్షుడి శ్వేతసౌధానికి జవాబుదారీగా వ్యవహరించేలా వాటి ప్రతిపత్తిని మార్చివేశారు. బడా పెట్టుబడులు యథేచ్ఛగా దోచుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు అమెరికా లోని అగ్రశ్రేణి బడా వ్యాపారవేత్తలందరూ ట్రంప్ వెనుక మోహరించి వున్నారు. ట్రంప్ కు చెందిన విధాన రూపకల్పన వేదికలలో సైతం వారు ప్రవేశించారు. వారందరిలోకీ చెప్పుకోదగ్గవాడు ఎలన్ మస్క్. ఎక్స్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు, టెస్లా అనే వాహన తయారీ సంస్థకు అతడు అధిపతి. ఇప్పుడు ఎలన్ మస్క్ నేతృత్వంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంచే ఒక శాఖను ఏర్పరిచాడు ట్రంప్. అదే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ. దీనికి 50 బిలియన్ల డాలర్లు కేటాయించాడు. ప్రభుత్వానికి చెందిన ఏ విభాగమైనా ఈ డిఓజిఇ కి జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. మూడవ మార్పు: అమెరికాతో వాణిజ్య పరంగా, దౌత్య పరంగా సంబంధాలు నెరపే దేశాల నుండి తమకు కావలసిన వ్యూహాత్మకమైన భూభాగాలను, సహజ వనరులను, ఇతర సదుపాయాలను ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. గ్రీన్‌లాండ్, పనామా కాలువ, గాజా భూభాగం తనకే స్వంతం అని ప్రకటించాడు. అదే సమయంలో ఆయా మిత్ర దేశాలకు అందిస్తూ వచ్చిన ఆర్థిక, సైనిక సహాయాలకు కోత పెడుతున్నాడు. నాలుగవది: ఉక్రెయిన్‌లో గాని, గ్రీన్‌లాండ్‌లో గాని, ఇతర దేశాలలో గాని ఉన్న కీలకమైన ఖనిజాలను తమకు కేటాయించాలని బెదిరిస్తున్నాడు. తర్వాత అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడేలా లేదు. ఐదవది: ప్రపంచ రాజకీయాలన్నీ అమెరికా చుట్టూ మాత్రమే తిరిగేలా చేయడానికి రష్యాతో మళ్ళీ సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. యూరప్ దేశాలతో సంబంధాలలో కూడా మార్పులు చేస్తున్నాడు. రష్యాతో సంబంధాలు మెరుగుపడితే ఆ దేశంలో లభించే ముడిసరుకులను అమెరికా పొందగలుగుతుంది. అమెరికాతో యూరప్ దేశాలు వ్యాపార సంబంధాలను కొనసాగిస్తాయి కాని వాటి రక్షణ బాధ్యత నుండి అమెరికా వైదొలగుతుంది. %-% ఇదీ ట్రంప్ విధానం. ట్రంప్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించిన శ్వేత కార్మికులకు ఏదో ఒరగబోతోందన్న అభిప్రాయాన్ని కలిగించడం. అమెరికాకు మళ్ళీ పరిశ్రమలు తిరిగి వచ్చేస్తే వాటిలో తమకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు వారిలో కలిగించడం. ముఖ్యంగా అత్యంత సంపన్నుల ప్రయోజనాల కన్నా ట్రంప్ తమ ప్రయోజనాలను కాపాడేందుకే అధిక ప్రాధాన్యతనిస్తున్నాడన్న భ్రమలు వారిలో కలిగించడం ఒక లక్ష్యం. బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్యాన్ని తిరిగి బలంగా నెలకొల్పాలన్నది మరో లక్ష్యం. అయితే ఈ లక్ష్యాలు ఏమేరకు నెరవేరతాయి? 1970 దశకం తర్వాత అమలు చేసిన నయా ఉదారవాద విధానాలు ద్రవ్య పెట్టుబడిపై నియంత్రణలను ఎత్తివేశాయి. రుణాల మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి వైపు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పాత్ర మారిపోయింది. అట్టడుగు తరగతుల సంక్షేమం కోసం నిలబడి, అందుకోసం సంపన్నులను నియంత్రించే విధానాలకు బదులు దానికి రివర్స్‌గా దిగువ తరగతుల నుండి సంపదను కొల్లగొట్టి సంపన్నుల వద్ద సంపద మరింతగా కేంద్రీకరించబడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయితే ఈ విధంగా సంపదను నిరవధికంగా కేంద్రీకరించడం అనేది ఎంతోకాలం పాటు కొనసాగించడం అసాధ్యం. ఈ విషయాన్ని 2008లో బద్దలైన సంక్షోభం తేటతెల్లం చేసింది. 1960 దశకం నుండి రెండు దశాబ్దాలపాటు పెట్టుబడిదారీ విధానానికి 'స్వర్ణయుగం' నడిచింది. ఆర్థిక వృద్ధి, కనీస స్థాయిలో ద్రవ్యోల్బణం, ఎక్కువ మోతాదులో ఉపాధి కల్పన, సంక్షేమ రాజ్యం అన్నీ ఆ కాలంలో సాధ్యపడ్డాయి. కాని నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా అవన్నీ అదృశ్యమయ్యాయి. అందుచేత పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను సమర్థించుకోవడం రాజకీయంగా పాత పద్ధతులలో సాధ్యపడడం లేదు. 'అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా చేద్దాం' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అని ట్రంప్ ఇచ్చిన నినాదం అతగాడి వెనుక ఉన్న అమెరికన్ పెట్టుబడిదారుల కోసమే. తక్కిన వారందరినీ, తన మిత్ర దేశాలతో సహా బలిచేసి, అమెరికాను మాత్రమే అగ్రస్థానంలో నిలపాలన్నదే ఆ నినాదం లక్ష్యం. అందుకోసమే ట్రంప్, అతని సహచరులు అమెరికన్ రాజ్య వ్యవస్థను చేజిక్కించుకుని సూపర్ రిచ్ వద్ద సంపదలను మరింతగా కేంద్రీకరించి, ఈ క్రమంలో అమెరికాలో ఉన్న కార్మిక వర్గానికి కొంత వరకూ విదిలిస్తే సరిపోతుందన్న దృష్టితో వాళ్ళు ఉన్నారు ఈ పరిస్థితి సామ్రాజ్యవాద దేశాల మధ్య నెలకొన్న సంబంధాలలో మార్పుకు దారితీస్తోంది. గతంలో రెండు సార్లు ప్రపంచయుద్ధాలకు దారి తీసిన విధంగా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ఈ సారి పరిణమించకపోవచ్చు. ఆ సామ్రాజ్యవాద దేశాలలో ఒక ఆధిపత్య దేశం తన స్వార్థం కోసం తక్కిన సామ్రాజ్యవాద మిత్రులను సైతం తొక్కిపెట్టడానికి తయారౌతోంది. అందుకోసం తన మాజీ శత్రువులతో సైతం చేతులు కలిపేందుకు సిద్ధపడుతోంది.

## రాజీవ్ యువ వికాసం పథకంలో
# రాజకీయ జోక్యం లేకుండా చూడాలి

### - బ్యాంకు లింకు లేకుండా సబ్సిడీ రుణాలు ఇవ్వాలి
### - సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య

కొండపాక, మార్చి 19,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిదారులను ఎంపిక ఎమ్మెల్యేలు చేస్తారని చెప్పడం సరైనది కాదని సిపిఎం కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. బుధవారం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ నాయకుల జోక్యం లేకుండా కార్పొరేషన్ల అధికారుల ద్వారానే రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చే సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక ఎమ్మెల్యేల ద్వారా చేయాలనే నిర్ణయం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు.



బ్యాంకు లింకులు పెట్టడంతో లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరిగి బేజారు అయ్యే పరిస్థితి వస్తుందన్నారు. ఎలాంటి బ్యాంకు లింకులు లేకుండా అర్హులైన యువతి, యువకులకు 10 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో దళిత బంధు పథకం అమలు చేసిందని, నిజమైన లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు ముందే సబ్సిడీ కట్టాలని నిబంధనలను విరమించుకొని బ్యాంకు లింకు లేకుండా అర్హులకు ఇవ్వాలని కోరారు.

# బడ్జెట్ లో పేదల సంక్షేమానికి పెద్దపీట

### - ఆరు గ్యారెంటీలకు రూ. 56,084 కోట్లు కేటాయింపు- అభివృద్ధి, పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం- దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాల కోసం చారిత్రాత్మక కేటాయింపులు- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 19,(తెలంగాణ పత్రిక): పేదల దీర్ఘకాలిక, శాశ్వత ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ. 56,084 కోట్లు ఆరు గ్యారంటీలకు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రూ. 30,4965 లక్షల కోట్లతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టగా, అభివృద్ధి, సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు.

ముఖ్యంగా రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ నీటిపారుదల రంగానికి రూ.23,373 కోట్లు, వ్యవసాయంకు రూ. 24,439 కోట్లు వర్తింపచేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా బిసి సంక్షేమానికి రూ.11,405 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.40,232, ఎస్టి సంక్షేమానికి రూ.17, 169 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.3591 కోట్లు, చేనేత రూ.371 కోట్లు కేటాయిం చడంతోపాటు పాటు విద్య, వైద్యం, ఆరో గ్యం, పశు సంవర్ధక శాఖలకు ప్రాముఖ్యత కల్పించినట్లు తెలిపారు.



అంతేకాకుండా రైతుల నుండి సన్నధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత, వడ్డీ లేని రుణాలు, మహిళ సంక్షేమం, కార్మిక, పర్యాటక, గృహజ్యోతి పథకాలతో పాటు బియ్యం రాయితీకి రూ. 3 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకానికి రూ.600 కోట్లు కేటాయించగా, యువత, విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో యంగ్ ఇండియా, రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ. 2900 కోట్లు కేటాయించి సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని నిరూపించుకున్నట్లు నర్సారెడ్డి తెలిపారు.

## బడ్జెట్ సవరించి విద్యారంగానికి
# 20శాతం నిధులను కేటాయించాలి!

### - పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ డిమాండ్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించి విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యం అవుతుందని,పేద వర్గాలకు చెందిన పిల్లల సురక్షిత భవిష్యత్తుకు విద్యనే దారి చూపుతుందని బడ్జెట్ ప్రసంగంలో గొప్పగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల విషయంలో విద్యారంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో స్వయంగా వారు ప్రకటించిన విధంగా కూడా బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు ప్రవేశపెట్టలేదన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి గొప్పగా ప్రస్తావించిన ప్రభుత్వం రాష్ట్రంలో నెలకొల్పబోయే 58 స్కూల్స్ నిర్మాణానికికై 11,600 కోట్లు కేటాయించింది కానీ రాష్ట్రంలో సంక్షోభంలో ఉన్న ఉన్నత విద్య గురించి వాటిలో ఉన్న విద్యార్థుల భాగోగుల గురించి మాట్లాడకుండా వాటి అభివృద్ధి కొరకు అరకొర నిధులు చేసి మమా అనిపించుకున్నది. పైగా విశ్వవిద్యాలయాల పేర్లు మార్చడమే పెద్ద అభివృద్ధిగా ప్రభుత్వం భావిస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉన్న వర్సిటీల్లో మౌలిక వసతుల కల్పన లేదని... పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఆరోపించారు. అనేక బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసమే కనీసం రెండువేల కోట్లు అవసరమవుతాయని చెప్పారు. అదే విధంగా కాకతీయ, తెలంగాణ, మహాత్మ, శాతవాహన, పాలమూరు లాంటి విశ్వ విద్యాలయ అభివృద్ధి కొరకు ఒక్కో విశ్వ విద్యాలయానికి వెయ్యికోట్ల నిధులను కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని గుర్తు చేశారు.



మరోవైపు ఎనిమిదివేల కోట్ల పైచిలుకు రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలుగా ఉన్నది దీని కారణంగా ఎంతోమంది ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని... అనేక సంక్షేమ వసతి గృహాలు ఏళ్లుగా అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా, అభివృద్ధి జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యకు కేటాయింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తున్న విధంగా పెను మార్పులు ఎలా వస్తాయో ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి కనీసం 20 శాతం నిధులను విద్యరంగ అభివృద్ధికి కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుందని చెప్పారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుక




పాలకుర్తి,మార్చి19(తెలంగాణ పత్రిక): అణగారిన వర్గాల హక్కుల గొంతుకగా నిలిచిన కామ్రేడ్ మల్లు స్వరాజ్యంని లిసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ చౌరస్తలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాడే పోరాట పంతాను ఎంచుకున్నారని వెట్టిచాకిరి రద్దు చేయాలని, దున్నేవానికి భూమి కావాలని. నైజాం నవాబు గద్దె దిగాలని నినాదాలతో సాగిన మహెూత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిక్కించబడుతుందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే తెలంగాణలో 4000 మంది వీరమరణం పొందారని 3,000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని. పదిలక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారని, భూస్వాముల భూములు గడీలు ప్రజల స్వాధీనమైన అన్నారు. వెట్టి చాకిరి రద్దయిందని వ్యవసాయ కూలీ రేట్లు పెంచబడ్డాయి అన్నారు. 1945 48 సంవత్సరాల్లో సాగిన వీరోచిత రైతాంగ పోరాటంలో స్వరాజ్యం కీలకపాత్ర పోషించారని నైజాం సత్తాను కడగడలాలించారన్నారు. భూస్వామ్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ అనగారిన వర్గాల్లోకి వ్యవసాయ కార్మికుల్లోకి చొచ్చుకొని పోయి ప్రజలతో మమేకమయ్యే లక్షణం కలిగి ఉన్న స్వరాజ్యం జీవితాంతం పేదల అభ్యున్నతునికే తలపించారన్నారు. సిపిఎం పార్టీ ఉద్యమంలో కీలకమైన బాధ్యత నిర్వహిస్తూ తుంగతుర్తి శాసన సభ్యురాలుగా గెలిచి ప్రజాప్రతినిధిగాను సేవలందించారన్నారు.పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా మహిళా సంఘం ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వాన సాగిన సాయుధ రైతాంగ పోరాటం అనేక విజయాలు సాధించిందని ఫలితంగా దేశవ్యాప్తంగా భూసంస్కరణ చట్టం,కౌలుదారి చట్టాలు రూపొందాయి అని పౌరహక్కులు, ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు లభించాయని ఈ చారిత్రక పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం పాత్ర అజయ్ మని ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, బాణాల వెంకన్న, అమరేశ్వరి, మోహన్ రెడ్డి, బక్కనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంజారా హక్కుల పోరాట సమితిఆధ్వర్యంలో ఠాను నాయక్ 75 వ వర్ధంతి...



పాలకుర్తి మార్చి 19(తెలంగాణ పత్రిక):బంజారాల ముద్దు బిడ్డా, తెలంగాణ తొలి దశ రైతాంగ పోరాట యోధుడు, రజాకార్లను చిల్చి చెండాడిన బంజారా యుగపురుషుడు జాటోత్ ఠాను నాయక్ 75 వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలో విగ్రహ ప్రతిష్టాపన స్థలం దగ్గర విగ్రహనికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బానోత్ మహేందర్ నాయక్,రాష్ట్ర అధ్యక్షులు,ధరావత్ రాంసింగ్ నాయక్,లకావత్ వెంకట్ నాయక్ లకావత్ నాగరాజు నాయక్, సురేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి లెప్రసి సర్వే



పాలకుర్తి,మార్చి19(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో లెప్రసి సర్వే బుధవారం రోజు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి లెప్రసి వ్యాధికి సంబంధించిన మచ్చలు గాని, గడ్డలు గాని ఉంటే సంబంధిత పిహెచ్సి డాక్టర్ వద్ద పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. వ్యాధి నిర్ధారణ అయితే తగిన మందులు ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, కే. సరిత, వి. సరిత పాల్గొన్నారు.

## విప్లవ వీర వనిత స్వరాజ్యం..సిపిఎం



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 19: పీడిత తాడిత హక్కుల కోసం పోరాడిన విప్లవ వీరవనిత మల్లు స్వరాజ్యమని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అన్నారు.స్థానిక విశ్రాంతి భవనంలో స్వరాజ్యం మూడవ వర్ధంతి ని బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాజ్యం లక్షల ఎకరాలను పేదలకు పంచార న్నారు. కార్యక్రమంలో తోటయాకన్న,హెచ్ వెంకన్న,శేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్స్ కు కళ్ళజోళ్ళు అందజేత



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 19: మండల కేంద్రం కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయం, ఆదర్శ పాఠశాల తో పాటు మునిగల వీడు జడ్పిహెచ్ఎస్ లోని స్టూడెంట్స్ కు రాష్ట్రీయ బాల స్వాస్థ్య( ఆర్ బి ఎస్ కే) టీం తొర్రూర్ ఆధ్వర్యంలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మెడికల్ ఆఫీసర్ డా.రమ్య మాట్లాడుతూ..కంటి అద్దాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచిం చారు.రీడింగ్,రైటింగ్ లో స్పెట్స్ అవసరం కీలకమన్నారు.కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. రమ్య, హెచ్ఎంలు ఎం రవి,స్వప్న,సుమలత, ఆర్. బి. ఎస్. కె వైద్యులు అశోక్ రేణుక నిర్మల అక్షిత పీహెచ్సీ వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం ఉదయం బస్ వేళలో మార్పు

ఏటూరునాగారం(ములుగు) మార్చి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం పదవ తరగతి పరీక్షల దృష్ట్యా ఉప్పనపల్లి, కన్నాయిగుడెం మండలం బస్సు ఉదయం 6.30 గంటలకు బదులుగా ఉదయం 7.30 కు మార్చ బడినది. అలాగే బండారు పల్లి మోడల్ స్కూల్ కి ఎస్సెస్సి పరీక్షల దృష్ట్యా ప్రత్యేకంగా ఒక ట్రిప్ ములుగు బస్ స్టాండ్ నుండి ఉదయం 8.30 గంటలకు బండారు పల్లి కి నడపడం జరుగుతుంది. ఇట్టి బస్సు సౌకర్యాన్ని ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరగు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, బస్సు సమయం మార్పు నకు అందరు గమనించి, బుధవారం రోజున వరంగల్ -2 డిపో మేనేజర్ వి.జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం....

### -బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం -బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి

పాలకుర్తి మార్చి 19(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి, స్వీట్లు పంచారు .పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ అవకాశాలను కల్పించి, తీసుకొచ్చిన బిల్లు చరిత్రాత్మక నిర్ణయం అని ,కాంగ్రెస్ పార్టీ బీసీలకు కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ నిలబెట్టుకుందని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి బీసీల జనాభా 56% శాతం గా తేల్చారని అన్నారు, ప్రజల సంక్షేమం



కొరకు సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు, పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### -మరో మహాత్మ జ్యోతిరావు పూలేలా చరిత్ర పుటోల్లోకి -వరంగల్ నగరం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,19 (తెలంగాణ పత్రిక): అసెంబ్లీలో బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ, సామాజిక రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు అసెంబ్లీ సాక్షిగా బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మంత్రివర్గం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చరిత్ర పుటల్లో నిలిచిపోతారని, ఈ బిల్లు చారిత్రాత్మకమైనదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో మహాత్మ జ్యోతిరావు పూలేలా పేరు ప్రఖ్యాతులు గడిస్తారని వరంగల్ నగర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ అన్నారు. బుధవారం ఆమె పాత్రికేయులతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జోడోయాత్ర సందర్భంగా తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం పొందేలా కృషిచేసి రాహుల్ గాంధీ మాటను నిలబెట్టారని ఆమె కొనియాడారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దళితుల దశాబ్దాల కలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని, వర్గీకరణ ఏ కులానికి వ్యతిరేకం కాదని, కేవలం సామాజిక న్యాయం మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలే సీఎం రేవంత్ రెడ్డికి ఆదర్శనీయమని, ఎస్సీ వర్గీకరణ డిమాండ్ స్వాతంత్ర్యం వచ్చిన 15 ఏళ్లకే మొదలైందని, దీనికోసం ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు జరిగాయని, ఎంతోమంది త్యాగాలు చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు 30 ఏళ్ల కళ అన్నారు. బీసీ, ఎస్సీల కలను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా బీసీ, ఎస్సీ దళిత జాతి బిడ్డల తరపున ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డిలాంటి ముఖ్యమంత్రి మనకు ఉన్నందుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

# అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందజేత :ఎంఇఓ రాందాస్

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 19:10వ,తరగతి పరీక్షలు రేపటి నుంచి జరగనున్న దృష్ట్యా బుధవారం ఎమ్మార్సీ భవనంలో ఇన్విజిలేటర్లకు ఎంఈఓ రాందాస్ అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలోని 9 పాఠశాలల నుంచి 358 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు.మండల కేంద్రం నెల్లికుదురు డౌట్ హై స్కూల్,మోడల్ స్కూల్ లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఒక్కో కేంద్రానికి ఒక సీఎస్ 1 డివో 10 మంది ఇన్విజిలేటర్లు చొప్పున టోటల్గా 24 మంది విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష 9:30 గం.ల కు ప్రారంభమవుతుందని 5 నిమిషాల వరకు ఎగ్జామ్స్ సెంటర్ కు అనుమతి ఉంటుందన్నారు.సెంటర్లలో విద్యుత్తు తాగునీరు వైద్య సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు ఎంఇఓ వెల్లడించారు. కార్యక్రమంలో



మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం సుధాకర్ కంప్యూటర్ ఆపరేటర్ హెచ్ ఉపేందర్ మెసెంజర్ ఆర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై

# సీఎం రేవంత్ రెడ్డి కృషి చారిత్రాత్మకం

### మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస నాయక్





వర్ధన్నపేట, మార్చి 19 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం రోజున జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బీసీ లకు 42% రిజర్వేషన్ మరియూ ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీని వాస్ నాయక్ మాట్లాడుతూ పెద్దలు రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు బీసీ కులగనన చేసి భారతదేశానికి ఆదర్శం నిలిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పెద్దలు రేవంత్ రెడ్డి నిండు సభ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి బీసీ సమాజ వర్గానికి చెందిన అందరికీ భవిష్యత్తులో మంచి స్థానం ఉంటుందని ఉండే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు 30 సంవత్సరాల పోరాటం ఎస్సీ వర్గీకరణ అనేక విడుదలగా చేసిన ఉద్యమాలు ఉద్యమ సంఘాల నాయకులకు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చేస్తాం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేసే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు మా నాయకుడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం వారి అభివృద్ధి కోసమే మా నాయకుడు పనిచేస్తున్నారని ఎస్సీ వర్గాలకు వర్గీకరణ గాని బీసీ 42%రిజర్వేషన్ గాని దీనికోసం అసెంబ్లీలో బలమెత్తిన మన నాయకుడు వారికి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని శ్రీనివాస్‌నాయక్ తెలిపారు రాబోయే రోజుల్లో అనగారిన వర్గాలకు చట్టసభల్లో ఉండే విధంగా మా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బందేల వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్ , ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దబ్బేట నర్సయ్య పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామచందర్, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రతన్ రావు, మంగళ రవీందర్, డీలు నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు వారితోపాటు రాఘవులు వంగ సాయికృష్ణ కొమ్ము రమేష్ పోగుల శంకర్ జిల్లా కనకయ్య ఎండి సర్వర్ ఎస్ కే మొహమ్మద్ అలీ అక్బర్ బాషా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### బీసీ సంక్షేమ సంఘం పోరాట ఫలితమే బీసీలకు

# 42 శాతం రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదం

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ -బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,19 (తెలంగాణ పత్రిక): జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, వ్యాపార, వాణిజ్య రంగాల్లో సమానమైన వాటా దక్కాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గత కొన్ని దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా ఏకమై ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే జనగణనలో కులగణన చేపట్టి బీసీలకు చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పిస్తామని హామీనిచ్చారని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి...అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేపట్టి బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేసినందుకు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో బుధవారం హన్మకొండలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆయన మాటకు కట్టుబడి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ శాఖ మత్తులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లు బిల్లు ప్రవేశపెట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వివక్షతకు గురై, వెనుకబడి పోతున్నారని, జనాభాలో 10 శాతం లేని అగ్రవర్ణ కులాలు అన్ని రంగాలను



ఆక్రమించుకొని బీసీలను బానిసలుగా మార్చుతున్న తరుణంలో గత కొన్ని దశాబ్దాలుగా బీసీల హక్కులకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న తరుణంలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల కోటాలో, విద్యా, ఉద్యోగ, రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే తరహాలో కేంద్ర ప్రభుత్వంపై జనగణనలో కులగణన జరిగేలా ఒత్తిడి తెచ్చి చట్టసభల్లో రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రాతిపదికల దక్కాలంటే పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిజెపి, బీఆర్ఎస్ అధినాయకత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్ల యాదవ్, బచ్చు ఆనందం, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, మారగోని రవి, అరెగంటి నాగరాజు, తమ్మెలా శోభరాణి, సులోచన, ప్రమోద్, పంజాల మధు గౌడ్, మేర్గు శంకర్, సుమన్, రాజు, నగేష్, అజయ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల వారికి బడ్జెట్ అండగా నిలిచింది

### -రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఈ బడ్జెట్ దోహదం చేస్తుంది -ప్రజల భవిష్యత్‌కు భరోసా ఇచ్చింది -దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్: బండి సుదర్శన్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,19 (తెలంగాణ పత్రిక): అసెంబ్లీలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా ఉందని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిందని, బీఆర్ఎస్ పాలకుల విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరింపజేసే దిశగా బడ్జెట్‌ను రూపొందించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని, ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ పేరుతో 2050 పాలసీ లక్ష్యాలకు అనుగుణంగా పథకాలు రూపొందించిన ఈ బడ్జెట్ అన్ని వర్గాల కలలను సాకారం చేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వ్యవసాయ రంగానికి రూ. 24,439 కోట్లు, రైతు భరోసాకు రూ.18వేల కోట్లు కేటాయించడంతో రైతులకు ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. సాగునీటి రంగానికి రూ. 23,373 కోట్లు కేటాయింపులు చేయడం శుభపరిణామని వ్యాఖ్యానించారు. విద్యా, వైద్యంతో పాటు సబ్బండ వర్ణాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. మూలధన వ్యయాన్ని రూ.36,504 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు పెరుగుతాయని, ప్రణాళికాబద్ధంగా రూపొందించిన ఈ బడ్జెట్‌లో సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా చేసిన కేటాయింపులు ప్రజా ప్రభుత్వ విధానాన్ని వెల్లడించాయని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల అమలుకు బడ్జెట్ లో తగిన కేటాయింపులు జరుపడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయ ఫలితమే

# అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం

### - ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ, మొగుళ్ళ పల్లి మండల శాఖ

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల కోసం..దళితుల అభ్యున్నతి కోసం..దళితుల సామాజిక న్యాయం కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం1955లో తీసుకువచ్చిన సివిల్ రైట్స్ యాక్ట్, భూ సంస్కరణల చట్టం, భూ సీలింగ్ చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం-1989, మాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడమనేది చరిత్రలో నిలిచిపోయే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజునే ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం కార్యాచరణ ప్రకటించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి



నిబద్ధత మరియు కమిట్మెంట్తోనే మంగళవారం ఎస్సీ వర్గీకరణ బిల్లు-2025 రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు మరి ముఖ్యంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీరటి మహేందర్, ఓనపాకల ప్రసాద్, దొమ్మాటి ఓదెలు, బండారి విజయ్ కుమార్, సదయ్య, నేర్పటి జంపయ్య, చెక్క బాపురావు, మణికర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయోస్తు కార్యక్రమాన్ని నిర్వహించినపాక రమేష్ బాబు




వర్ధన్నపేట, మార్చి 19 (తెలంగాణ పత్రిక): జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో 2024- 25 పదవ తరగతి చదివి ఈనెల 21 నుండి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఆ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విజయోస్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాక రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు ప్రధాన వక్తగా ఇదే పాఠశాలలో చదువుకొని ఎథికల్ కెరీర్ గైడెన్స్ సంస్థకు చైర్మన్ అయినటువంటి గూడెల్లి శివప్రసాద్ గంటసేపు సమాజంలో విద్యార్థుల పాత్ర మరియు తల్లిదండ్రుల బాధ్యత గురించి సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులు అనవసర విషయాల పట్ల ఆసక్తి తగ్గించి తన భవిష్యత్తు కెరీర్ గురించి కష్టపడాలని సూచించారు.. ఈ పాఠశాల విద్యార్థులకు ఉచిత కెరీర్ గైడెన్స్ అందిస్తానని ఈ పాఠశాలను దత్తత తీసుకొని ఈసిజి అమలు పరుస్తానని తెలిపారు. మరో అతిథి మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం వల్ల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడుల పట్ల సానుకూల ప్రభావం పడుతుందని తద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆశించారు. కార్యక్రమం ఆశాంతం గురుపాద స్తోత్రం, తల్లిదండ్రుల పాద పూజ నిర్వహించి విద్యార్థుల విజయాన్ని కాంక్షిస్తూ తల్లిదండ్రుల చేత హాల్ టికెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 50 మంది తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కె శ్రీధర్, మనోహర్,పరుషరాములు, డాక్టర్ ఎం భాస్కర్, శాంతికిరణ్ మేడం, రాధాకృష్ణ కుమారి, రజిత, తిరుమల ,రేఖ, డి రవి కుమార్ ఎస్ రవీందర్ బి తిరుపతి,డాక్టర్ ఎం రాజలక్ష్మి మరియువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శిక్షణ కార్యక్రమం:జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు





ఏటూరునాగారం(ములుగు) మార్చి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్స్ మరియు స్టాఫ్ నర్స్ లకు డిజిటలైజేషన్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగి వివరాలను ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ సిస్టంపోర్టల్ నమోదు ద్వారా రోగి వివరాలు మెడికల్ రిపోర్ట్స్ మరియు తీసుకునే చికిత్సను వివరాల హిస్టరీ నిక్షిప్తమై ఉండడం వలన మరి ఎప్పుడైనా వ్యాధి ముదిరి జిల్లా స్థాయిలలో చికిత్సను పొందేటప్పుడు ఈ వివరాలు ఉపయోగపడతాయని దీనివల్ల సమయము ఆదాయి రోగికి తక్కువ టైంలో మెరుగైన వైద్య సేవలు అందించవచ్చునని గోపాల్ రావు తెలిపారు

# పదవ తరగతి వార్షిక పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్



ఏటూరునాగారం(ములుగు) మార్చి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ భాగస్వామ్యం అయినటువంటి విద్యాశాఖ సిబ్బందికి, పరీక్షలు రాయబోతున్నటువంటి జిల్లాలోని సమస్త యాజమాన్య పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ముందస్తుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆల్ ది బెస్ట్ తెలియజేయడం జరిగింది. పరీక్ష పూర్తయ్యే వరకు ఎటువంటి కరెంట్ కటింగ్ ఉండకూడదని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద కనీసం ఇద్దరూ పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది మెడికల్ కిట్ తో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలోనిమగ్నమైన టువంటి విద్యాశాఖ, వివిధ సహకార శాఖల సిబ్బందికి క్రింది సూచనలు చేయడం జరిగింది.

1) పదవ తరగతి పరీక్షలలో డ్యూటీకేటాయించబడినటువంటి సిబ్బంది అందరూ కూడా గంట ముందుగా
పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
2) సిబ్బంది అందరికీ కూడా చీఫ్ సూపరిండెంట్ ఫోటో అటేస్టేషన్ తో ఐడి కార్డ్స్ అందజేయాలి.
3) చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు
ఇన్విజిలేటర్లకు ముందు రోజు శిక్షణ ఇవ్వాలి.
4) మీ సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలు తీసుకువచ్చేటప్పుడు తప్పకుండా పోలీస్ ఎస్కార్ట్ తో మాత్రమే బయలుదేరాలి.
5) ప్రతిరోజు ఇన్విజిలేటర్లకు డ్రా ద్వారా రూమ్ అలాట్మెంట్ చేయాలి.
6) చీఫ్ సూపర్డెంట్ తో సహా పరీక్షా కేంద్రంలోకి సిబ్బంది మరియు విద్యార్థులకు ఎవరికి కూడా సెల్ఫోన్ అనుమతి లేదు.
7) పరీక్షా కేంద్రం గేటు బయట ఉన్నటువంటి పోలీసు సిబ్బంది ద్వారా మాత్రమే అత్యవసర సమయంలో
ఫోన్ వినియోగము మరియు డీఈఓ కార్యాలయానికి మొదటి అరగంటలోగా విధిగా విద్యార్థుల హాజరు తెలుపాలి.
8) పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్షలకు సంబంధంలేని ఇతర వ్యక్తులు ఎవరిని కూడా లోనికి అనుమతించకూడదు.
9) పరీక్ష నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చీఫ్ సూపరిండెంట్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలి.
10) పరీక్షల నిర్వహణలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైనట్లయితే వెంటనే బందోబస్తు పోలీస్ ఫోన్ ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకు రాగలరు.
11) పరీక్ష జరిగే ప్రతిరోజు చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మీ సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఖచ్చితంగా ఎనిమిది గంటలకు హాజరై సెట్ కాన్ఫరెన్స్లో డిఇఓ, సూచనలు విన్న తర్వాత మాత్రమే కస్టోడియన్ జాయింట్ కస్టోడియన్ సమక్షంలో ప్రశ్నాపత్రాల బాక్సులు ఓపెన్ చేసి ఎవరి సెంటర్ వారిగా వారు ప్రశ్నాపత్రాల ప్యాకెట్లు ఎస్కార్ట్ సమక్షంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
12) కస్టోడియన్ మరియు జాయింట్ కస్టోడియన్ లు విధిగా 7:45 వరకు పోలీస్ స్టేషన్కు చేరుకొని సిద్ధంగా ఉండాలి.
13) సీఎస్ , డివో లు పరీక్ష ప్రారంభం ముందు ప్రశ్నాపత్రాల ప్యాకెట్ తప్పకుండా సీసీ కెమెరా లో రికార్డు అయ్యే విధంగా ఓపెన్ చేయాలి. పరీక్ష అనంతరం సమాధాన పత్రాల ప్యాకింగ్ కూడా సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా మాత్రమే ప్యాక్ చేసి ఫీల్ చేయాలి.
14) పరీక్ష అనంతరం సమాధాన పత్రాల సీల్డ్ ప్యాకెట్ పోస్ట్ ఆఫీస్ లో సంబంధిత సిఎస్, డివో మరియు పోలీస్
ఎస్కార్ట్ సమక్షంలో డిపాజిట్ చేయాలి.
15) విద్యార్థులను గేటు వద్దనే స్క్రీనింగ్ చేసి పరీక్షా కేంద్రంలోనికి పంపించాలి. అమ్మాయిలను మహిళ ఇన్విజిలేటర్లు లేదా మహిళా కానిస్టేబుల్ తో మాత్రమే స్క్రీనింగ్ చేపించండి.

విద్యార్థులకు సూచనలు.....

1) విద్యార్థులు ఒకరోజు ముందే మీ హాల్ టికెట్ పై పేర్కొన్న పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలి.
2) పరీక్ష జరిగే ప్రతిరోజు విద్యార్థులు గంట
ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
3) విద్యార్థులు ఎవరూ కూడా సెల్ఫోన్, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచ్ తదితర ఎలక్ట్రిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోనికి తీసుకురాకూడదు.
4) విద్యార్థులు ప్రతిరోజు హాల్ టికెట్ మినహా ఎటువంటి కాగితాలు పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకూడదు.
5) విద్యార్థులు ఎవరూ కూడా మీ పాఠశాలకు సంబంధించిన యూనిఫామ్ ధరించి పరీక్షా కేంద్రానికి రాకూడదు. 6) విద్యార్థులు పెన్నులు, పెన్సిల్, స్కేల్ లాంటివి ఎవరివి వారే తెచ్చుకో వాలి. పరీక్షా సమయంలో ప్రక్కన విద్యార్థులను అడిగి ఇబ్బంది పెట్టకూ డదు.
7) కన్నాయిగూడెం మండలంలోని విద్యార్థులకు ఏటూరునాగారం వెళ్ళటకు ఉదయం 7:30 నిమిషాలకు ఆర్టీసీ బస్సు ప్రత్యేకంగా నడపబడుతుంది. మరియు తెలంగాణ మోడల్ స్కూల్ బందాలపల్లి విద్యార్థులకు బస్టాండ్ నుండి 8 నుండి 8:30 మధ్యలో ఆర్టీసీ బస్సు నడపబడుతుంది.
8) విద్యార్థులు మొదటి రోజు ఎటువంటి హడావుడి, ఫోబియాకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయగలరు.

## మహిళలకు వడ్డీ లేని రుణాలు..

# వారి ఉన్నత ఎదుగుదలకు పునాదులు

### -ఏపీఎం రవి వర్మ -వెలుగు మండల సమైక్య కార్యాలయంలో ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,19: (తెలంగాణ పత్రిక): మహిళలకు వడ్డీ లేని రుణాలు వారి ఉన్నతఎదుగుదలకు పునాదులు పడతాయని ఏపీఎం రవివర్మ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని వెలుగు మండల సమైక్య కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినందుకు గాను మహిళలచే పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం రవి వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇటీవల జనగామ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా మహిళా స్వయం సహాయక సభ్యులతో చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాల గురించి వారితో మాట్లాడి సంతృప్తితో ఎస్ హెచ్ జి లకు వి ఎల్ ఆర్ (వడ్డీ లేని ఋణం) క్రింద రూ.100 కోట్లను మంజూరీ చేశారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వెలుగు మండల సమాఖ్య మొగుళ్ళపల్లి సెర్ప్ డీ ఆర్ డి ఏ మొగుళ్లపల్లి మండల ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రూ.10 కోట్లు మంజూరీ కాగా మొగుళ్లపల్లి మండలానికి క్రింది విధంగా మంజూరీ కావడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 657 సంఘాలకు రూ.1,06,97,294 కోట్ల రూపాయలు రాగా..సంఘాల ఖాతాలలో పడటం జరిగిందన్నారు. మహిళా సంఘ సభ్యులకు అందించిన ముఖ్య మంత్రి, పంచాయితీ రాజ్ %ఆ% గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి, సి.ఈ.ఓ., సెర్ప్ లకు మండల మహిళలందరి తరఫున హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది గాజుల బాబురావు, బత్తిని శ్రీనివాస్, బత్తిని ప్రవీణ్, పసరగొండ రేవతి, వివో ఏలు శ్రీరామ్ తిరుపతి, లలిత, పావని, రమాదేవి, రమ్య, శ్రీకాంత్, బాలకృష్ణ, వివిధ గ్రామాల వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



# సంవత్సర పరిపాలన కాలంలో 800కోట్ల నిధుల మంజూరు చేయించిన ఘనత కడియం శ్రీహరిది

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్



ధర్మసాగర్ మార్చి 19 (తెలంగాణ పత్రిక):బుధవారం ధర్మసాగర్ మండలంలోని ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం ప్రసాద్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతమైనందుకు దానికి ప్రతిపక్షాల విమర్శలకు సమాధానంగా పత్రికా సమావేశం నిర్వహించడం అయినది. ఈ పత్రిక సమావేశంలో మండలాధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పరిపాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి సంవత్సర కాలంలో పరిపాలిస్తూ ఉన్న కాంగ్రెస్ పార్టీని నిందించడం సరియైన పద్ధతి కాదని బిఆర్ఎస్ పార్టీ ఇలాంటి ఆరోపణలు చేయడం సరైనది కాదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఘనపూర్ నియోజకవర్గానికి ఎటువంటి నిధులు తీసుకురాలేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంవత్సర పరిపాలనలో 800 కోట్ల నిధులను నియోజకవర్గానికి మంజూరు చేసి తీసుకురావడం జరిగిందని ఈ విషయాన్ని ప్రజలు గమనించి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జాలిగాపు దుర్గయ్య ఏఎంసీ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ మాజీ సర్పంచ్ కూనూరు రాజు పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ ఎర్నాల వల్లపు రెడ్డి రామ్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రావుల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి తోట నాగరాజు మాజీ జెడ్పిటిసి బొడ్డు వాసుదేవ్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పాషా ఆరోగ్యం మైనార్టీ నాయకులు ఖాసిం మండ ఆరోగ్యం మాజీ ఎంపిటిసి జలిగపు వనమాల సారయ్య మండల మహిళా అధ్యక్షురాలు మొట్టె యామిని జనగాం జిల్లా యువజన ఉపాధ్యక్షుడు చిలుక విన్ను సోషల్ మీడియా ఇన్చార్జ్ మహమ్మద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రానివ్వదు

### ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించినఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్



వర్ధన్నపేట, మార్చి 19 (తెలంగాణ పత్రిక)మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లతో తాగునీరు, ఉపాధి హామీ పనులు మరియు నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా తాగునీరు సమస్యలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈ ని ఆదేశించారు. అన్ని నర్సరీ లలో 100% మొక్కలు ఉంచాలని తెలిపారు. అలాగే అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు (నీడ, తాగునీరు, మెడికల్ కిట్) ఉండాలని సూచించారు. 80 రోజులకు పైగా పని చేసిన కుటుంబాలకు డిమాండ్ ఇచ్చి వారికి 100 రోజులు పని దినాలు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఎంపీవో పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో 100 శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, గ్రామాల్లో ఉన్న స్మశాన వాటికలలో నీటి వసతి, విద్యుత్ సదుపాయం ఉండాలని, ఎస్బిఎం పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను ఈ నెలాఖరులోగా కట్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ , పాక శ్రీనివాస్, ఏవో ప్రశాంత్, వెటర్నరీ డాక్టర్లు రాజు రాజేష్, మిషన్ భగీరథ గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ సీనియర్ నేత ,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్..



నర్సంపేట మార్చి 19 (తెలంగాణ పత్రిక) 15 నెలల పాలనలో పూర్తిగా కాంగ్రెస్ ఫెయిలైంది..పర్సంటేజీలపై ఉన్న శ్రద్ధ రైతులకు నీళ్లివటంలో లేదు..కాంగ్రెస్ పాలనలో దేవాదుల లోపబాయిష్టంగా ఉండే కేసీఆర్ వచ్చిన తర్వాత తుపాకుల గూడెం వద్ద 6 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా సమ్మక్క సాగర్ బ్యారేజి నిర్మించి,ప్రణాళికలు రచించారు..నీటి నిల్వలున్నా పంటలెండుకెందుకున్నాయో మంత్రులు సమాధానం చేయాలి.మంత్రులు,కాంగ్రెస్ నేతలు అవగాహన లేకుండా చిల్లర మాటలు మాట్లాడుతున్నారు..సమృద్ధిగా నీటినిల్వలుంటే నీరు లేదని అబద్దాలు చెప్పడం సిగ్గుచేటు..60 వేల ఎకరాల్లో పంటలెండాయి,రైతులకు నష్టపరిహారాన్ని డిమాండ్ చేస్తున్నాం..దాని నుండి దృష్టిమరల్చేందుకే డ్రామాకు తెరలేపారు.మోటర్లు ప్రారంభించాకే ఇక్కడనుండి వెళ్లామని ప్రగల్భాలు పలికిన ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి దొంగల్లా పారిపోయారు..ఏ మొహం పెట్టుకుని మళ్ళీ వరంగల్ కు వస్తారో సమాధానం చెప్పాలి..?దేవాదుల మేయింటెనెన్స్ ప్రతీ ఏటా 7 కోట్లు ఖర్చు అవుతుంది..కాంట్రాక్టర్ 20% కమీషన్ ఇవ్వనన్నందుకు బిల్లులు విడుదల చేయలేదు..సదరు కాంట్రాక్టర్ వాళ్ళ టీమ్ సమ్మె చేస్తేనే నేడు ఈ దుస్థితి..ఇది కాంగ్రెస్ పాపమే..ప్రాజెక్ట్ నిర్వహణలో కాంగ్రెస్ వైఫల్యం..సమ్మక్కసాగర్ బ్యారేజ్ నిండా నీళ్ళున్నా ఎందుకు నీళ్ళివ్వలేదు,పంటలెందుకు ఎండగొట్టారో సిగ్గుంటే ప్రెస్ మీట్ పెట్టి సమాధానం చెప్పాలి..12 నియోజకవర్గాల్లో 2 లక్షల ఎకరాల్లో పంట ఎండే పరిస్థితిని కాంగ్రెస్ తీసుకువచ్చింది..

## అన్యక్రాంతానికి గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి



నర్సంపేట మార్చి 19 (తెలంగాణ పత్రిక) దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి కార్యాలయంలో డిబిఆర్పి నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం నర్సంపేట లోని అన్యక్రాంతానికి గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని రాపర్తి జగన్నాథం డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములు 11 1/1/91'92 మాదన్నపేట రోడ్డు రామ అను సూర్య దేవి పేరు మీద ఉండబడిన ప్రభుత్వ భూమి 702 మహబూబాబాద్ రోడ్డు 121 మల్లంపల్లి రోడ్డు 117 అంతేకాకుండా నర్సంపేటలోని ప్రభుత్వ భూములలో కబ్జాలు జరుగుతున్నాయి వాటి విషయములో గతము నుండి డిబిఆర్పి సంఘము నుండి ఎమ్మార్వోకు ఆర్డిఓ కు వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నాము కొత్తగా రీసెంట్లీ మాదన్నపేట రోడ్డులో గల రామానుసూర్య దేవికి సంబంధించిన భూమిపైన రెండు పార్టీల వారు రాళ్లతో కొట్టుకోవడం అది టీవీలలో రావడం జరిగింది మరి అది ప్రభుత్వ భూములు కాబట్టి ప్రభుత్వ అధికారులు దాన్ని వెంటనే సర్వే చేసి ప్రభుత్వ బోర్డులు నాటాలని 121 సర్వే నంబర్లు గత కొంతకాలంగా చాలా మంది అక్కడ రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు అయినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు కనుక భూములను వెంటనే సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా 702లో కొంతమంది ఈ మధ్యనే భూకబ్జా చేసుకుని వెళ్లే చేస్తున్న విషయము నర్సంపేట ప్రజలందరికీ తెలుసు కనుక అధికారులు వెంటనే ఈ మూడు సర్వే నంబర్లు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని మా డి బి ఆర్ పి సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో అల్లం రాజక్క కోడిపాక మొగిలి గండికోట సమ్మక్క రాపోలు ఎంకన్న భాధవత సక్కు ఇమ్మడి చెందను తదితరులు పాల్గొన్నారు

## అన్నప్రసన వేడుకలో హాజరైన తెలంగాణ వాడబలిజ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్,తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్.



వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 19... వాజేడు మండలం ధర్మవరం గ్రామం లో బుధవారం రోజున బొల్లె ప్రశాంత్ అనూష దంపతులకు కూతురు రోహిణ అన్నప్రాసన వేడుకలోపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె ఆదినారాయణ మండల కోశాధికారి పాసం సురేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట ప్రశాంత్ బొల్లె రమేష్ అచ్చునూరి కిషన్ పానెం ప్రసాద్ అల్లి సూరిబాబు గౌరారపు నాగేశ్వరావు బొల్లె సునీల్ మండల అధ్యక్షులు గార నాగార్జునరావు మండల ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలో చిన్నారికి జన్మదిన వేడుకలు

రాయికల్ మార్చి 19(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం వడ్డెరకాలనీ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ విద్యార్థి విశ్వక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత చిన్నారితో కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాల 6 నెలల పిల్లలనుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు గల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. వారికి సంబంధించిన అక్షరాభ్యాసం,అన్నప్రాసన, జన్మదిన వేడుకలను అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించుకుంటూ పిల్లలకు ఆటపాటలతో విద్యనందిస్తూ పిల్లల మెదడు పెరుగుదలకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అందించే సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి కాత్యాయని

వేములవాడ,మార్చి,19, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కాత్యాయని. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నరేందర్,జూనియర్ అసిస్టెంట్ సింహాచారి,ఆలయ సిబ్బంది ఉన్నారు.



# ట్రాక్టర్తో ఢీ కొట్టిన వ్యక్తి ఎలాంటి సహాయం చేయకపోయినా

**- మృతదేహం వద్ద డబ్బులు కోసం వచ్చిన కాటిపాపల వ్యక్తి**

**- పిల్లలను చూసి చలించిపోయి ఆర్థిక సహాయం అందజేసిన కాటిపాపల కులస్తుడు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు ట్రాక్టర్ ఢీ కొని మృతి చెందిన సురకాని మల్లేశం, కుటుంబానికి ట్రాక్టర్ తో ఢీ కొట్టిన వ్యక్తి ఎలాంటి సహాయం చేయకపోయినా మృతుని కుటుంబ పరిస్థితిని చూసి మృతుని పిల్లలకు నావంతు సహాయంగా అని కాటిపాపల కులస్థుడైనా పత్రి కనుకయ్య, మల్యాల మండల కేంద్రానికి చెందిన వ్యక్తి పిల్లలను చూసి చలించిపోయి తనవంతు



సహాయంగా 1101 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాడని బంధువులు, కులస్థులు, గ్రామస్థులు, తెలియజేసారు.

# ఘనంగా చౌడాలమ్మ కళ్యాణం..





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,19) రాజన్న సిరిసిల్ల జిల్లా .బోయినిపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున చౌడాలమ్మ కళ్యాణంలో భాగంగా యాదవ కులస్థులు ఘనంగా చౌడాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగింది . మూడు రోజులపాటు జరిగే చౌడాలమ్మ కళ్యాణంలో భాగంగా మొదటిరోజు పోచమ్మ బోనాలను రెండవ రోజు సుంకు బియ్యం మూడవ రోజు సరుగు వేయడం వంటివి నిర్వహించారు. మూడవ రోజు మహిళలు ఉ పవాసంతో నెత్తిన బోనాలు పెట్టుకొని డప్పు చప్పుల మధ్య బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య ఆలయానికి ఊరేగింపుగా బయలుదేరి, చౌడాలమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం పట్టు పరిచి ఘనంగా కళ్యాణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలో భాగంగా మహిళా బీడీ కార్మికులకు 4000 ,రూపాయలు పెన్షన్ అందించాలి...

**- జగ్గారావు పల్లిగ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీహిత కి,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మహిళా బీడి కార్మికులందరికీ మేము అధికారంలోకి వస్తే,6, గ్యారెంటీలో భాగంగా ప్రతి మహిళ బీడి కార్మికురాలికి 4000 రూపాయలు చేయూత,పథకంలో భాగంగా బ్యాంకు,ద్వారా జమ చేస్తామని వాగ్దానం ఇచ్చింది. అలాగే సాధారణ మహిళలకు 2500 పెన్షన్, మరియు 500 ,కే ,గ్యాస్ సిలిండర్ పథకం పూర్తి చేస్తామని అధికారంలోకి వచ్చింది. ఈ తెలంగాణ రాష్ట్రంలో బీడీలు చేస్తూ జీవనోపాధి పొందుతున్న దాదాపు 15 లక్షల 50 వేల మంది మహిళా బీడీ కార్మికులకు 4000 పెన్షన్ ఇస్తా అని మాట తప్పిన ప్రభుత్వం.దాదాపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో2,50000, మంది మహిళా కార్మికులు బీడి పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్నారు.అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం 15, నెలలు పూర్తి కావస్తున్న కూడా మహిళా బీడీ కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేదు, అలాగే కొత్తవారికి పెన్షన్స్ సౌకర్యం కల్పించిన పరిస్థితి లేదు. ఇప్పటివరకు



కూడా పథకం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. కావున మీరు ఇచ్చిన హామీలో భాగంగా నిలబెట్టుకోవాలని జిల్లా సిపిఎం పార్టీ కమిటీ (కమ్యూనిస్టు పార్టీ) డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనిపక్షంలో జిల్లాలో పనిచేస్తున్న మహిళా బీడీ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జగ్గారావు పల్లి,మహిళా బీడీ కార్మికులు, దొంతుల వేణి ప్రవళిక, బొజ్జ రజిత, బొజ్జ లతిక, తిప్పర వే ని సరోజన, తిప్పర వేణి పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న గుడికి ట్రస్ట్ బోర్డు నియమించండి

**- ఎమ్మెల్యే ఆది**

వేములవాడ, మార్చి 19తెలంగాణ దినపత్రికవేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ట్రస్ట్ బోర్డు నియమించాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం అసెంబ్లీలో దేవాదాయ చట్ట సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో ఒక స్వతంత్ర ఆలయ పాలక మండలిని ఏర్పాటు చేయాలని కోరారు.



# కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండెంట్ కు సమ్మె నోటీస్ అందించిన కార్మికులు

జీతాలు ఇవ్వకుంటే ఏప్రిల్ 4 నుండి సమ్మెచొప్పదండి/కరీంనగర్, తెలంగాణ పత్రిక, మార్చి 19. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల రెండు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, లేదంటే సమ్మెలోకి వెళ్తామని, బాత్రూం టాయిలెట్స్ పనుల కోసం స్కావెంజెర్ను నియమించాలని తదితర డిమాండ్స్ తో ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (టియుసిసి ) ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీర రెడ్డికి సమ్మె నోటీస్ అందించారు.ఈ సందర్భంగా టీయూసీసీ జాతీయ కమిటీ సభ్యులు, ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, ప్లంబర్ కార్మికులు దాదాపు 250 మంది కార్మికులు పనిచేస్తున్నారని, కార్మికులకు జీతాల్లు ఇవ్వకుండాకాంట్రాక్టర్, వైద్య అధికారులు ఇబ్బందులకు గురించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదని. కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేక సార్లు విన్నవించిన పెడచెవిన పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు బిల్ సాంక్షన్ చేస్తూ జీవో 29/03/2025 నెం. 694 ఇవ్వడం జరిగింది. జిఓ నెం 694 ఇచ్చి మళ్ళీ 330 బెడ్లకే బిల్ ఇవ్వడం వలన కార్మికులకు జీతాలు పెండింగ్ లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల



పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏద్దావా చేశారు. ఈ సమస్యపై హైదరాబాద్ లోని డియంఇ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ , సూపరింటెండెంట్, ఏజిల్ సంస్థ యజమాన్యానికి దరఖాస్తులు కూడా పెట్టినాము. అయిన కూడా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. తప్పని పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని ఏప్రిల్ 4 నుండి కార్మికులు పనులు బంద్ పెట్టి సమ్మెలోకి పోతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.అరుణ్, కార్యదర్శి పి.కళావతి కార్మికులు రాజు, అనిల్, బాలయ్య, మహేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మాతృశ్రీ హై స్కూల్ లో రెడ్ కలర్ డే వేడుకలు

మెట్టుపల్లి, మార్చి, 19, ( తెలంగాణ పత్రిక ).మెట్టుపల్లి పట్టణంలోని బోయవాడలో గల మాతృశ్రీ హై స్కూల్లో ఈరోజు రెడ్ కలర్ డే సెలబ్రేషన్ జరిగింది.ఇందులో భాగంగా కరస్పాండెంట్ ఇందురి రాజ్ కుమార్,ప్రిన్సిపల్ రమాదేవి,వైస్ ప్రిన్సిపాల్ పద్మ రాణి,ఉపాధ్యాయ బృందం పిల్లలు అందరూ కలిసి ఈ రెడ్ కలర్ డే నీ జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలందరూ నర్సరీ నుంచి తొమ్మిదవ తరగతి వరకు రెడ్ కలర్ డ్రెస్ లో రావడం జరిగింది. వాట్ ఇస్ ద ఇంపార్టెన్స్ ఆఫ్ రెడ్ కలర్ అని చెప్పడం జరిగింది. క్యారెట్,బీట్రూట్,కరబూజ,రెడ్ చిల్లి,ఎర్ర ఉల్లిపాయ, ఆపిల్,దానిమ్మ ఇంకెన్నో రకరకాల రెడ్ కలర్ కి సంబంధించిన వస్తువులు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం



చేసినందుకు మాతృశ్రీ కరస్పాండెంట్ ఇంధురి రాజ్ కుమార్,ఉపాధ్యాయ బృందానికి,పిల్లలకి, తల్లిదండ్రులకు అభినందలు తెలిపారు.

# ఎడవెల్లి అపర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ పెన్స్ పంపిణీ చేసిన ఫౌండేషన్ అధ్యక్షులు





వేములవాడ రూరల్,మార్చి,19, తెలంగాణ పత్రిక. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి 20 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎడవెల్లి అపర్ణ ఫౌండేషన్ అధ్యక్షులు ఎడవెల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్షా సమయంలో ప్యాడ్స్ పెన్స్ స్కేల్స్ పెన్సిల్స్ నాలుగు వస్తువులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎడవల్లి అనిల్ మాట్లాడుతూ అపర్ణ ఫౌండేషన్ ద్వారా ఎక్కువ విద్య వైద్యం కు సహాయం చేయడము జరుగుతుందని ఇక ముందు కూడా పాఠశాలకు అభివృద్ధిలో మేము కూడా భాగస్వామ్యం ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ చెక్కపల్లి మాజీ సర్పంచ్ అడ్డికే జయపాల్ రెడ్డి బిసి సెల్ వంగపల్లి మల్లేశం శ్రీనివాస్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు డైరెక్టర్ హరి నందన్ రెడ్డి సోషల్ మీడియా చిలుక ప్రభాకర్ తలారి సురేష్ ఎడపల్లి నాగరాజు వాసాల రాజేందర్ వేములవాడ రూరల్ ఎంఈఓ కిషన్ సార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్‌ను కలసిన సొసైటీ చైర్మన్లు

వేములవాడ,మార్చి,19, తెలంగాణ పత్రిక వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ ను బుధవారం సొసైటీ చైర్మన్ లు, పాలకవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, సొసైటీ ల ద్వారానే వరి ధాన్యం కొనుగోళ్లు జరపాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సంఘాల ద్వారా న్యాయం జరుగుతుందని, అవినీతికి తావు లేకుండా వరి ధాన్యం కొనుగోలు జరిగాయని, వరి ధాన్యం కొనుగోళ్లు 15 సంవత్సరాలుగా సహకార సంఘాలు కొనుగోలు



చేస్తున్నయన్నారు. 2010 సంవత్సరంలో అప్పటి మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ పొన్నం ప్రభాకర్ల ప్రత్యేక చొరవతో సహకార సంఘాల ద్వారానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేశారని, అప్పటినుండి ఇప్పటివరకు సంఘాల ద్వారానే వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇతర ఇతర ఏజెన్సీ లతో వరి ధాన్యం కొనుగోలు చేయిస్తారని మా దృష్టికి వచ్చిందని, ఏజెన్సీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు జరపకుండా చూడాలన్నారు.కార్యక్రమం లో వేములవాడ ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, వివిధ మండలాల చైర్మన్ లు బండ నర్సయ్య, కృష్ణ రెడ్డి, భాస్కర్ గౌడ్, బండి దేవదాస్, సల్మాన్ రెడ్డి, రేగులపాటి కృష్ణదేవ రావు, రామ్మోహన్ రావు, తిప్పని శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్...



రాయికల్ మార్చి 19(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండల బొర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను కలెక్టర్ బి సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరంఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించి మరియుఅల్లీపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో మధు సుధను, డిఈ మిలిందు, తహసిల్దార్ ఖయ్యూం, ఎంపీఓ సుష్మ, ఏఈ ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



గొల్లపల్లి మార్చి 19 (తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) లో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం పరీక్ష విధానం మెలుకులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జన రంజక బడ్జెట్..దేశంలోనే అత్యుత్తమమైనది..

**- దళితుల సంక్షేమానికి పెద్దపీట వేయడం శుభపరిణామం..**

**- ఆరు గ్యారెంటీలు అమలుకు భారీ నిధులు కేటాయించడం కాంగ్రెస్ పని తీరుకు నిదర్శనం ..**

**గ్రామీణాభివృద్ధికి జీవసత్వాలు .**

**- వ్యవసాయం, విద్య రంగాల అభ్యున్నతికి భారీ నిధులు హర్షనీయం..**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 19:తెలంగాణ శాసనసభలో 3,04, 965 కోట్లతో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ జనరంజకంగా ఉందని, అన్ని వర్గాల ప్రజలకు సకల జనులకు ఉపయోగపడేలా రూపొందించారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున 3 లక్షల కోట్లతో రాష్ట్ర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా బడ్జెట్ ను రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోనే అత్యుత్తమైన బడ్జెట్ అని పేర్కొన్నారు. దశాబ్ద కాలం పాలన వ్యవస్థలో విధ్వంసం, ఆర్థిక అరాచకత్వం సాగిన క్రమంలో దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో మంచి బడ్జెట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం రూపొందించింద ని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రాల తరహాలో పరిపాలనను ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సారి బడ్జెట్లో ప్రధానంగా ఎస్సీ సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలకు



అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమానికి పెద్ద ఎత్తున బడ్జెట్లో నిధులు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం, మరుసటి రోజే దళితుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం దేశ చరిత్రలో నూతన అధ్యయనమని పేర్కొన్నారు. దళితులకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. ఎస్సీల సంక్షేమానికి రూ.40,232 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ.31,605 కోట్లు, , వ్యవసాయ రంగానికి 24,439, విద్యాశాఖకు 23,108 కోట్లు కేటాయించ డం అభినందనీయమని రాజేందర్ రావు తెలిపారు. అదేవిధంగా రైతు భరోసా కు 18 వేల కోట్లు మంజూరు చేయడం రాష్ట్ర చరిత్రలోనే రికార్డు అని రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పథకాలకు పెద్దమొత్తంలో నిధులను కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలకు రూ.56,084 కోట్లు కేటాయించిందని తెలిపారు. అదే విధంగా చేయూత పింఛన్లు %-% రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు - రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, సన్నాలకు బోనస్ - రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ - రూ.1,143 కోట్లు, గ్యాస్ సిలిండర్ రాయితీకి - రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా - రూ.600 కోట్లు, విద్యుత్ రాయితీ - రూ.11,500 కోట్లు కేటాయించి పేదల మనసును కాంగ్రెస్ ప్రభుత్వం గెలుచుకుందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సకల జనులు, సబ్బండ వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ను రూపొందించి తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి కి రాజేందర్ రావ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనే మూడు అంశాలతో తెలంగాణ నమూనా నేడు దేశం మొత్తానికే ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా శాసనమండలిలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన శ్రీధర్ బాబుకు రాజేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ బిజెపి అధ్యక్షులు ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకేసారి ఎన్నికలు దృష్టి కోణం సమావేశం

వేములవాడ,మార్చి,19, తెలంగాణ పత్రిక.వేములవాడ భీమేశ్వర గార్డెన్ లో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన ఒకే దేశం ఒకేసారి ఎన్నికలు దృష్టికోణం సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతు దేశం లో శాసన సభ లోక్ సభ ఎన్నికలు ఒకే సారి జరపడం వలన రాష్ట దేశ వృథా ఖర్చులు తగ్గి అభివృద్ధి లొ ముందుకు వెళ్ళేలా ఉంటుది కనుక ఇట్టి కర్యక్రమం గురించి ప్రజల లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతు ఇట్టి జమిలి ఎన్నికలు స్వతంత్రం వచ్చిన నాటి నుండి 1947 నుండి 1967 వరకు కూడా దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు జరిగినవి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ సమయం నుండి ఆపి వెయడం జరిగింది కనుక ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలియచేయాలని పిలుపనిచ్చారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా విచ్చేసిన గారిపెల్లి



ప్రభాకర్ మాట్లాడుతు ఈ వర్క్ షాప్ ద్వారా ప్రతీ బిజెపి కార్యకర్త సహకరించి ప్రజలను చైతన్య పరచాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమ%శీ% లో , మర్త సత్తయ,,బండ మల్లేశం,, వైభవ్ బాలరాజు,,వివేక్ రెడ్డి,,శ్రీనివాస్, , మనోజ్ ,,యశ్వంత్ , , సాయి ,,



శ్రీనివాస్, లక్ష్మిరాజం,,రాహూల్,, లక్ష్మన్,, శేఖర్,,వెంకటేష్, నరేష్,, మలేశం యాదవ్, శ్రీకాంత్ మరియు అన్ని బూత్ ల అధ్యక్షులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- జిల్లా విద్యాధికారి రాము.**

గొల్లపల్లి మార్చి 19 (తెలంగాణ పత్రిక)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లన్న పేట పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ,రాబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు పొందాలని కోరారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య సాధన దిశగా విద్యార్థులు కష్టపడి భవిష్యత్తులో అత్యున్నత స్థానాన్ని చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము, విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారి జమునా దేవి, సెక్టోరల్ అధికారులు చిప్ప సత్యనారాయణ, కొక్కుల రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు అమర్



నాథ్ రెడ్డి, కరుణాకర్, సుధాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, స్రవంతి, నందయ్య, రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై న్యాయవాదుల హర్షం..

హుజురాబాద్ మార్చి 19 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ ను ప్రకటిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లా కోర్టులో కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం స్వీట్ల పంపిణీ జరిగింది. కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, స్టేట్ కో కన్వీనర్ భూక్య రజనీష్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా కన్వీనర్లు కొత్తకొండ శంకర్, నవాజ్, లింగంపల్లి శ్రీకాంత్, కో కన్వీనర్ సృజన్, సీనియర్ న్యాయవాదులు, పెంచాల లక్ష్మణ్ రావు, రాచకొండ ప్రభాకర్ , యం రాజేశం , గాదం స్వామి తేజ లతో పాటు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళ



న్యాయ వాదులు పాల్గొన్నారు.


# కథలాపూర్ లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 19 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం పొందడంపై సంతోషం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణను అమలు చేసిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, గంగాధర్, రాధాకృష్ణ, మోహన్, అశోక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు



# 2 లక్షల50 వేల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రాయికల్ మార్చి 19(తెలంగాణ ప్రతిక):అనారోగ్యంతో బాధ పడుతు వైద్యం కోసం నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాయికల్ మండలం ఒడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన సూర సాగర్ కు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రూ.2 లక్షల50 వేల ఎల్.ఓ.సి. మంజూరు కాపీనిఅందించారు.అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం చేరడంతో ఈ విషయం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్సీ వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కొరకు ఎల్ ఓ సి మంజూరు చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ,కాంగ్రెస్ ప్రభుత్వానికి , రాయికల్ పట్టణ ,మండల కాంగ్రెస్ నాయకులకు పేషంట్ తండ్రి సుర పాపయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.



VEMULA SRINIVASULU

CHIEF MINISTER'S OFFICE

# గుమ్లాపూర్లో చావా సినిమా ప్రదర్శన...

జగిత్యాల మార్చి 19( తెలంగాణ ప్రతిక)కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో ఎల్.ఈ.డి స్క్రీన్ పై చావా సినిమాను సంతన్న సైన్యం సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగులో ప్రదర్శించారు.గ్రామస్థులు, చిన్నారులు అందరూ సినిమా ను చూసి ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజు జీవిత చరిత్ర ను తెలుసుకున్నారు. సినిమాకు గ్రామంలో ప్రదర్శించడానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్,ప్రశాంత్,వెంకటేష్,కిట్టు,రాజశేఖర్, జగదీష్, ప్రసాద్, అచ్యుత్ ,గంగాధర్,సురేష్, గణేష్ , గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు






# ఇంటర్నేషనల్ ఉగాది పురస్కారాలకు, ఉమెన్స్ డే దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల మార్చి 19 (తెలంగాణ ప్రతిక):అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అందజేయనున్న ఇంటర్నేషనల్ ఉగాది సేవా స్ఫూర్తి అవార్డు, పవర్ ఆఫ్ పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక చైర్పర్సన్ డాక్టర్ సరోజనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.64 కళల్లో ప్రతిభ కలిగిన స్త్రీ మరియు పురుషులకు అవార్డ్స్ కోసం మార్చి 28వ తేదీలోపు దరఖాస్తు తెసుకోవాలన్నారు.ఎంపికైన వారికి ఏప్రిల్ 5న తరుణి బంకెట్ హాల్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం 6302908528 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.



# రసమయి బహిరంగ చర్చ సవాల్‌ను స్వీకరించి తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు





కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 19:మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై గత పదిరోజులుగా చేస్తున్న అవాస్తవ ఆరోపణలకు ఆధారాలు చూపించేందుకు, బహిరంగ చర్చకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ని ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాన్ని వేదికగా ఎంచుకున్నాయి.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మానకొండూర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా బెజ్జంకి మండల కేంద్రానికి తరలి వచ్చాయి. మండల కేంద్రానికి వెళ్లే అన్ని దారులు వాహనాలు, బైకులతో కిక్కిరిసిపోయాయి. పోలీసులు రేణికుంట, గుండ్లపల్లి టోల్ ప్లాజా వద్ద, బెజ్జంకి, గన్నేరువరం మండలాల నుంచి కార్యకర్తల రాకను అడ్డుకునేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.

## అడ్డదారుల్లో గమ్యం చేరిక...

అడుగడుగునా ఆంక్షలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డదారుల్లో బెజ్జంకి మండల కేంద్రానికి చేరుకున్నారు. రేణికుంట నుంచి నేదునూరు, గుండ్లపల్లి, హనుమాన్ టెంపుల్, గునుకుల కొండాపూర్, తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్ మీదుగా వచ్చిన వారు బెజ్జంకికి చేరుకున్నారు. వీరాపూర్ నుంచి దాచారం మీదుగా, గునుకుల కొండాపూర్ నుంచి చీమలకొండపల్లి, లక్ష్మీపూర్, బేగంపేట్ మీదుగా చేరుకున్నారు.

## కొనసాగిన అరెస్టులు...

ఒకవైపు పోలీసులు కార్యకర్తలను వెళ్లకుండా అడ్డుపడుతూనే, మరోవైపు పార్టీ ముఖ్యనాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మాచర్ల అంజయ్యలను చెక్‌పోస్టుల వద్ద అరెస్ట్ చేసి చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే, వివిధ మండలాలకు చెందిన నాయకులను కూడా పోలీసులు వాహనాల్లోకి ఎక్కించి స్టేషన్లకు తీసుకెళ్లారు. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాయి.

## అంబేద్కర్ విగ్రహానికి నేతల నివాళి..

బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, బి. రాఘవరెడ్డి, పులి కృష్ణ, డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్, పసుల వెంకటి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

## చర్చావేదిక..

బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చర్చా వేదిక ఏర్పాటు చేశారు.

## సర్వం సిద్ధం...

రసమయి బాలకిషన్‌తో జరిగే చర్చా కార్యక్రమంలో%జ.వీ.=.ఖీ, ౨ా.౨ా.జ%. లపై ఆరోపణలకు %-% తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డిగుండారం ప్రాంతంలో నీటి కొరత, రైతుల సమస్యలపై %-% బెజ్జంకి మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డిమాజీ ఎమ్మెల్యే ఫార్మ్ హౌస్‌లో అక్రమంగా నిర్మించిన కాలువ పనులపై %-% కోందూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారిగుండ్లపల్లి - పొత్తూరు మధ్య డబుల్ రోడ్డు పనులపై %-% గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డిఇల్లంతకుంట మండలంలో రసమయి ఆరోపణలకు %-% భూపల్లి రాఘవరెడ్డిరసమయి బాలకిషన్ సంధించే ప్రశ్నలకు జవాబు చెప్పేందుకు %-% శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్పాత్రికేయుల సందేహాలను నివృత్తి చేసేందుకు %-% కాంగ్రెస్ నాయకులు పసుల వెంకటి, ఊట్కూరి వెంకటరమణ రెడ్డి సిద్ధంగా ఉన్నారు.అయితే, నిర్ణీత గడువు దాటినా రసమయి రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రసమయి ఫార్మ్ హౌస్ ముట్టడికి ప్రయత్నించారు. అందులో భాగంగా కొంత మంది పరుగులు తీస్తుండగా, పోలీసులు వెంట పడి పట్టుకున్నారు.

## ఎమ్మెల్యే ఆదేశంతో ముట్టడి విరమణ...

ఈ క్రమంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి పోలీసులు విషయం తెలియజేయగా, సభ నుంచి బయటకు వచ్చి, "రసమయి ఫార్మ్ హౌస్ ముట్టడి కార్యక్రమాన్ని వెంటనే విరమించాలి, పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించాలి" అని ఆదేశించారు. దీంతో, ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు.

## ఐక్యతను చాటిన పార్టీ శ్రేణులు...

కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బెజ్జంకికి చేరుకోవడం ద్వారా పార్టీ ఐక్యతను చాటుకున్నారు. పోలీసుల అరెస్టులు, ఆటంకాలను అధిగమించి రావడం కార్యకర్తల నూతనోత్సాహాన్ని పెంచడమే కాకుండా, ఆగ్రహావేశాన్ని కూడా పెంచిందని పార్టీ వర్గీయులు పేర్కొన్నారు. ఇకనైనా మాజీ ఎంఎల్ ఏ గారు చౌకబారు విమర్శలు మానుకోకపోతే ఏప్రిల్ 14న ఫార్మ్ హౌస్ ముట్టడి జరుగుతుందని హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు



**- రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపుకు కృషి.**

**- బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామన్నారు.**

హుజురాబాద్ మార్చి 19 (తెలంగాణ పత్రిక)బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆద్వర్యంలో మోత్కులగూడెం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపుకు కృషి చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, బాధ్యతలు చేపట్టగానే 4ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామన్నారు. బీసీ రిజర్వేషన్లు 37శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించుకుని 42శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశిని కోటి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్,కౌన్సిలర్లు బొంగుని వీరన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో చేనేత పవర్ లోూన్ రంగానికి తీవ్ర అన్యాయం

**- పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్**

సిరిసిల్ల టౌన్ మార్చి 19తెలంగాణా పత్రిక బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేత, పవర్ లూం రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముషం రమేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత, పవర్ లూమ్ రంగాలకు కేవలం 371 కోట్లు మాత్రమే కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. 371 కోట్లతో ప్రభుత్వం తలపెట్టిన మహిళా గ్రూపులకు చీరలు, వర్కర్ టు ఓనర్ పథకం, నేతన్న భీమా, యారన్ సబ్సిడీ వంటి వాటిని ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. మహిళా సంఘాల చీరలకే సుమారు 500 కోట్లు కావలసి ఉంటుందన్నారు. వర్కర్ టు ఓనర్ పథకానికి 150 కోట్లు కావలసి ఉంటుందన్నారు. బడ్జెట్లో చేనేత, పవర్లూమ్ రంగాలకు రెండు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తేనే అన్ని పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ నేతన్న లకు అన్యాయం చేసే విధంగా ఉందని పేర్కొన్నారు. 2వేల కోట్లు ఈ రెండు రంగాలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం నుండి ఆందోళన, పోరాటాలు చేస్తామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ప్రకటించారు.

# కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగురవేద్దాం..

**- మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలేప్పుడు వచ్చినా ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలి..**

**- భవిష్యత్తు కార్యాచరణ కోసం 21న కరీంనగర్లో సమావేశం...**

**- కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ రూపు రేఖలు మారాయి...**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 19:కరీంనగర్ నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగర వేసేందుకు సిద్ధం కావాలని , ఆ లక్ష్యంతో కార్పొరేషన్ లోని బిజెపి శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి కరీంనగర్ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగర అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో జరిగిందని, పట్టణ ముఖచిత్రం మార్చడానికి కేంద్ర ప్రభుత్వం వందల కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చొరవతోనే స్మార్ట్ సిటీ నిధులు వచ్చాయని, కరీంనగర్లో అమృత్ పథకం కింద 24 గంటల మంచినీటి సదుపాయాన్ని తీసుకువచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వందేనన్నారు. కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ ప్రజలకు ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్య విముక్తి కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు .కరీంనగర్ పట్టణ అభివృద్ధికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని , కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి , వందల కోట్ల నిధులు అందించి , నేడు పట్టణ ముఖచిత్రాన్ని మార్చిందన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి కి బిజెపి కట్టుబడి ఉందని , ఇన్నేళ్లుగా కరీంనగర్లో జరిగిన అభివృద్ధి మోడీ ప్రభుత్వ నిధులతోనేన్న విషయం నగర ప్రజలందరికీ అర్థమైందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణ ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని, నగరపాలక సంస్థపై కాషాయం జెండా ఎగరవేయడానికి తాజా మాజీ కార్పొరేటర్లు , పార్టీ శ్రేణులందరూ తగిన కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురవేస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సారథ్యంలో నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అందుకే ఆ దిశలో భవిష్యత్తు కార్యాచరణ కోసం 21న కరీంనగర్లో ముఖ్యమైన సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, డి .శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, కరీంనగర్ నగర జోన్ బాధ్యులు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**- జిల్లా బిజెపి నేతలతో కలిసి స్వాగతం పలికిన పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్**

వేములవాడ,మార్చి,19, తెలంగాణ పత్రిక. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించిన అనంతరం అంజిరెడ్డి మొట్టమొదటిసారిగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్వామి వారి దర్శనానికి కుటుంబ సమేతంగా తరలి వెళ్లారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి నిధుల కేటాయింపుల పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 19 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 7. 57% నిధులు మాత్రమే కేటాయించారని దీనివల్ల రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల విద్యార్థులకు విద్యను అందించడం సాధ్యం కాదని కేవలం కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిమచ్చ రమేష్ ఆరోపించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను పక్కనపెట్టి ప్రజలని మోసం చేసి ప్రజాపాలన పేరుతో కాలయాపన చేస్తున్నారని గత ప్రభుత్వ విధానాలను కొత్త పద్ధతుల్లో అమలు చేస్తుందని అన్నారు ఎన్నికల మేనిఫెస్టోలో 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి హామీలను అమలు పరచడంలో శ్రద్ధ చూపడం లేదని రాష్ట్రంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ ప్రభుత్వం విద్యను అందుబాటులోకి తేవడానికి ఈ బడ్జెట్లో కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవని ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని ఎద్దేవా చేశారు ఇప్పటికే రాష్ట్రంలో కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు విద్యారంగాన్ని ప్రభుత్వాలను శాసించే విధంగా తయారయ్యాయని ఈ నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కోత పెట్టడం సరైనది కాదని ప్రజల సంక్షేమం అంటే విద్య వైద్య ఉపాధి అనే అంశాలని దృష్టిలో ఉంచుకోవాలని ఈ మూడు ఉంటే ప్రజల సంక్షేమం ఉన్నట్టేనని పాలకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధికి నోచుకోవాలంటే పేద వర్గాల అందరికీ ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండాలంటే రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు వెంటనే కేటాయించాలని ప్రభుత్వం బడ్జెట్ పై సమీక్ష చేసుకుని సవరణ చేసి నిధుల కేటాయింపు పట్ల ఆలోచించాల్సిన అవసరం ఉందని విద్యారంగ నిపుణుల విద్యార్థి సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని తక్షణమే బడ్జెట్ కేటాయింపులు పెంచాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్నిమచ్చ రమేష్ హెచ్చరించారూ

# తెలంగాణ రాష్ట్ర మోచి అధ్యక్షుని ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు పాలాభిషేకం



వేములవాడ మార్చి 19 తెలంగాణ దినపత్రికఅసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆమోదించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వేములవాడ పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండ్లెపు ముత్యం మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కావల్ల బిక్షపతి గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు పాలాభిషేకం చేసి పూలదండలు వేయడం జరిగింది అనంతరం ,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండ్లపు ముత్యం మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండ్లపు ముత్యం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఎస్సీ వర్గీకరణ ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఏకసభ్య కమిషన్ షమీం అక్తర్ గారు ప్రతి సంఘం నుంచి వినతిపత్రం అందుకొని దానికి అనుగుణంగా మనను ఎస్సీ -బీ లో ఉంచినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీ మందకృష్ణ అన్న మాదిగ గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం మనకు ఈ వర్గీకరణ అని వారికి మన మోచి కులస్తుల నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ స్తూ అలాగే రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ ఫలాలు మోచి కులస్తులకు అందజేయడానికి వారితో కలిసి పనిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేములవాడ మోచి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఓటరికారి బాలయ్య కోశాధికారి కావల్ల మహేష్ మరియు రైటర్ కావల్ల శ్రీనివాస్ మరియు సంఘ సభ్యులు చిన్న సాయిలు , చిన్న బాలయ్య , కావల్ల గోపి , కొండ్లెప్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు ...

# విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శి నామినేషన్ ప్రక్రియ

మెట్టుపల్లి., మార్చి., 19, ( తెలంగాణ పత్రిక. ) మెట్పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శి ఎన్నిక నామినేషన్ కార్యక్రమం ఈనెల 13వ తారీఖున సమావేశమై 19 తారీకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరుగునని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఈరోజు విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులుగా కొండ మురళి నామినేషన్ వేశారు. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్ నామినేషన్ వేశారు.అనివార్య కారణాల వల్ల ఎన్నికల కమిటీ నిర్వాహకులు సంఘ భవనానికి రానందున నామినేషన్ పత్రాలను సంఘ భవనంలో వేశారు. వీరికి పలువురు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ మాజీ అధ్యక్షులు సుతాహరి గజేంద్ర భీష్మ, మేడపు అశోక్, కోడిమ్యాల వెంకటస్వామి, ఏదిలాపురం వెంకటేశ్వర్లు, రామకృష్ణ, గుగ్గిల లక్ష్మణ్ ,రాజన్న, మాణిక్యం,



కుమార్, అంది శ్రీను, శంకర్ ,రాజ గంగారాం, శ్రీనివాస్ ,వేణు, స్వామి, తిరుపతి ,భూమేశ్వర్ ,రవి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేసే బడ్జెట్ ఇది...

**- ప్రతి ఏడాది బిసిలకు 20 వేల కోట్ల హామి ఏమైంది**
**- కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను మరిచిపోయిన ముఖ్యమంత్రి**
**- బడ్జెట్ లో నామమాత్రపు నిధులు కేటాయించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**
**- బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు : గుంజపడుగు హరిప్రసాద్**



కరీంనగర్ మార్చి 19 (తెలంగాణ పత్రిక) : అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రతి ఏడాది బిసిల సంక్షేమం కోసం ఇరవై వేల కోట్ల రూపాయలు ల బడ్జెట్ కేటాయిస్తాం అని ప్రకటించి గత బడ్జెట్ లోమరియు ఇప్పుడు నామమాత్రపు నిధులు కేటాయించి బిసిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను ముఖ్యంగా బిసిలను మోసం చేసింది.ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలో వచ్చిన రోజు నుండే రకరకాల కుంటి సాకులతో ఇచ్చిన హామీలపై వెనక్కి వెళ్ళే ప్రయత్నం చేస్తుంది. ఆరు గ్యారంటీలను అమలు చెయ్యకుండా ఏవేవో కొర్రీలు పెట్టి కొన్ని పథకాలకు ఎత్తేస్తుంది ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను బిసి సమాజం నమ్మి ఓట్లు వేస్తే వారిని అవకాశం వచ్చిన ప్రతిసారీ ప్రజలను మోసం చేస్తుందని బిసి కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# "సురవరం" నామకరణం పై రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం హర్షం

సిరిసిల్ల టౌన్ మార్చి 19(తెలంగాన పత్రికరాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. అనంతరం కృష్ణారెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడంపై రెడ్డి బిడ్డలుగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద రెడ్డి లను దృష్టిలో ఉంచుకొని , పదివేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో పేద రెడ్డిలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. రెడ్డిలపై తీన్మార్ మల్లయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదా అతనిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, గుల్ల పెల్లి నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి గడ్డమీద ప్రసాద్ రెడ్డి, కూతురు వెంకట్ రెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు మడుపు ప్రమోదరెడ్డి, మహిళా



సంయుక్త కార్యదర్శి గుంద్ర జలజా రెడ్డి, సంయుక్త కార్యదర్శి తిరుపతి రెడ్డి, ఏమి రెడ్డి కనకా రెడ్డి, జువ్వెంతుల లక్ష్మారెడ్డి, మంద బాల్రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీమా నీలిమారెడ్డి ఎగ్జిక్యూటివ్ సభ్యులు మడుపు ప్రేమ్ సాగర్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్ రెడ్డి, కంది భాస్కర్ రెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి, అబ్బాడి తిరుపతిరెడ్డి, ప్రచార కార్యదర్శి బిచ్చల రాజిరెడ్డి పాల్గొన్నారు.

# దివ్యాంగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 19 కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో దివ్యాంగుల స్వయం ఉపాధి యూనిట్ల ఎంపికకు బుధవారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు స్వయం ఉపాధి యూనిట్ల కోసం 12 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు ఇంటర్వ్యూకు 10 మంది హాజరయ్యారు ఈ కార్యక్రమంలో సీడీపీవో మణెమ్మ, ఎంపీడీవో శంకర్, ఏపీఎం నరహరి, ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమది బేగం పాల్గొన్నారు



# ఎండిపోతున్న పంట పొలాల్లో రైతుల నిరసన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు 7 నెంబర్ కాలువ కింద సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు బుధవారం రోజున మల్లారెడ్డిపేట గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాల్లో రైతులను నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లారెడ్డిపేట గ్రామంలో ఎగువ మానేరు ఏడో నెంబర్ కాల్వ కింద సుమారు 300 ఎకరాల ఆయకట్ట ఉన్నదని అన్నారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతాయని ఆశతో వరి పంట సాగు చేశామని,వరి పంట చేతికి వచ్చే సమయానికి సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి, బీటలు పారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అప్పులు తెచ్చి వేలకు వేలు పెట్టుబడి పెట్టామని, వరి పంట మధ్యలోనే ఎండిపోతే మా బతుకులు ఏమి కావాలని కన్నీటి పర్వతమయ్యారు. ఎగువ నీరులో పుష్కలంగా సాగునీరు ఉన్న 7 వ నెంబర్ కాలువ కింద చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని, ఇప్పటికైనా అధికారులు చివరి ఆయకట్టువరకు సాగునీటి



అందించాలని, ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు దబ్బడి రాజము మంద వెంకటి మంద రమేష్ మంద రవి గరిగేటి దేవయ్య వడ్డ బాల్ లింగం కమ్మరి ప్రవీణ్ మాదిగ మంజుల హనుమంతరావు ప్రభాకర్ చీకట్లో చంద్రయ్య మంద తిరుపతి తదితరులు ఉన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ చిత్రపటానికి పాలాభిషేకాలు...





రాయికల్ మార్చి 19(తెలంగాణ ప్రతిక): బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ ఆమోదం కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాల, క్షీరాభిషేకం తోపాటు పూలమాల వేసి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.తమిళనాడు లో రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చినట్లు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను కూడా చేర్చాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు.పార్లమెంట్ లో ఆమోదం పొంది చట్టసభలు,విద్య,ఉద్యోగ రంగాల్లోని 42 శాతం అవకాశాలు దక్కితే హర్షిస్తామని పేర్కొన్నారు.అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమనీ,తెలంగాణ బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్, మసూద్,మురళి,మోబిన్,రామ్ రెడ్డి,గోపాల్,భూమా గౌడ్,బత్తిని నాగరాజ్,రాజేష్,బాపురపు రాజీవ్,గుమ్మడి సంతోష్,సాయికుమార్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో రేషన్ కార్డు నిబంధన తీసివేయాలి

**- బైతి నవీన్ బిఆర్ఎస్ నాయకులు**

ముస్తాబాద్ మార్చి 19(తెలంగాణ పత్రిక):నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధనను తొలగించాలని బిఆర్ ఎస్ నాయకులు బైతి నవీన్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన రేషన్



కార్డులు ఇస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పగానే నిరుద్యోగ యువత, పెళ్లి అయిన వారందరూ పాత రేషన్ కార్డులో నుండి తమ పేర్లను తొలగించుకున్నారు.కొత్త రేషన్ కార్డుకు అప్లై చేసుకున్నారు.చాలా మందికి రేషన్ కార్డులు లేవు రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకోవాలంటే రేషన్ కార్డులు లేవు, దీనిని గమనించి ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధనను తొలగించాలని వారు కోరారు.

# దేశ సమైక్యతను, పల్లె పరిమళాన్ని వెదజల్లిన మోడల్ స్కూల్ ఉత్సవాలు..

**- కన్నుల పండుగగా జరిగిన ఎన్యువల్ డే..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 18. వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామ పరిధిలోని మోడల్ స్కూల్ లో మంగళవారం ఎన్యువల్ డే ఉత్సవాలు, విద్యార్థుల అనుభవాలతో , ఉపాధ్యాయుల ప్రసంగాలతో, నృత్యలతో, జాతీయ సమైక్యతను, తెలంగాణ జానపదం ఉట్టిపడేలా విద్యార్థులు చేసిన నృత్యాల తో పాఠశాల ప్రాంగణం, విద్యార్థుల కేరింతలతో దద్దరిల్లింది. ఆదర్శ పాఠశాలలో ఎన్యువల్ డే ఉత్సవాల లో ప్రొఫెషనల్ కొరియోగ్రాఫర్ చేసినట్లుగా విద్యార్థుల విన్యాసాలు, డాన్సులు ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను అబ్బురపరిచాయి. విద్యార్థినిలు చేసిన నృత్యాలు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయని ప్రిన్సిపల్ మోయిజ్ బేగ్ సంతోషాన్ని వ్యక్తపరిచారు.అనంతరం ఎస్ఎస్సి విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి జీవితంలో చదువుతోపాటుగా, కల్చరల్ ఆక్టివిటీస్ లో పలు పంచుకోవాలని,ప్రతి విద్యార్థి చిన్న వయసు నుండే క్రమశిక్షణతో, కష్టపడి శ్రద్ధగా చదివి,తల్లిదండ్రులు కలలు కన్నా ఆశయాలను, గురువులను నిత్యం అనుసరిస్తూ, విద్యార్థులు గమ్యం చేరి , విశ్వంలోనే విశ్వ విజేతలుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ, విద్యార్థునులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి పన్నుల వసూళ్ల లో మొదటి స్థానంలో హుజురాబాద్ మున్సిపాలిటీ..

హుజురాబాద్ మార్చి 19 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ మున్సిపాలిటీ ఇంటి పన్నుల వసూళ్ళ లో మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరం కు గాను 100 శాతం ఇంటి పన్నులు వసూళ్ళ చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 143 మున్సిపాలిటీ లు ఉండగా హుజురాబాద్ మొదటి స్థానంలో ఉండడడం గర్వానీయం. మున్సిపాలిటీ లోని 30 వార్డుల్లో 8917 నివాసాలు ఉండగా రూ.2 కోట్ల 64 లక్షల బకాయిలు ఉన్నాయి. గత రెండు నెలల క్రితం బదిలీ పై వచ్చిన సమ్మయ్య చొరవతో సిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టి 100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయడం లో సఫలీకృతం అయ్యారు. 8917 నివాసాల కు గాను రూ.2 కోట్ల 64 లక్షలు వసూళ్ళు అయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా పోలీస్ శాఖ నుండి రూ.5 లక్షల 41 వేలు, కోర్టు బిల్డింగ్ ల ద్వారా రూ.3 లక్షల 80 వేలు, ఎంపిడివో కార్యాలయం ద్వారా రూ.1 లక్షల18 వేలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రూ.1 లక్ష 18 వేలు,చెల్లింపు లు జరిగాయి.వంద శాతం పన్నులు వసూళ్ళు జరిగిందున, 15 వ ఆర్థిక సంఘం నుండి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు సత్వరమే వచ్చే అవకాశం ఉందని కమిషనర్ సమ్మయ్య తెలిపారు. పట్టణ ప్రజలు 100 శాతం పన్నులు చెల్లించి మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించినందున కృతజ్ఞతలు తెలిపారు.



**థై బజార్ కు రూ.16 లక్షల 40 వేలు...**

హుజురాబాద్ మున్సిపల్ లో థై బజార్ బహిరంగ వేలం ద్వారా రూ.16 లక్షల 40 వేలు వేలం పాట ద్వారా నిధులు వచ్చినట్లు కమిషనర్ సమ్మయ్య తెలిపారు. బహిరంగ వేలంలో 5 గురు వ్యక్తులు పాల్గొనగా రామకృష్ణ అనే అతనికి వేలం ద్వారా పాట లో చేజిక్కించు కొన్నారు. గత సం రూ.15 లక్షల 55 వేలు రాగ ఈ సం,, రూ.16 లక్షల 40 వేలు వచ్చాయి.

# సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి...





**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**
**- బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో సమావేశం**

సిరిసిల్ల, మార్చి -19(తెలంగాణ పత్రిక)సీఎంఆర్ లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్ రైస్ అప్పగింత, బ్యాంక్ గ్యారంటీ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని రైస్ మిల్లర్లు రబీ సీజన్ 2023-24లో దిగుమతి చేసుకున్న ధాన్యం-2,56,343 టన్నులు , మొత్తం బియ్యం 1,74,313 ఇవ్వాల్సి ఉండగా, 1,43,656 టన్నులు ఇచ్చారు.అలాగే ఖరీఫ్ 2024-25 -దిగుమతి చేసుకున్న ధాన్యం- 2,11,572 , మొత్తం బియ్యం- 1,42,150 ఇవ్వాల్సి ఉండగా ఇప్పటిదాకా 21,103 ప్రభుత్వానికి అందజేశారు. ఆయా రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు త్వరితగతిన అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించాలని పేర్కొన్నారు. పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. వారు సీఎంఆర్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోవాలని, సరైన ప్రణాళిక రూపొందించి లక్ష్యం చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లక్ష్యం పూర్తి చేయడంలో రైస్ మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# కిలోమీటర్ మేర నిలిచిన ఇసుక లారీలు ప్రయాణించాలంటే జంకుతున్న వాహనదారులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 19. వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో కొండపాక ఇసుక క్వారీ నుండి ఇసుక రవాణా చేసే లారీలు వేచియుండే స్థలం లేక, వందల సంఖ్యలో లారీలు బుధవారం రెడ్డిపల్లి బస్టాండ్ నుండి రోడ్డు వెంబడి పోతిరెడ్డిపల్లి, హిమ్మత్ నగర్ గ్రామాలకు వెళ్లే రోడ్డు మూలమలుపు వరకు, అలాగే రెడ్డిపల్లి బస్టాండ్ నుండి ప్రైమరీ స్కూల్ వరకు ఇసుక లారీలు వేచి ఉన్నాయి. కిలో మీటర్ మేర వేచి ఉండడంతో , కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి, అలాగే రెడ్డిపల్లి నుండి జమ్మికుంట కి వెళ్లే మార్గమధ్యంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి, రెండు కిలోమీటర్ల మేర వాహనదారులకు ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. రాత్రి సమయంలో అయితే మరింత రద్దీగా మారి, ఇసుక లారీల డ్రైవర్లు రాత్రి సమయాలలో మద్యం సేవిస్తూ, ముందు నేనే అంటూ గొడవలు పడ్డ సందర్భంలో వాహనదారులు కలగజేసుకొని , లారీ డ్రైవర్లను సముదాయించడం జరిగిందని, ప్రత్యక్ష సాక్షులైన వాహనదారులు ఆవేదన వ్యక్తపరుస్తూ, నిత్యం అత్యంత రద్దీగా ఉండే జమ్మికుంట- రెడ్డిపల్లి మార్గమధ్యంలో ఇసుక లారీలతో వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారని, జిల్లా అధికారులు కలుగజేసుకుని, మండల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, సమయపాలన పాటిస్తూ, ఇసుక లారీలను నియంత్రించాలని,ఇసుక క్వారీ యజమానులపై చర్య తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహాజనసభ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహాజనసభ బుధవారం రోజు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ కొండూరి రవీందర్ రావు చైర్మన్ 2024 25 సంవత్సరం వార్షిక ఆదాయం వివరాలు చెబుతూ రైతులకు, అన్ని రకాల రుణాలు అందజేస్తున్నామని, సకాలంలో రుణం తీసుకున్న వారు రెన్యువల్ చేసుకుంటే వారికి బెనిఫిట్ కింద డబ్బులు జమవుతాయని, రైతులకు సూచించారు. తెలంగాణలో 8,000 మంది సహకార సంఘం లో సభ్యత్వం కలిగి ఉన్నారని, మన సంఘం ద్వారా వడ్ల కొనుగోలు విత్తనాల కొనుగోలు వాటి నుంచి వచ్చే ఆదాయం మన సొసైటీకే జమ్ముతుందని, దీనిని నుండి మన సంఘం కు 2024 నుండి 25 వరకు ఎరువుల వ్యాపారం దాదాపు 348 లక్షల విత్తనాల వ్యాపారం జరిగాయని 13. 29 లక్షల వడ్ల కొనుగోల వ్యాపారం జరిగిందని డీజిల్ మరియు పెట్రోల్ 393.84 లక్షల రూపాయలు వ్యాపారం జరిగిందని దీని ద్వారా మన సంఘం కు ఎంతో లాభం చేకూర్చిందని చెప్పారు. 2024 నుండి 25 వరకు సిరిసిల్ల డివిజన్ లోని అన్ని సహకార సంఘం కన్నా అత్యధికంగా కాంప్లెక్స్ మరియు యూరియా 62890 ఎరువుల బస్తాలు కరీంనగర్ మార్కెట్ ఇఫ్కో ద్వారా కొనుగోలు చేసి రైతులకు సకాలంలో అందించినామని రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసి దళారుల నుండి కాపాడామని మా వంతు ప్రయత్నం




చేసినామని సంఘాన్ని, ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. కానీ దురదృష్టం ఏంటంటే, తెలంగాణలో అన్ని జిల్లాలు ఒకే రకంగా చూడటం లేదని మన జిల్లాకు రాబోయే వేసంగి వడ్లకు కొనుగోలు ఇస్తారా ఇవ్వరా అనేది తెలవటం లేదని, ఒకవేళ మన సొసైటీకి ఇవ్వకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని, తెలిపారు. దీనితోపాటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి సోలార్ ప్రతి ఒక్కరు ఇంటికి మరియు, పంపుసెట్లకు సోలార్లు రైతులు వినియోగించుకోవాలని, దీని ద్వారాసబ్సిడీ పొందవచ్చు అని రైతులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గము, సెస్ డైరెక్టర్ నారాయణరావు బ్యాంకు కార్యదర్శి రాజిరెడ్డి తో పాటు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి కలెక్టర్ సాయం

**- రూ. 50 వేల చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల, మార్చి -19(తెలంగాణ పత్రిక)అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాగ్రి కాలిపోయిన బాధిత కుటుంబానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అండగా నిలిచారు. ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తండా కు చెందిన ఏ. కైక కు సంబంధించిన పూరి గుడిసె మంగళవారం రాత్రి విద్యుత్ ప్రమాదంలో కాలిపోయింది. దీంతో ఇంట్లోని వంట సామగ్రి, బియ్యం కూలర్ ఇతర సామాగ్రి కాలి, పాడైపోయాయి. తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ బాధిత కుటుంబానికి రూ. 50 వేల చెక్కు ను అందజేశారు. తమను



ఆదుకున్న కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత..

**- అమ్మ ఫౌండేషన్- మల్లారెడ్డిపల్లి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 19.వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఊర మొండమ్మ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా అట్టి విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు బుధవారం రోజున తన దశదినకర్మ సందర్భంగా 50 కిలోల బియ్యాన్ని వారి కుమారులైన ఊర తిరుపతి, ఊర శంకర్ లకు అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో మేము ఎప్పుడు ముందుంటామని దాతల సహకారంతో అమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నామని మాకు సహకారం అందిస్తున్న దాతలకు, మా సేవా కార్యక్రమాలను ప్రపంచానికి పరిచయం చేస్తున్న ప్రింట్ అండ్



ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, సలహాదారులు లోకిని శ్రీనివాస్, సభ్యులు గంధం సుమన్, గంధం లక్ష్మణ్, గంధం మోహన్,పర్తం రాము, పూదరి రాజేష్,గంధం రమేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడాలపల్లిలో వైభవంగా సాగిన ఆది దంపతుల కళ్యాణ మహోత్సవం...

**- అపురూప ఘట్టాన్ని కనులారా తిలకించిన మహిళ భక్తులు..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 18.వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలో శ్రీ పార్వతీ రాజేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతుండగా , శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సోమవారం సాయంత్రం మహాదేవుని, దక్ష ప్రజాపతి ద్రాక్షాయినిగా పేరుగాంచిన, పార్వతి దేవి ల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు, బ్రహ్మశ్రీ చౌదరి మఠం వినోద్ కుమార్ శాస్త్రి, శివ శ్రీ సాయి శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వాక్యానం చేస్తూ, వైదిక పఠనం చేస్తూ, కళ్యాణ వైభోగాన్ని అష్టదిక్పాలకులను ఆహ్వానం చేస్తూ, కోటి దేవతల అనుగ్రహంతో, ఆశీర్వాదంతో, భక్తుల శివ స్మరణతో శివ పార్వతుల కళ్యాణం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి భక్తులు కానుకలు, అక్షింతలు, నైవేద్యం, పూజ ద్రవ్యాలను భక్తిశ్రద్ధలతో అందజేశారు. గ్రామ సుభిక్షం కొరకు ప్రతి సంవత్సరం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుందని, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడడం జరిగింది.అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుడిపాటి రాజిరెడ్డి, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు,గ్రామ ప్రజలు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ పరిశీలన





**- మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఆటంకాలు ఉండవద్దు**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల(వేములవాడ),మార్చి -19(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఆటంకాలు ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. బుధవారం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, ల్యాబ్ ను పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ రెండు సార్లు జిల్లాలోని %వానూ=% లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలన్నారు. నీటి నాణ్యతను ప్రతి రోజూ నాలుగు సార్లు పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఏఏ గ్రామాలకు త్రాగునీరు వెళ్లడం లేదు. పూర్తిగా తెలుసుకోవాలన్నారు. త్రాగునీరు వెళ్లని గ్రామాలకు.మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.తనిఖీలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీరులు జానకి, శేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ,మార్చి,19,తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీరాజరాజేశ్వర దేవస్థానంలో శ్రీ శివ కళ్యాణ మహోత్సవాలలో భాగంగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి రథోత్సవం లో పాల్గొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది పార్వతి



పరమేశ్వరులు స్వామి వారి దివ్య కళ్యాణం అనంతరం పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు వేద పండితులు మంత్రోత్సవాల మధ్య రథోత్సవం కొనసాగింది. స్వామివారి కళ్యాణంతో భక్తజన సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కలకలాడింది.

# 12 కేజీల గంజాయి పట్టివేత!!

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 19 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)బుధవారం ఎన్టిపిసి పోలీసులు 12 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ మేరకు ఎన్టిపిసి పోలీసులు పత్రిక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. మాల మల్లేశం అనే ముప్పై మూడు సంవత్సరాల కరీంనగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్



రాష్ట్రం సీనియర్ నుంచి 12 కేజీల గంజాయిని తన కారులో తరలిస్తుండగా ఎన్టిపిసి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్ పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయి, కారు తన వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# విశ్వశాంతి స్కూల్ ఘనంగా వీడ్కోలు పార్టీ..





రాయికల్ మార్చి 19 (తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడుకోలు పార్టీ అంగరంగ వైభవంగా నిర్వహించారుపదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులందరూ తమ తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పాఠశాలలో నర్సరీ నుండి తమకు ఉన్న బంధాన్ని తెలియజేస్తూ ఎంతో ఆనందంగా గడిపారు. ఒక దశలో పాఠశాల విడిచి వెళ్ళే పరిస్థితి ఎదురవుతున్నందున చాలా ఎమోషనల్ కు గురైనారు. అదేవిధంగా మేము పాఠశాల చివరి దశలో ఉన్నాము ఇలాంటి అవకాశం మళ్లీ జీవితంలో రాదు అని తెలిసి చాలా బాధ పడ్డారు.పదవ తరగతి విద్యార్థులందరూ కలిసి చేసిన డ్యాన్స్ పార్టీకే అందంగా నిలిచింద.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ముందుగా పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థినీ ,విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పి మీరు అనుకున్నటువంటి మార్కులు, మంచి ర్యాంకులు సాధించి మన పాఠశాలను అగ్రగామిగా నిలపాలని కోరినారు. భవిష్యత్తులో కూడా మీరు మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,షారు ,రజిత, సంజన, శ్రీజ ,శృతి, మనిషా, అపర్ణ ,మమత ,ప్రత్యూష, మమత ,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ బడిలో శ్రీమంతం...

**- గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి**
**- వేసవికాలం నేపథ్యంలో తగు జాగ్రత్తలు పాటించాలి**
**- అంగన్వాడి టీచర్ రజిత**



పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రామగుండం నగర పాలక సంస్థ 39వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ వన్ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రజిత గర్భిణీ స్త్రీలకు పలు సూచనలను చేశారు. గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి అని తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత ముర్రు పాలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, అంగన్వాడీ ఆయా అరుణ, ఆశా వర్కర్ మమత పాల్గొన్నారు.

# ప్రమాదకర "మ్యాన్ హెూల్స్"పై దృష్టి సారించండి!!

**- పిచ్చి మొక్కలను తొలగించి సరిచేయండి**
**- జిల్లా అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**



పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రామగుండం నగరపాలక సంస్థలో వివిధ డివిజన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రమాదకర "మ్యాన్ హెూల్స్"పై దృష్టి సారించండి అని సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం 11వ డివిజనులో పర్యటించి మ్యాన్ హెూల్స్ పరిశీలించారు అదనపు కలెక్టర్. చుట్టూ పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించి పైకప్పులను సరిచేయాలి అని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

# టెన్షన్ పక్కనపెట్టి ఎగ్జామ్స్ రాయాలి..


**- భవిష్యత్తు దృష్టితో అధిక జీపీఏ సాధించాలి**
**- ప్రతి క్వశ్చన్ ఒకటికి రెండుసార్లు చదివి ఆన్సర్ చేయాలి**
**- చక్కటి ఆహారం, సరిపడ తాగునీరు తీసుకోవాలి**
**- అనవసర ఆలోచనలతో అనారోగ్యానికి గురి కావద్దు**
**- సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్**



పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)టెన్షన్ పక్కనపెట్టి ఎగ్జామ్స్ రాయాలి అని సింగరేణి పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ సూచనలను చేశారు. ఈ మేరకు బుధవారం సింగరేణి హై స్కూల్ సెక్టార్ 2 పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం హాజరై హాల్ టికెట్లు ప్రధానం చేసి విద్యార్థులకు సూచనలు చేశారు. భవిష్యత్తు దృష్టితో అధిక జీపీఏ సాధించాలి అని అన్నారు. ప్రతి క్వశ్చన్ ఒకటికి రెండుసార్లు చదివి ఆన్సర్ చేయాలి అని తెలిపారు. చక్కటి ఆహారం, సరిపడ తాగునీరు తీసుకోవాలి అని, పరీక్షల సమయంలో అనవసర ఆలోచనలతో అనారోగ్యానికి గురి కావద్దు అని తెలిపారు. తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దేవరకొండ కిరణ్ బాబు, ప్రధాన ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, అధ్యాపకులు స్వర్ణలత, శశికళ, శ్రీలత, సుజాత, శోభారాణి, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

# "వికసిత్ భారత్"కి 150 మంది ఎంపిక!!

**- "యూత్ పార్లమెంట్"కి విశేష స్పందన**
**- స్క్రూట్నీ ద్వారా 23 మంది రిజెక్ట్**
**- 21, 22వ తేదీలలో "వన్ నేషన్ వన్ ఎలక్షన్" కాంపిటీషన్**
**- రెండు రోజులపాటు భోజన వసతి, సర్టిఫికెట్లు అందిస్తాం**
**- ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా నోడల్ ఆఫీసర్ డాక్టర్ సాంబశివరావు**



పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి) "వికసిత్ భారత్"కి 150 మంది ఎంపిక చేసినట్లు వివరాలను గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా వెల్లడించారు. "యూత్ పార్లమెంట్"కి విశేష స్పందన లభించింది అని 173 మంది ఒక నిమిషం నిడివి గల వీడియోలను పంపించారని, స్క్రూట్నీ ద్వారా 23 మందిని రిజెక్ట్ చేసినట్లు వివరాలు తెలిపారు. నోడల్ స్థాయి జిల్లా పోటీలు 21, 22 తేదీలలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేవింగ్ ధి వే ఫర్ భారత్ అనే అంశం మీద ప్రతి విద్యార్థి మాట్లాడతారని తెలిపారు. ఐదుగురు జడ్జీలు, న్యాయ నిర్ణేతలు మొత్తం వంద మార్కులకు పాయింట్స్ ఇస్తారని తెలిపారు. పోటీలలో పాల్గొనే వారందరికీ రెండు రోజులపాటు భోజన వసతి, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వనున్నట్లు నోడల్ ఆఫీసర్ సాంబశివరావు తెలిపారు. విజేతలను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

# అన్ని వర్గాలను అక్కున చేర్చుకుంటున్న కాంగ్రెస్!!





**- బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్ ఆమోదం హర్షనీయం**
**- రిజర్వేషన్ ప్రక్రియతో లబ్దిదారులకు బంగారు భవిష్యత్తు**
**- గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్**

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)అన్ని వర్గాలను అక్కున చేర్చుకుంటున్న కాంగ్రెస్ మనసున్న ప్రభుత్వమని గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్ శాసనసభలో ఆమోదం కావడం పట్ల సంబరాలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ..... శాసనసభలో బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్ ఆమోదం హర్షనీయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషికి గుర్తింపు అని అన్నారు. రిజర్వేషన్ ప్రక్రియతో లబ్ధిదారులకు విద్య, ఉద్యోగ అవకాశాలతో బంగారు భవిష్యత్తు లభిస్తుంది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, కొలిపాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలాభిషేకం...

**- అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు.**
**- సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ కులగణన చరిత్రలో ఒక మైలు రాయి.**
**- కులగణనను చేర్చాలని మోడి ప్రభుత్వాన్ని కోరారు.**



హుజురాబాద్ మార్చి 19 (తెలంగాణ పత్రిక)బుధవారం రోజు జమ్మికుంట పట్టణంలో మండల, పట్టణ కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాలకు 42% రిజర్వేషన్ పెంపు బిల్లు, మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదింపజేసిన సందర్భంగా, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి – అసెంబ్లీలో బిల్లు పాసైన సందర్భంగా గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రి వర్గానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలాభిషేకం చేసి యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ కులగణన చరిత్రలో ఒక మైలు రాయిగా నిలుస్తుందన్నారు.1931 బ్రిటిషర్స్ ఉన్నప్పుడు జరిగిన కులగణన అంటే సుమారు 100 సం,రాలుగా బలహీన వర్గాల యొక్క లెక్కలు తెలాలని పోరాటాలు చేసే ఆ కళ, ఆ ఆకాంక్ష ఈనాడు నేరవేరపోతున్న సందర్భంగా సబ్బండ వర్గాల ప్రజలకు యూత్ కాంగ్రెస్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేసారు.2021 లో చేయవలసిన జనగణన ప్రతి 10 సం, రాలకు చేయవలసి ఉన్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. మరీ ఈ మధ్య కాలంలో 2026 సం.లో కేంద్ర ప్రభుత్వం జనగణన చేస్తనంటుంది. అందులో జనగణనతో పాటుగా కులగణనను చేర్చాలని మోడి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ మరియు మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో విజేతలకు బహుమతుల పంపిణి



సిరిసిల్ల, మార్చి 19,(తెలంగాణ పత్రిక) నెహ్రూ యువ కేంద్ర మరియు బీసీ యూత్ ఆధ్వర్యంలో రెండవ రోజు అగ్రహారం డిగ్రీ కళాశాల మైదానంలో క్రీడా పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ క్రీడా పోటీలలో కబడ్డీ మొదటి బహుమతి అనుపురం టీం, రెండో బహుమతి జేఎన్టీయూ టీం గెలుపొందగా వాలీబాల్ మొదటి బహుమతి చీర్లవంచ టీం, రెండవ బహుమతి కొదురుపాక టీం గెలుపొందాయి. అదేవిధంగా ఉమెన్స్ కబడ్డీ టీం మొదటి బహుమతి జేఎన్టీయూ టీం, రెండో బహుమతి శత్రష్ పల్లి ఉమెన్స్ డిగ్రీ కళాశాల టీం గెలుపొందగా,వాలీబాల్ మొదటి బహుమతి రెండవ బహుమతి శత్రష్ పల్లి కళాశాల టీం విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శంకర్, జెఎన్టియు కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, చారి ఉమెన్స్ కళాశాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లావణ్య విచ్చేసి క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ యూత్ అధ్యక్షుడు పూసాల సంతోష్, తెలంగాణ పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గూడ రమేష్ రెడ్డి, నిర్వాహకులు పూసాల వినయ్ కుమార్, నెహ్రూ యువ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్,పోతర్ల వంశి, పూసాల వినయ్, బూర వేణు, చేర్ల మహేష్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ





వేములవాడ,మార్చి,19, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ లకు చట్ట సభల్లో 42%రిజర్వేషన్, మరియు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం తెలిపినందుకు, ధన్యవాదములు తెలుపుతు. తిప్పాపూర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం బస్టాండ్ నుండి వేములవాడ పురవీధులలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌక లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. అంబేద్కర్ విగ్రహలకు పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీ మేరకు కేవలం 15నెలల కాలంలోనే కుల గణన జరిపి బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్ 42%కు పెంచడం జరిగింది. గత పాలకులు 33%ఉన్న రిజర్వేషన్ 22%కు తగ్గించి బీసీ ల గొంతు కోస్తే. నేడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనీ ప్రజా ప్రభుత్వం కేవలం 15నెలల్లోనే 42%కు పెంచడం జరిగింది. అలాగె చేవెళ్ల డిక్లరేషన్ లో చెప్పిన విధంగా ఎస్సీ వర్గీకరణ గురించి గత 30సంవత్సరాలనుండి జరుగుతున్న పోరాటాలను గుర్తుంచి నేడు ఎబిసి వర్గీకరణ చేసి తీర్మానం ఆమోదం తెలిపినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు, కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, వస్తాదు కృష్ణ, కోయల్ కార్ మస్తాన్, తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ ప్రథమ కర్తవ్యం!!

**- పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలి**
**- వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి**
**- క్రమశిక్షణతో విధుల్లో ముందుకు సాగాలి**
**- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా**

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి) శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ ప్రథమ కర్తవ్యం అని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ మేరకు బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ సిబ్బందికి, అధికారులకు సీపీ పలు సూచనలను చేశారు. పోలీస్ శాఖ ప్రతిష్ట



పెంచేలా విధులు నిర్వర్తించాలి అని సూచించారు. సమాజ పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రజలతో మమేకవుతూ, క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఏఆర్ సిబ్బంది, స్పెషల్



పార్టీ, హోంగార్డ్స్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా దర్బార్ నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ, ఏఆర్ ఏసిపి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణి



మంచాల మార్చ్ 19 (తెలంగాణ పత్రిక):-మంచాల మండల పరిధిలోని రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు గోవర్ధన్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,అవసరమైన సామాగ్రిని అందజేసారు.ఈ సందర్భంగా ఎంఎన్ఆర్ యువసేన టీం సభ్యులు ఇటికల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి కన్న తల్లిదండ్రులకు,విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు,చదువుకున్న పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు.చదువుతూ ఏదైనా సాధించగలమని,చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి...

**- మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్.**

హుజురాబాద్ మార్చి 19 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి చేకూరుతుందని మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల హుజురాబాద్ పట్టణంలో గల 30 వ వార్డులోని విద్యానగర్ లో నూతన సిసి రోడ్డుకు 10 లక్షల రూపాయల నిధులను మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ అభ్యర్థన మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఎస్డిఎఫ్ నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. ఈ నిధులతో రోడ్డును పెందోట సుధాకర్ ఇంటి నుండి పోరండ్ల సమ్మయ్య ప్లాటు వరకు నూతన సిసి రోడ్డు నిర్మించి పూర్తి చేశారు. మంగళవారం సిసి రోడ్డును కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో పాటు మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ సాంబరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి అశ్విని గాంధీ, వర్క్ ఇన్స్పెక్టర్ మోటపోతుల వినయ్, మండల అధ్యక్షుడు కిరణ్ లు సందర్శించి రోడ్డు నాణ్యతను గమనించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... అడిగిన వెంటనే నా అభ్యర్థనను విని ఎస్డిఎఫ్ నిధులను మంజూరు చేయించిన ప్రణవ్ బాబుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంకా మంచి పనులు జరగాలని, సిఎం రేవంత్ రెడ్డికి ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు శ్రీనివాస్ పటేల్, రేణికుంట్ల సందీప్, ఎర్ర రమేష్, చిట్యాల రేవంత్, మంద బిక్షపతి ( కేఆర్ టైలర్), వార్డు ప్రజలు వంగల సతీష్ బాబు, సబ్బని శివాజీ, తాడూరి రామస్వామి, అక్కోజు కృష్ణ, పబ్బు ఐలయ్య, చిట్టి లక్ష్మారెడ్డి, కొమురవెల్లి సత్యనారాయణ, చందా జగదీశ్వర్, ముశం శ్రీనివాస్, యాంసాని శశిధర్, 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు, మాడిశెట్టి సమ్మయ్య, పోరండ్ల సమ్మయ్య తో పాటు వార్డు



ప్రజలు, కాంట్రాక్టర్లు సంపత్, నవీన్, వార్డు మున్సిపల్ జవాన్ ప్రతాప రాజు, వార్డు ఆఫీసర్ రమేష్, మున్సిపల్ కార్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

**-వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్**




ఇబ్రహీంపట్నం మార్చ్ 19 (తెలంగాణ పత్రిక):-వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు.2025-06 సంవత్సర బడ్జెట్ లో వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి రూ: 56 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు.వడ్డెర వృత్తిదారులకు క్వారీ లపై,గుట్టలపై పూర్తి హక్కులు ప్రభుత్వం విస్మరించిందని అన్నారు.ప్రమాదలలో అనేక మంది వడ్డెర వృత్తిదారులు కాళ్లు,చేతులు విరిగి వికలాంగులగా జీవితం గడుపుతున్నారని అన్నారు.సుమారుగా 8 లక్షల కుటుంబాలు వడ్డెర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి జీవనాధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నారు.కావున సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రూ:1000కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.ఇప్పటికే రాష్ట్రంలో 4000 వడ్డెర సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు.వడ్డెర వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ వడ్డెర వృత్తి దారుల సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరారు.మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ యాంత్రాల కోరకు ప్రభుత్వం రూ:10లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని అన్నారు.వృత్తి పనిలో వృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ కరువుకు రైతన్నల విలవిల..

**- గోదావరిని ఎండగొట్టడమే ప్రజా పాలననా?**
**- సాగునీరు అందించక చేతులు దులుపుకుంటారా?**
**- కెసిఆర్ పాలనలో కరువు కనుమరుగయింది**
**- రేవంత్ పాలనలో కరువు తాండవిస్తున్నది**
**- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 19 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కాంగ్రెస్ కరువుకు రైతన్నలు విలవిల లాడుతున్నరు అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్. గోదావరి గోస పేరిట చేపట్టిన మహా పాదయాత్ర బుధవారం మూడవ రోజు కరీంనగర్ నుంచి



బయలుదేరినది. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు చందర్. గోదావరిని ఎండగొట్టడమే ప్రజా పాలననా? అని మీడియా సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వ్యవసాయానికి సాగునీరు అందించక చేతులు దులుపుకుంటారా? అని అడిగారు. కెసిఆర్



పాలనలో కరువు కనుమరుగయింది అని తెలంగాణ రాష్ట్రం ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లారని సంతోషం వ్యక్తం చేశారు. మరి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో కరువు తాండవిస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా రివర్స్ పంపింగ్ ద్వారా చెక్ డ్యాంలను అన్నింటిని నింపాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జల్లా పల్లి ఫారంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 19.నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల పరిధిలోని జల్లాపల్లి ఫారం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకురాలు గోరిబి స్వగృహంలో ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మైనార్టీ సోదరులు ఉపవాస దీక్షలో పాల్గొని మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ ఉపవాసలు విరమించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ మాజీ ఎంపీటీసీ ఆసిఫ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్లా మాజీ సర్పంచ్ వాల్యుద్దీన్ మాజీ ఎంపీపీ గంగాధర్ దేషాయ్ మాజీ ఎంపీటీసీ కోటా గిరి సలీం సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ ఖాన్ ఏఎంసీ డైరెక్టర్ యశ్వంత్ సోహెల్ భూమయ్య బాబి పూచి మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి రథోత్సవం



**-వేలాదిగా తరలివచ్చిన భక్తులు**
**-ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**
**-గోవింద నామస్మరణతో మార్మోగిన వెంకటేశ్వరనగర్**

యాచారం మార్చ్ 19 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం,మాల్ పట్టణం గోడుకొండ్ల వెంకటేశ్వర నగర్ మాల్ లో కొండ పై నెలకొన్న అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజు నిర్వహించిన రథోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.వేలాది మంది భక్తుల నడుమ గోవింద నామస్మరణతో ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా,గోవిందా అంటూ వెంకటేశ్వర స్వామిని స్మరిస్తూ యువకులు,పెద్దలు రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో లాగారు.కొన్ని వందల సంవత్సరాల చరిత్ర గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా అలంకరించిన స్వామి వారిని భక్తులు,పట్టణ ప్రముఖులు ఉదయం నుండే దర్శించుకున్నారు.అలాగే రథంపై కొలువుదీరిన ఉత్సవ



విగ్రహాలను కూడా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం,మజ్జిగ,మంచినీటిని భక్తులకు అందజేశారు.ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కట్న కానుకలు చెల్లించుకున్నారు.ఆలయ కమిటీ నిర్వాహకులు బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికీ సన్మానం చేసి శ్రీ వేంకటేశ్వర స్వామి దైవ ప్రతిమను అందజేశారు.స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతు ఆధ్యాత్మిక వాతావరణంలో అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తూ,బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమంను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న దేవాలయ పాలకమండలికి అభినందనలు తెలిపారు.అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ వూరే లక్ష్మణ్



శ్రీదేవి మాట్లాడుతు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని,ఇట్టి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టవలసిన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని ముఖ్యంగా రథోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండ సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ఈ యొక్క మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్,వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అంగరేకుల గోపాల్,జగన్ చారి,రామిని నగేష్,అంగిరేకుల శ్రీకాంత్,ఊరే శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్,వాసా శ్రీనివాస్,ఊరే అనిల్ కుమార్,చిన్నం రామ్మూర్తి,బాణాల రంగాచారి,ఆలయ కమిటీ సభ్యులు కోడి దూటి జంగయ్య,ఆంజనేయులు,మద్దెల కృష్ణ గౌడ్,వేద పండితులు,పలు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,భక్తులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన మైల జయరామ్ రెడ్డి

మంగపేట,మార్చి,19(తెలంగాణ పత్రిక):రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు పెద్దలు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు పైడాకుల అశోక్ సూచనల మేరకు, మంగపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోద ముద్ర తెలిపిన శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన పాలాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా కల్పిస్తూ, అసెంబ్లీ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దలు ఏనుములు రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన యావత్తు భారత దేశానికే ఆదర్శం అని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వపాలన అధికారంలోకి వచ్చాక సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, కులాల ప్రకారం కుల గణన చేసి, జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ



సంక్షేమ పథకాల్లో, ఎన్నికల్లో సమాన వాటా కల్పిస్తూ, బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి మేమెంతో మాకంత అనే విధంగా కచ్చితంగా ఏకగ్రీవ తీర్మానం ఆమోదం పొందడం పట్ల సంతోషం వ్యక్త పరుస్తున్నాం అని అన్నారు ఈకార్యక్రమంలో..మండల%శీ% లోని జిల్లా నాయకులు , మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.....

## పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు



వాజేడు తెలంగాణ పత్రికమార్చి 19. వాజేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఆనంద్ రావు అధ్యక్షతన స్వరూప్ సింగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంబరాన్నంటిన సంబరాలతో జరిగింది. ఇందులో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులు వారి యొక్క గత స్మృతులను, అనుభవాలను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఉన్నటువంటి బంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పాఠశాల విద్య పూర్తి అయిన అనంతరం ఉన్నత విద్య కోసమై కళాశాల లో జాయిన్ అయి అనంతరం ఉన్నత విద్యావంతులై ఈ గ్రామానికి,పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తామని అన్నారు. అలాగే గతంలో ఈ పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లినటువంటి కుడుముల వంశీని శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు,పాటలతో ఈ కార్యక్రమాన్ని విద్యార్థులను అలరించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరీక్ష రాయబోయేటువంటి పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరీక్ష ప్యాడ్లు బహుకరించగా ఎంఈఓ చిలుకూరి బాలాజీ స్వచ్ఛంద సంస్థ పంపించిన పెన్నులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపన్యాసాలను కొనసాగించారు ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్,చల్లగురుకుల మల్లయ్య, కోకిల శ్రీరంగం,రాజేష్ సిండే ,ఆనందం, కుమార్ బాబు, కంచు ప్రభాకర్, శ్రీకాంత్, వర్షియా రాజ్యలక్ష్మి, మరియు అమ్మాజీ రాణి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొమ్మాల పశువుల అంగడి వేలంపాట టెండర్ 49 లక్షలు

### - 2025 ఏప్రిల్ 1 నుండి 2026 మార్చి నెల 31 వరకు గడువు- నిర్ణయించిన రేట్లను అతిక్రమిస్తే టెండర్ రద్దు చేస్తాం.- గ్రామ పంచాయితీ కార్యదర్శి శంకర్ రావు

వరంగల్ జిల్లా మార్చి 19 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో గల పశువుల అంగడి 2025 నుండి 2026 సంవత్సరానికి గాను మండల పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు బహిరంగ వేలంపాట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి గైని శ్రీనివాస్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి రేమల్లి శంకర్ రావు బుధవారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కొమ్మాల గ్రామానికి చెందిన బాలోజు నాగయ్య 49 లక్షల ఒక వెయ్యి రూపాయలకు వేలంపాట వేసి టెండర్ దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి శంకర్ రావు తెలిపారు. పశువులు,మేకలు,గొర్రెలు రహదారి పన్నులు టెండర్ దక్కించుకున్న బాలోజు నాగయ్యకు గడువు కాలం 2025 ఏప్రిల్ 1 నుండి 2026 మార్చి నెల 31 వరకు ఉంటుందని పేర్కొన్నారు. పశువులు రూ. 200,గొర్రెలు,మేకలు రూ. 100,అలాగే తై బజారుకు నిర్ణయించిన ధరల ప్రకారం లారీ, జీబు రూ. 50 కాగా ఆటో, హోటల్లు,





దుకాణం,బండ్లకు 30 రూపాయలు వసూల్ చేసుకోవాలని గ్రామపంచాయతీ తీర్మానం చేసినట్లు కార్యదర్శి వివరించారు. అంగడి సమయంలో ఎలాంటి మత్తు పానీయాలు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామపంచాయతీ నిర్ణయించిన రేట్లకు మించి వసూలు చేస్తే కాంట్రాక్ట్ టెండరు రద్దు చేస్తామని పంచాయతీ కార్యదర్శి శంకర్ రావు బహిరంగంగా హెచ్చరించారు.

## పంటల పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారి

నార్సింగి మార్చ్ 19 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని నర్సంపల్లి గ్రామం లో మరియు నార్సింగి పట్టణ రైతుల యొక్క పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి యాదగిరి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరిగి భూగర్భ జలాలు తగ్గడం వలన బోర్లలో నీరు తక్కువ అయి వరి పొలాలు ఎండిపోవడం జరగకుండా తగు సూచనలు రైతులకు చేయడం జరిగిందిని అన్నారు. అట్లాగే వరి పొలంలో సల్ఫైడ్ ఇంజూరిని గమనించడం జరిగిందని తెలిపారు. సల్ఫైడ్ ఇంజూరిని రావడం వలన వరి మొక్క వేర్లు నల్లబడి ఆకులు పసుపు రంగు మారుతాయిని,దీని నివారణకు 20 కిలోల యూరియాతోపాటు కార్బన్డిజం మరియు మ్యాన్కోజెబు 150 గ్రాముల మిశ్రమాన్ని చల్లుకోవాలి లేదా రెండు మిల్లీలీటర్ల ఎగ్జామ్ మందును ఒక లీటర్ చొప్పున కలిపి పిచికారి



చేయవలెనుని రైతులకు సూచించారు. కార్యక్రమంలో తోటరాజు,తోట శ్రీనివాస్,దాయం చంద్రయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి కనిపిస్తే అటవీ శాఖ అధికారులకు తెలుపాలి

### - దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్

దుబ్బాక ప్రతినిధి, మార్చి19(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం మండలం రాయపోల్ –తిమ్మక్ పల్లి గ్రామ శివారుల మధ్య ఉన్న గల్వని చెరువు ప్రాంతంలో చిరుత పులి మంగళవారం సంచరిస్తున్నట్లు భయాందోళనలో గ్రామస్తులు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు చిరుత పులి ఆచూకీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. బుధవారం దుబ్బాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్ కుమార్ గ్రామాలు సందర్శించి రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ రాయపోల్ – తిమ్మక్ పల్లి గ్రామాల మధ్య ఉన్న గల్వని చెరువు దగ్గర వ్యవసాయ పోలాలలో చిరుత పులి సంచరిస్తున్నట్లు రైతులు చూసి సమాచారం అందించడంతో చిరుత పులి కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగుతుంటుం దని తెలిపారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు, మేకలు, పశువులను పోలాల వద్ద ఉంచకుండా ఇండ్లలోకి తీసుకొచ్చుకోవాలన్నారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత



పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. చిరుత పులి జాడ కోసం అటవీశాఖ అధికారుల ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. పొలాల వద్దకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య, సెక్షన్ ఆఫీసర్లు హైమద్ హుస్సేన్, బీట్ ఆఫీసర్లు జహంగీర్, వేణు, కానిస్టేబుల్ స్వామి, ఎస్బి కానిస్టేబుల్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు మారిన, పరిస్థితులు మారని ఏంజీఎం హాస్పిటల్

### - వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ చేపట్టిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న - బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

వరంగల్ జిల్లా మార్చి 19 (తెలంగాణ పత్రిక)

వరంగల్ లోని ఏంజీఎం హాస్పిటల్ ముందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలకులు మారిన, పరిస్థితులు మారని ఏంజీఎం హాస్పిటల్ పరిస్థి తులపై చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందేర్ రెడ్డి అలాగే ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీవరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ఎంతో మంది పేదవారు నర్సంపేట ప్రాంతం నుండి వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్ లో చేరడం జరుగుతుంది, కానీ హాస్పిటల్ లో కావలసిన సదుపాయాలు లేక హాస్పిటల్ లో పట్టించుకునే వారు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ వైద్యం కోసం ఎంజీఎం హాస్పిటల్కి వెళ్తే అక్కడ సరిగ్గా వైద్యం అందగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ఉండవలసి వస్తుందని మండిపడ్డారు.

పేద ప్రజలు అనారోగ్యాలతో బాధపడుతూ తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉంటూ ఎంజీఎం హాస్పిటల్ కి వెళ్తే సరైన సదుపాయాలు లేక తన ప్రాణాలను ఎలా కాపాడుకోవాలని తెలియక





పేద ప్రజలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడం జరిగింది. కావున ఇప్పటికైనా ప్రజా పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది, లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కంభంపాటి పుల్లారావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మైనార్టీ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ. రంజాన్ చాలా గొప్ప పండుగ : మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) మార్చి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: మైనార్టీల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, ముస్లింల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారుసద్వినియోగంచేసుకోవాలని రాష్ట్రపంచాయితి రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం లీలా గార్డెన్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పిషభరిష్పాల్గొన్నారు. బుధవా రంసాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మంత్రి సీతక్క ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి,డిపిఆర్ ఓ రఫీక్, డి పి ఓ దేవ్ రాజ్, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మతస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస ధర రానందువలన తై బజార్ వేలంపాట వాయిదా - ఎంపీడీవో ఆనంద్

నార్సింగి మార్చ్19 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని బుధవారం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన తైబజార్ వేలంపాట వాయిదా వేస్తున్నట్లుఎంపీడీవో ఆనంద్ తెలిపారు. వారు మాట్లాడుతూ డి.ఎల్.పి.ఓ నిర్ణయిం చినటువంటి కనీస ధర రానందువలన బుధవారం రోజు వేలంపాటను రద్దు చేస్తున్నట్టు ఆయన అన్నారు. తిరిగి 22- 3-2025 శనివారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించబడునుని వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరూ 50 వేల రూపాయలు డిపాజిట్ రుసుము గ్రామపంచాయతీ కార్యాలయంలో 9 గంటల లోపు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనవలసిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు భయంతో రాయొద్దు

### ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### - పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య







దుబ్బాక ప్రతినిధి, మార్చి19(తెలంగాణ పత్రిక):పదవ తరగతి పరీక్షలు భయంతో రాయొద్దని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విద్యార్థులకు సూచించారు. బుధవారం దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పది పరీక్షలలో ఇష్టంతో కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లి తండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న వారు ఎంతో మంది కలెక్టర్లు, వైద్యులు గా మరెన్నో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలన్నారు. అనంతరం భూంపల్లి గ్రామస్తుడు కొండల్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, హాల్ టికెట్ కవర్స్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు జి.రాజేందర్, ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం





నంగునూరు, మార్చి 19 (తెలంగాణ పత్రిక):ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిస్తూ చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని స్వాగతిస్తున్నట్లు ఎం ఆర్ పి ఎస్ నాయకులు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ మాదిగ అమరవీరుల ప్రాణ త్యాగం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత రావడం సంతోషంగా ఉందన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి అలుపెరుగని పోరాటమే ఎస్సీ వర్గీకరణ విజయానికి నాంది అని తెలిపారు. మందకృష్ణ మాదిగ ని మాదిగ జాతి ఎప్పుడు మరవదని చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజా నరసిం హ, మంత్రివర్గ ఉప సంఘం, ఏక సభ్య కమిషన్ షమీం అత్తర్, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడానికి సహకరించిన వివిధ రాజకీయ పార్టీలకు, వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాలు మేధావులు, మీడియా రంగానికి కృతజ్ఞతలు తెలిపారు. మిఠాయి పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. దేవులపల్లి బాలరాజు మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జి కందికట్ల రాజు మాదిగ, మండలం ఇన్చార్జి ఆరెపల్లి కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆరెపల్లి రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెరుముడి యాదయ్య ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాపిగారి నరేష్, ఎమ్మార్పీఎస్ యూనియన్ నాయకులు దేవులపల్లి హరిబాబు, దేవులపల్లి కనకయ్య, భూమయ్య, నర్సింగరావు, రాజమౌళి, బాలరాజు, శంకర్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమీషనర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్,నిజామాబాద్ నగరంలోని ఎల్ఐసి చౌరస్తా , దేవి రోడ్ చౌరస్తా, పులంగ్ చౌరస్తా, ఆర్ఆర్ చౌరస్తా, పెద్ద బజార్, నెహ్రూ పార్క్ హైమది బజార్, బోధన్ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆర్టీసి బస్టాండ్ల ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఆటో డ్రైవర్ల వాహనాలకు సంబందించిన పేపర్స్ చెక్ చేసారు.ఎలాంటి పని లేకుండా రాత్రి సమయంలో తిరిగే యువతకు కౌన్సిలింగ్ నివాహించారు.ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ యందు మరియు పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అక్కడ గల అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగినది

# బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 మందికి జైలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 బోధన్ లో మద్యం తాగి వాహనం నడిపిన శక్కర్ నగర్ కు చెందిన యాసిన్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరచగా ఒక రోజు జైలు శిక్ష విధించారు. అలాగే పట్టణంలోని ఆజాం గంజ్ లో రెండు కుటుంబాల మధ్య డబ్బుల విషయంలో గొడవ పడి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తున్న ఆ కుటుంబ సభ్యుల్లోని 4 గురు మహిళలు, 3 గురు పురుషులకు కూడా మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారికి కూడా 1 రోజు జైలుశిక్ష విధించినట్టు ఎస్ హెచ్ ఓ తెలిపారు.



# హైస్కూల్ విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేత


**- హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో.**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 19.కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ..... హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో 35 మంది విద్యార్థులకు 45 రోజులు శిక్షణ ఇస్తూ సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందన్నారు. హెూఫ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారికి పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాదెండ్ల శ్రీనివాస్ హార్టికల్చర్ ఉపాధ్యాయురాలు పార్వతి విశ్రాంతి ఉపాధ్యాయుడు రమేష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో హెూంగార్డు ఆత్మ హత్య...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19ఆర్థిక ఇబ్బందులతో హెూంగార్డు ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో ఏడపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే..ఏడపల్లి .మండలంలోని తనకాలాన్ నా కు చెందిన శ్రీనివాస్.పోలీస్ హెూంగార్డు గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ మేరకు గత కొంత కాలంగా అప్పులు ఎక్కువ కావడంతో గ్రామ శివారులోని నీటి కాలువలో పడి ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు.



# సీఎం ఎమ్మెల్యే మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 19: తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదం పొందినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కోటగిరి పోతంగల్ మండలంలోని చౌరస్తా బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర సీఎం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. బస్టాండ్ వద్ద టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నం శ్రీకాంత్ దావులయ్య ఆర్టీసీ సాయిలు విజయ్ కన్నం సాయిలు దినేష్ యదవరావు, సాయిలు మాదిగ ఉద్యోగస్తుల అద్యక్షుడు నాగయ్య, నక్కేవర్ సాయిలు, హౌసజి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నిరవధిక దీక్షలు విరమణ

తెలంగాణ పత్రిక మార్చ్ 19. పోతంగల్ మండలల్లో మార్చ్ నెల 9 నుండి నేటి వరకు దీక్షలు 11వ రోజుల వరకు కొనసాగాయి. రిలే నిరవధిక నిరసన దీక్షలను మాదిగ ఉద్యోగస్తుల మండల అధ్యక్షులు నాగయ్య విరమింప చేశారు.తెలంగాణ అసెంబ్లీ శాసన సభ ఎస్సీ వర్గీకరణ మాదిగలకు తొమ్మిది శాతం చట్టం ఆమోదం చేయడం పై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం పోతంగల్ మండల అధ్యక్షులు ఎర్రోళ్ల యాదవ్ ఉపాధ్యక్షులు కర్రెల సాయిలు నక్కెవర్ సాయిలు అధ్యక్షులు సంగయ్య సురేష్ హంగర్ గా విట్టల్ మస్నాజీ బాలయ్య నరసింహులు కోటగిరి మండల అధ్యక్షులు



హస్కుల శ్రీకాంత్ విలేజ్ అధ్యక్షుడు జెండా దినేష్ హాసాజి రాజు గొంటి నవీన్ అస్కుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.....

# కొత్తగా ఇల్లు కట్టేవారికి షాక్.. భారీగా పెరిగిన ధరలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19రానున్న రోజుల్లో సిమెంట్ ధరలుభారీగా పెరిగే అవకాశం ఉంది. కొన్ని రాష్ట్రాలు ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా సిమెంట్ పై కొత్తగా మినరల్ టాక్స్ విధించే పనిలో ఉన్నాయి.సామాన్యులకు కొత్త ఇల్లు నిర్మించుకుంటున్న వాళ్లకి ఇది చేదు వార్తా అని చెప్పొచ్చు. త్వరలో సిమెంట్ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా కొన్ని రాష్ట్రాలు సిమెంట్ పై మినరల్ టాక్స్ విధించేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీని ఫలితంగా నిర్మాణ ఖర్చులు పెరగబోతున్నాయి. హౌసింగ్ మార్కెట్ ను కూడా పెరుగుతున్న సిమెంట్ ధరలు ప్రభావితం చేయవచ్చు. 2024వ సంవత్సరం జూలై నెలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రాలురాయల్టీ లతో పాటు ఖనిజ హక్కులు మరియు ఖనిజాలను కలిగి ఉన్న భూములు పై పనులు విధించడానికి అనుమతి ఇచ్చింది.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త ఖనిజ పనులను ప్రవేశ పెడుతున్నాయి. ఇటీవల తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సిమెంటు ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే కీలకమైన పదార్థం సున్నపురాయిపై 160 రూపాయలు టన్నుకు టాక్స్ విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. ఎక్కువ ఆదాయాన్ని ఖనిజ వనరుల నుంచి సంపాదించడానికి రాష్ట్రాలు చేసే ప్రయత్నాల్లో భాగంగా కొత్త టాక్స్ రూల్స్ ను తీసుకొస్తున్నాయి. ఈ క్రమంలో సిమెంట్ కంపెనీలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉంది.త్వరలో కొన్ని కంపెనీలు సిమెంట్ ధరలను కూడా



పెంచబోతున్నాయి. సిమెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు మరియు హౌసింగ్ కన్స్ట్రక్షన్ కి ముఖ్యమైన అవసరం అన్న సంగతి తెలిసిందే. ఒకవేళ దీని ధరలు పెరిగితే నిర్మాణ ఖర్చులు కూడా పెరుగుతాయి. ఇప్పటికే సిమెంటు పరిశ్రమపై హై ఫ్యూయల్ మరియు ట్రాన్స్పోర్టేషన్ కాస్ట్ తో ఇబ్బంది పడుతుంది. ప్రస్తుతం ఈ వార్త కూడా సిమెంట్ పరిశ్రమకు సవాలుగా మారనుంది. తమిళనాడు రాష్ట్రంలో బ్యాగ్ ఎనిమిది నుంచి పది రూపాయల వరకు సిమెంట్ ధరలు పెరిగే అవకాశం ఉంది. మార్కెట్లో పోటీ కారణంగా గత కొన్ని సంవత్సరాల నుంచి రాష్ట్రంలో సిమెంట్ ధరలు తక్కువగానే ఉన్నాయి. ఈ క్రమంలో కంపెనీలు అదనపు ఖర్చులను భరించడం కష్టమని చెప్పొచ్చు.

# బాగా ఎండిన పసుపును మార్కెట్ కు దశల.వారీగా తేవాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 బాగా ఏండిన పసుపును మార్కెట్ కి దశల వారీగా ధరలకు అనుగుణంగా తేవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు.మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటి నిజామాబాద్ మార్కెట్ యార్డును జిల్లా అధనపు కలెక్టర్ కిరణ్ కుమార్, మార్కెటింగ్ శాఖ అధనపు సంచాలకులు పి.రవి కుమార్, మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకులు ఇ. మల్లేషం సందర్శించి వివిధ గ్రామాల రైతులతో పసుపు ధరలపై మాట్లాడడము జరిగినది. రైతులకు లాభదాయక ధర పొందడానికి బాగా ఎండిన, శుభ్రంచేసిన పసుపునే మార్కెట్ యార్డునకు తీసుకరాగలరని సూచించినారు. అలాగే మార్కెట్ యార్డునకు తాము పండించిన పసుపును ఒకేసారి మార్కెట్ యార్డునకు తీసుకరాకుండా ధరలను గమనించుకుంటూ. దశలవారిగా తీసుకరావలసినదిగా కోరడము జరిగినది. ముప్ప గంగారెడ్డి చైర్మెన్ అధ్వర్యములో మార్కెట్



యార్డులోని కార్యకలాపములపై సమీక్షించడము జరిగినది. ఇట్టి సందర్శనలో జిల్లా మార్కెటింగ్ అధికారి గంగుబాయి మరియు గ్రేడ్-2 కార్యదర్శి డి. శ్రీధర్, మార్కెట్ సిబ్బంది పాల్గొనడము జరిగినది.

# నగరంలోని బోధన్ రోడ్డుపై బైకును ఢీ కొట్టిన కారు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19నగరంలో మంగళవారం రాత్రి బోధన్ రోడ్డు మరహబ హెూటల్ నందు ఈ ప్రమాదం చోటుచేసుకుంది షిఫ్ట్ కార్ బైక్ కు ఢీకొనడం తో బైకుపై ఉన్న వారికి స్వల్పగా గాయాలయ్యాయి. కార్ డ్రైవరు కార్ లాక్ చేసి పారిపోయాడు.గాయపడిన వారికి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు తక్షణంగా ఒకటవ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు..




# ఎస్సీ వర్గీకరణ బిల్లుతో 30 ఏళ్ల కల సహకారం

**- నాయకుల చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం**

ఎల్లారెడ్డి, మార్చ్19(తెలంగాణ పత్రిక)తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు సదాశివ నగర్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు భాగయ్య మాట్లాడుతూ....దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించిందని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోందని తెలిపారు.దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగి ఎంతో మంది ప్రాణాలు అర్పించారని కొనియాడారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మద్దతు ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ



అధ్యక్షుడు సంగారెడ్డి,ఏఎంసీ చైర్మన్ సంగ్యానాయక్,సిడిసి చైర్మన్ ఈర్షద్,విండో అధ్యక్షులు సదాశివారెడ్డి,గంగాధర్,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కవీన్,మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అన్వేష్ గౌడ్,నాయకులు భూంరెడ్డి,లింగారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,రాజయ్య,శ్రీనివాస్,రాజేందర్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన నలుగురు వ్యక్తులకు జైలు శిక్షా మరియు 9 మందికి జరిమానా: పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధీ లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 13 మందికి ట్రాఫిక్ ఏ.సి.పి టి.నారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందర హాజరుపరచగా 9 మందికి 13500 రూపాయలు జరిమానా విధించారు.దుర్గయ్య తండ్రి హనుమంతు నివాసం బాసర అను వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష ఏ.రాజేశ్వర్ తండ్రి లింగమయ్య నివాసము గాయత్రి నగర్. టి వెంకటేష్ తండ్రి ఏడుకొండలు నివాసము ఆర్య నగర్బీ.చంటి తండ్రి పేరు ఏడుకొండలు నివాసము త్రిపురాంతకం అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ని కలిసిన అదనపు డిసిపి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్.ని మర్యాదపూర్వకముగా స్పెషల్ బ్రాంచ్ ఏసిపి కి అదనపు డిసిపి గా పదోన్నతి వచ్చిన సందర్భంగా ఎస్. శ్రీనివాస్ రావు పుష్పగుచ్చాని అందజేశారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి ని స్వాగతిస్తూ అభినందించారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ని కలిసిన నిజామాబాదు ట్రైయినీ కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్.ని మర్యాదపూర్వకముగా నిజామాబాదు ట్రైయినీ కలెక్టర్ స%శీ%కేత్ కుమార్ పుష్పగుచ్చాని అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాదు ట్రైయినీ కలెక్టర్ ని స్వాగతిస్తూ అభినందించారు.

## తెలంగాణ బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యమైంది



**- తెలంగాణప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

కామారెడ్డి, మార్చి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉంది అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అన్నారు. మెట్రో ఉదయం జిల్లా ప్రతినిధి తాను ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు అయినా ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశా నన్నారు. మైనార్టీ శాఖ 3591 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 40232 కోట్లు, ఎస్టి సంక్షేమానికి 17169 కోట్లు, బీసీ సంక్షేమానికి 11405 కోట్లు మూడు లక్షల 965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ అనుబంధ రంగానికి పెద్దపీట వేస్తూ 24439 కోర్టు సంక్షేమానికి 2862 కోట్లు, వైద్య ఆరోగ్యశాఖ కు12393 కోట్లు, విద్య రంగానికి 28108 కోట్లు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దేశాలతో జాబ్ కాలెండర్ విడుదల చేస్తా మన్నారు జై సాయిరంగానికి నీటిని అందించడానికి నీతి ప్రార్ధన 27373 కోట్లు కేటాయించి రైతు పక్షపాతిగా ప్రభుత్వం నిరూపించుకుందన్నారు అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశామన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుర్తిస్తాయి ఆర్థిక బడ్జెట్లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు వారిని కోటీశ్వ రూలను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మహిళల అభివృద్ధి కోసం మహిళా శక్తి పథకం ఇట్లు అధికంగా నీళ్లు కేటాయించారని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన పార్టీ ఆరు గ్యారెంటీ హామీలను దాదాపుగా పూర్తి చేసుకున్నామని అన్నారు రైతు భరోసా పథకానికి 18 వేల కోట్లతో కలిపి వ్యవసాయ శాఖ అత్యధికంగా 43 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించామన్నారు. అన్ని రంగాల ప్రజలకు తన ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు.

## పునర్విభజన రహస్యం?

ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నట్టు నియోజక వర్గాల తగ్గింపు అనేది ఊహాజనితమైన ప్రశ్న కాదు. పినరయి విజయన్ దీనిపై స్పష్టమైన ప్రకటనే చేశారు. గతంలో చాలా సార్లు చెప్పుకున్నట్టు జాతీయ విధానంలో భాగంగా జనాభా తగ్గింపు కృషిలో జయప్రదమైన దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గించడం కన్నా పొరబాటుండదు. అదే సమయంలో బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు జనాభా విపరీతంగా పెరుగుతున్నా అదుపు చేయనందుకు సత్కరించినట్టు సీట్లు పెంచడమూ తప్పే అవుతుంది. చంద్రబాబు, స్టాలిన్ కూడా ఏ అధ్యయనం లేకుండా చెబుతున్నట్టు జనాభా పెంచేయమని పిలుపివ్వడమూ కాదు. కేంద్ర విధానం రాజ్యాంగబద్ధంగా శాస్త్రీయంగా వుండాలని పినరయి తన ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రతి రాష్ట్రానికీ ఇప్పుడున్న సీట్ల శాతం తగ్గకూడదు. జనాభా తగ్గించినందుకు సీట్ల తగ్గింపు శిక్ష

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ

**- సెయింట్ జేవియర్'స్ హై స్కూల్ ఫౌండర్ అండ్ కరస్పాండెంట్ పాకాల నరసింహారావు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19మంగళవారం సాయంత్రం నగరంలోని వర్ని రోడ్ ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా గల సెయింట్ జేవియర్'స్ హై స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు గుజరాతి భవన్లో ఫేర్వెల్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మన్ పాకాల నరసింహారావు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులచే ఫోల్డర్ కం ఫైల్ విత్ టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ ఫోటో అటాచ్డ్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పాకాల నరసింహారావు మాట్లాడుతూ యూకేజీ ఎల్కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు గత 13 ఏళ్లుగా మా శిక్షణలో మా పిల్లలుగా మంచి పిల్లలుగా క్రమశిక్షణతో ఎదిగారని అందుకు హ్యాట్సాఫ్ అని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు 21 వ తారీకు నుంచి మొదలవుతున్నందున అందరూ విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా ఎలాంటి భయం లేకుండా క్రమశిక్షణతో ఆలోచించి ఎగ్జామ్స్ రాయాలని ఎలాంటి తడబాటుకు ఆస్కారం ఇవ్వవద్దని ఒకటికి రెండుసార్లు రాసిన తర్వాత పేపర్లో అన్ని క్వశ్చన్స్ కి ఆన్సర్ రాశామా లేదా చెక్ చేసుకోవాలని ముందుగా మీ హాల్ టికెట్ నంబరు, సెంటర్ నెంబర్ కరెక్ట్ రాశారా లేదా కూడా చెక్ చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎలాంటి దిద్దుబాటు రైటింగ్ లకు ఆస్కారం ఇవ్వకూడదని అన్నారు. మా విద్యార్థులందరూ మంచి స్కాలర్స్ కావాలన్నదే మా యొక్క డిజైర్ అన్నారు. పదవ తరగతి తర్వాత మీరంతాఫ్రీబర్డ్స్ "ఎలాంటి టీచర్ల ఒత్తిడిలు ఉండవు నీ సొంత తెలివిపైనే ఆధారపడి నీ జీవితం ఉంటుందని ప్రిన్సిపాల్ లతాగౌడ్తెలిపారు. మీ ప్రతి హాల్ టికెట్లు అన్నీ బాసర అమ్మవారిపాదాలమందు ఉంచి పూజ చేయించి తీసుకు రావడంజరిగిందన్నారు. మీ తెలివితో పాటు సరస్వతి దేవి కటాక్షంకూడా అవసరమే అని తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవితంలోఉ






న్నత గోల్ నిర్ణయించుకొని ఆ గోల్ సాధించే దిశగాప్రయత్నాలు చేయాలని ప్రయత్నాలు చేయనిదే ఏ గోల్సాధించలేమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐఏఎస్ ఆఫీసర్స్,ఐపీఎస్ ఆఫీసర్స్, స్కాలర్స్, సైంటిస్ట్స్, ఇండస్ట్రియలిస్ట్స్,డాక్టర్స్ సర్జన్స్ జాబ్ క్రియేటర్స్ కావాలన్నదే మా కోరికమరియు మా ఆశీర్వాదములు అని చైర్మన్ తెలిపారు. ఇకనుంచి పైచదువులలో మీరు ఎంత అల్లరి చేసినా ఎవరు బెదిరించేవారు ఉండరు క్లాసులకు పోయినా పోకున్నా ఎవరు అడుగరుఅదంతా మీ విజ్ఞత నీ సంస్కారం పైనే ఆధారపడిఉంటుందన్నారు. మంచిని స్వీకరించాలి చెడునుత్యాజించాలి అనే నానుడిని ఎన్నటికీ మరువద్దని తెలిపారు.కాలేజీ ఫ్రెండ్స్ లలో మంచి వారు ఉంటారు చెడగొట్టే వారుఉంటారు మంచిని స్వీకరించడమే మన గోల్ లో మొదటిలక్షణం అని అన్నారు. గత 13 సంవత్సరాలుగా మా విద్యార్థులు గానే కాకుండా మా సొంత పిల్లలుగా మిమ్మల్ని పెంచామని అల్లరి చేస్తే దండించామని చెడు మార్గాన పోతే బెదిరించి మంచి మార్గాన నడిపించామని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కన్నీటి పర్యంతరమయ్యారు . ప్రతి టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థుల యొక్క వారి పెర్ఫార్మెన్స్ గుర్తు చేసుకుంటూ వారికి స్టేజ్ ముందటకు పిలిచి అందరి ముందు మెచ్చుకున్నారు ఆశీర్వదించారు. చిలిపి, డాన్సులు మిమిక్రీలు కాంపిటీషన్ ఎగ్జామ్స్ స్పోర్ట్స్ ఇవన్నీ చదువులో ఒక భాగమే అన్నారు. మీ యొక్క ఫ్యాషన్ ను ఇకపై కూడా అటు గోల్ సాధిస్తూ ఇంప్రూవ్ చేసుకోవాలని సూచించారు.అనంతరం అందరూ 21 తారీకు నుంచి రాయబోయే పరీక్షలలో శ్రద్ధగా క్వశ్చన్ పేపర్ ను ఒకటికి రెండుసార్లు చదివి క్వశ్చన్ నంబర్స్ రాసుకొని జాబులు రాయాలని ఎలాంటి ఓవర్ రైటింగ్ కు అవకాశం ఇవ్వవద్దని దానితో మార్కులు మైనస్ అవుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు గంటపాటు సాంస్కృతిక డాన్సులు నిర్వహించి ఆనంద డోలికలలో తేలిపోయారు జీవితంలో వారు సెటిల్ అయ్యేంతవరకు ఈ సెలబ్రేషన్ మర్చిపోరు అని చైర్మన్ పాకాల నరసింహారావు తెలిపారు. తదుపరి అందరూ డిన్నర్ చేసి, తేనేటి విందు స్వీకరించి ఒకరికి ఒకరు హ్యాపీగా నవ్వుతూ బాయ్ బాయ్ చెప్తూ డిస్పర్స్ అయ్యారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పాకాల నరసింహారావు ప్రిన్సిపల్ లతా గౌడ్ మల్లికార్జున గౌడ్, ప్రతి సబ్జెక్టు టీచర్స్ హెల్పర్స్ అటెండర్స్ ఆయాలు అందరూ పాల్గొన్నారు. ఎదగాలని చివరగా చైర్మన్ పిలుపునిచ్చారు.

# బట్టి బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచింది

**- అర్బన్ ఎమ్మెల్యే**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి సంబందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఉద్దేశించి నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతు..తెలంగాణ సబ్బండా వర్గాలను మోసం చేసే విదంగా అన్ని వర్గాల ప్రజల ఆశలను నిరాశలుగా మర్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసారు తప్పితే వాటి అభివృద్ధికి గత బడ్జెట్ లో కానీ ప్రస్తుత బడ్జెట్ లో కానీ చిల్లి గవ్వ కూడా కేటాయింపులు జరగలేదన్నారు.తెలంగాణ స్వరాష్ట్రము కోసం అసువులు బసిన అమరుల కుటుంబాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని మండిపడ్డారు అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉద్యోగం, ఇళ్ళ ఊసే బడ్జెట్ లో లేదని అన్నారు.ఐటీ అభివృద్ధికి కేవలం 774 కోట్లు, కానీ మైనార్టీల సంక్షేమానికి 3,591 కోట్లు! అభివృద్ధికి బదులుగా మతపరమైన మోజుకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తూ యువత భవిష్యత్తుతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు.బీసీ సంక్షేమానికి లక్ష కోట్లు అన్ని ఎన్నికల ప్రచారం లో ఉదరకొట్టిన కాంగ్రెస్ గత బడ్జెట్ లో 9200 కోట్ల కేటాయించి ఈ బడ్జెట్ లో కేవలం 11 ,400 కోట్లు మాత్రమే కేటాయించారు-బీసీ అభివృద్ధికి తక్కువ నిధులు కేటాయింపు అంటే వారిని అణగదొక్కే ప్రయత్నమే అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం అదనంగా సౌకర్యాలు కల్పిస్తున్నాం అని బడ్జెట్ లో గొప్పలు పలికారు వాస్తవం ఏమిటంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయం లో దాదాపు 900 మంది విద్యార్థులు నాసిరకం భోజనం తిని అస్వస్థతకు గురి అయ్యారని మండిపడ్డారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం అని బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా పచ్చి



అబద్దాలు చెప్పారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంత మంది రైతు కూలీలకు 12 వేలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.మహిళలకు 2500,తులం బంగారం, నిరుద్యోగులకు 4 వేల భృతి సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాల ఊసే లేదన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి కి,మంత్రి మండలికి ధన్యవాదాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీ లో బీసీ కులగనన బిల్లును ఆమోదం తెలిపి బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచిన సందర్భంగా కాంగ్రెస్ భవన్ వద్ద జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్ర మార్క కి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన సందర్భంలో బీసీ కుల గణన చేసి బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగనాన నిర్వహించి బీసీ లకు రిజర్వేషన్ పెంచ్చినందుకు రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో నే బీసీ లకు న్యాయం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల పక్షపాతి అని అన్నారుఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కూలగణన చేసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ కూలగనన చేపట్టి నిన్న అసెంబ్లీ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,పొన్నం ప్రభాకర్ కి,రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నము.దేశంలో కూడా బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని ప్రధాని మోదీ ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.ఆకుల లలిత మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రకారం సిట్లు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా



సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఫిషెర్మాన్ చైర్మన్ శ్రీనివాస్, డీసీసీ డెలిగేట్ ప్రమోద్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, బింగి మధు సుధాన్,మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,గాజుల సుజాత,అపర్ణ,నరేందర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చింటూ, ఆడే ప్రవీణ్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం ఉంటే అద్భుతాలు సాధిస్తారు..

**- కామారెడ్డిజిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వాన్**

కామారెడ్డి, మార్చి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)దివ్యాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఉంటే జీవితంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా మరియు భారతీయ దివ్యాంగుల పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగ విద్యార్థుల కు ఉపకరణాలు పంపిణీ శిబిరాన్ని బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దివ్యాంగు లను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 2014 లో ఒక దివ్యంగా విద్యార్థి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాపర్ గా నిల్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.




జిల్లాలో గుర్తించబడిన 207 మంది దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. భవిత కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి సహిత విద్య కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, అలీమ్ కో ప్రతినిధులు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగ వేందర్,కృష్ణ చైతన్య, వేణుగోపాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పతి , ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ సహిత విద్య రిసోర్స్ పర్శన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రజలను పూర్తిగా విస్మరించిన బడ్జెట్..బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి కొరకు ఒక్కరూపాయి కూడా కేటాయించకుండా ఇందూరు జిల్లా ప్రజలను బడ్జెట్ లో మరొకసారి మొండి చేయి చూయించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ద్వజమెత్తారు. ఇన్నేళ్లుగా పెండింగ్లో ఉన్న జక్రన్ పల్లి ఎయిర్పోర్ట్ నిర్మాణం గురించి కూడా ఈ బడ్జెట్లో ఎలాంటి ప్రకటన లేకపోవడం సిగ్గుచేటనీ ఎద్దేవ చేశారు.తెలంగాణ యూనివర్సిటీ రోజురోజుకు అనేక సమస్యల అభివృద్ధి కోసం నిరాశ



కలిగించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపు చక్కెర కర్మాగారాలను తెరిపిస్తామని ఎన్నికల సందర్భంగా హామీనిచ్చారు, బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదనీ తెలిపారు.బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల గురించి ప్రస్తావనే లేకపోవడం గల్ఫ్ కార్మికులను మోసం చేసినట్లేనని దుయ్యబట్టారు. ఎన్నికలో ప్రజలను మభ్యపెట్టి కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నమ్మించి మర్శొకసారి మోసం చేశారని మండిపడ్డారు.

# రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి,సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకువెళ్లే విధంగా వుంది

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-19 రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ సంక్షేమాన్ని అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకువెళ్లే విధంగా ఉంది. ఒకపక్క రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళుతూ ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఐటీ,వ్యవసాయ రంగం కోసం అత్యధిక నిధులు కేటాయించడం హర్షం వ్యక్తం చేస్తున్నాను. అదేవిధంగా సంక్షేమం విషయంలో రైతు భరోసా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడం, స్కిల్



యూనివర్సిటీ ద్వారా యువకులకు వృత్తి నైపుణ్యం అందించి స్వయం ఉపాధి కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఒరవడి సృష్టించింది. అభివృద్ధి సంక్షేమం సమనంగా ముందుకు తీసుకువెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. గతంలో 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ విస్మరించిన అంశాలన్నింటికీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించింది. అన్ని వర్గాలు ఆదరించే విధంగా ఎస్సీ సంక్షేమానికి 40 వేల కోట్ల రూపాయలు, ఎస్టి సంక్షేమానికి 17వేల కోట్ల రూపాయలు, మైనార్టీ సంక్షేమానికి 3500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భట్టి విక్రమార్క అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. కచ్చితంగా తెలంగాణ బడ్జెట్ దేశంలోని నంబర్ వన్ నిలుస్తుంది.అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక స్వరపరకు నివేదిక లు సమర్పించాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**


కామారెడ్డి , మార్చి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాకు జాయింట్ సర్వే నిర్వహించి నివేదికలు సమర్పించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రెవిన్యూ, మైనింగ్, భూగర్భ జల శాఖ, నీటిపారుదల శాఖల అధికారులతో జిల్లా స్థాయి సాండ్ (ఇసుక) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు కావలసిన ఇసుక నిమిత్తం జాయింట్ సర్వే నిర్వహించాలని రెవిన్యూ, మైనింగ్, భూగర్భ జల శాఖ, నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. మంజీరా నదిపై జరిగే అక్రమ ఇసుక రవాణా అరికట్టడం కోసం చెక్ పాయింట్ల ఏర్పాటు చేయాలని రెవిన్యూ, పోలీసు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా లను అరికట్టేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని



తెలిపారు. తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ పాయింట్ ల వద్ద సీసీ టివి లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, ఆర్డీఓ లు ప్రభాకర్, వీణ, మైనింగ్ సహాయ సంచాలకులు పి.నగేష్, ఇరిగేషన్, తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బనపల్లి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

తెలంగాణ పత్రిక మార్చ్ 19 దండేపల్లి దండేపల్లి మండలంలోని రెబ్బనపల్లి గ్రామంలో హై స్కూల్ పాఠశాలకు పోయే దారిలో పూర్తిగా రోడ్డుపైకి వచ్చి ఉన్న విద్యుత్ స్తంభం నిత్యం ఎప్పుడు నడిచే ప్రజలు స్కూల్ పిల్లలు నడిచి వెళుతుంటారు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగును అని ప్రజలు భయాందోళన కు గురవుతున్నారు విద్యుత్ శాఖ అధికారులు ఏమాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యుత్ స్తంభం మార్గమధ్యలో ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున స్థానికులు జనం అటువైపు పోవాలంటే భయాందోళన గురవుతున్నారు విద్యుత్ శాఖ అధికారులు వెంటనే



స్పందించి వంకరగా ఉన్న స్తంభం తీసివేసి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని అక్కడ ప్రజలు వాపోతున్నారు,

# జిల్లా కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 19:- పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) లో మున్సిపల్ అధికారులు బుధవారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రజలకు కలెక్టర్ మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో బస్టాండ్, ప్రధాన కూడళ్ళు, మార్కెట్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలంతా చలివేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎండలు విపరీతంగా ఉన్నాయని, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ తహసిల్దార్ రాజు, మున్సిపల్ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలోని రైతులుమామిడి తోటల ను సంరక్షించుకోవాలి

**- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి నీ**

కామారెడ్డి, మార్చి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధివేసవిలో ఎండ తీవ్రత నుండి మామిడి పూత, కాతను రక్షించుకొనుటకు చేయవలసిన పనుల ను జిల్లా పట్టు ఉద్యానవన శాఖ అధికారిని వివరించారు.ప్రతి మొక్కకు 6 నుండి 8 డ్రిప్పర్లతో



రోజుకు 3 గంటలు బిందు నీటిపారుదల ఇవ్వాలి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున. నేలలో తేమ సమతుల్యతను కాపాడుకోవడానికి ఉదయం 1.50 గంటలు మరియు సాయంత్రం 1.5 గంటలు నీటిపారుదల ఇవ్వాలి. డ్రిప్పర్లను చెట్టు కాండం నుండి 1.5 మీటర్ల దూరంలో ఉంచాలి. డ్రిప్పర్ యొక్క స్థానాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. పండ్ల పెరుగుదలను వేగవంతం చేయడానికి 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న చెట్లకు 500 గ్రాముల యూరియా మరియు 500 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయండి. త్రిప్స్ గమనించినట్లయితే లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ. చల్లండి. మామిడి తోటకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నీటిపారుదల ఇవ్వడం వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడానికి కీలకం. ఇది అత్యంత వాతావరణ ఉపశమన వ్యూహం. సాధారణంగా మామిడి తోట వ్యాపారులు తక్కువ నీటిపారుదల లేదా ప్రత్యామ్నాయ రోజులలో ఇస్తే ఒత్తిడి వల్లపండ్లు రాలి పోతాయని ఆమె వివరించారు.

# ప్రజలను దగా చేసే బడ్జెట్..

**- ఆరు గ్యారెంటీలకు నిధులు కేటాయించలేదు..**
**- పేద ప్రజల కష్టాలను తీర్చేలా లేని బడ్జెట్ ను పెట్టారు..**
**- మహిళలకు, వృద్ధులకు ఇచ్చిన హామీలపైన ప్రస్తావన లేదు..**
**- తులం బంగారం ప్రస్తావన లేదు..? ఎప్పుడు ఇస్తారు..? ఎలా ఇస్తారు..**
**- ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్, చెప్పుకునేది కాంగ్రెస్..**
**- కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం..**
**- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి..**




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 19, (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్ పేద ప్రజల కష్టాలను తీర్చేదిగా లేదన్నారు. కేవలం ఢిల్లీకి మూటలు పంపేలా ఉందని మండిపడ్డారు. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పోతుందన్నారు. పరిపాలన చేతకాని ప్రభుత్వమని విమర్శించారు. రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ లో ఆరు గ్యారంటీలు గోవిందా అని, హామీలకు పాతర వేశారని చెప్పారు. మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో ప్రస్తావించలేకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. తుల బంగారంకు దిక్కు, దివానా లేదన్నారు. స్కూటీలు ఇస్తామని చెప్పారని, బడ్జెట్లో కేటాయించకుండా ఎలా ఇస్తారని నిలదీశారు. చేనేత కార్మికులకు 300 కోట్లు కేటాయిస్తూ అన్యాయం చేశారని చెప్పారు. ఆటో కార్మికులను ఆదుకుంటామని ప్రకటనలు చేసిన సర్కార్, బడ్జెట్ లో దాని గురించి ప్రస్తావనే లేదన్నారు. యాదవులకు ఇచ్చిన హామీలకు నిధులను కేటాయించకపోవడం కరెక్ట్ కాదన్నారు. దళితులను మరోసారి దగా చేశారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి గురించి ఒక్క మాట లేదని చెప్పారు. ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్ అయితే కేవలం అపాయింట్ లెటర్లు ఇచ్చింది కాంగ్రెస్ అని, కానీ తామే ఇచ్చినట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా భరోసా గురించి ప్రస్తావించలేదని మండిపడ్డారు. గురుకుల పాఠశాలలో పిల్లలు చనిపోతే పట్టించుకోలేదని, అలాంటి ప్రభుత్వం రాష్ట్రంలో ఉ ండటం దురదృష్టకరమని చెప్పారు. ట్రిలియన్ డాలర్ లో ఎన్ని సున్నాలు ఉంటాయో తెలియని నేతలు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని, వారి పాలనలో ట్రిలియన్ డాలర్లకు తీసుకువెళ్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల కష్టాలను తీర్చేది కాదని అన్నారు. కేసీఆర్ పాలనలోనే స్వర్ణయుగం సాగిందని, ప్రజల సమస్యలను తీర్చడంతో పాటు సరైన సంక్షేమాన్ని అందించారని రవీందర్ యాదవ్ కొనియాడారు.

# వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

**-వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్**

ఇబ్రహీంపట్నం మార్చ్ 19 (తెలంగాణ పత్రిక):-వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు.2025-06 సంవత్సర బడ్జెట్ లో వడ్డెర వృత్తిదారుల సంక్షేమానికి రూ: 56 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు.వడ్డెర వృత్తిదారులకు క్వారీ



లపై,గుట్టలపై పూర్తి హక్కులు ప్రభుత్వం విస్మరించిందని అన్నారు.ప్రమాదలలో అనేక మంది వడ్డెర వృత్తిదారులు కాళు ,,చేతులు విరిగి వికలాంగులుగా జీవితం గడుపుతున్నారని అన్నారు.సుమారుగా 8 లక్షల కుటుంబాలు వడ్డెర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి జీవనాధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నారు.కావున సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రూ:1000కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.ఇప్పటికే రాష్ట్రంలో 4000 వడ్డెర సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు.వడ్డెర వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ వడ్డెర వృత్తి దారుల సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరారు.మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ యాంత్రాల కోరకు ప్రభుత్వం రూ:10లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని అన్నారు.వృత్తి పనిలో వృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం..

తెలంగాణ పత్రిక మార్చి 19 దండేపల్లి దండేపల్లి మండలం వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది.తమతో ఐదేళ్లు ఆడి పాడిన విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. తమతో గడిపిన మధుర క్షణాలు గుర్తు చేసుకుంటూ ఉద్విగ్యానికి లోనయ్యారు అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు,,



# మెరిట్ స్కాలర్షిప్ అందజేత...

మందమర్రి టౌన్ మార్చి 19 (తెలంగాణ పత్రిక )మందమర్రి ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు జిఎం,దేవేందర్ మెరిట్ స్కాలర్షిప్ అందజేశారు,జిఎం మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ మెరిట్ స్కాలర్షిప్ లు అందచేస్తున్నారు తమ పిల్లలను ఉ న్నత చదువులలో ప్రోత్సహించినందుకు విద్యార్థుల



తల్లిదండ్రులును,జి యం అభినందించారు యూనియన్ నాయకులు,అధికారులు కార్మికులు,తదితరులు పాల్గొన్నారు

## విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రాణించటానికి 42 శాతం రిజర్వేషన్ ఎంతో మేలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 19:- తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం రూపొందించిన బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం లభించడంతో బీసీల కల సాకారమవుతుందని భైంసా ఆరె మరాఠా సంఘం గౌరవ అధ్యక్షులు జాధవ్ పుండలిక్ రావు పాటిల్ అన్నారు, బిల్లుకు వివిధ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు పలకడం వారికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ బిల్లుతో బీసీలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. ఈ బిల్లుతో వెనుకబడిన తరగతుల వారు విద్యా ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రాణించటానికి ఆస్కారం లభిస్తుందని అన్నారు. అంది వచ్చిన అవకాశాన్ని వినియోగం చేసుకొని బీసీలు ముందడుగు వేయాలని ఆయన కోరారు.

## బీజేవైఎం నాయకుడు ఆశీష్ ను పరామర్శించిన లోకేశ్వరం మండల యువకులు...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చి 19( తెలంగాణ పత్రిక): ఇటీవల నిజామాబాద్ నుంచి ప్రయాగ్ రాజ్ యాత్రకు వెళ్లిన బీజేవైఎం నాయకుడు ఐటీ సెల్ మరియు నిజామాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆశిష్ కుంభమేళా దర్శన సమయంలో భక్తుల తాకిడికి తొక్కిసలాట జరగటంతో ప్రమాదంలో తన కాలుకు గాయం కావటతో చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మంగళవారం లోకేశ్వరం మండలం బిజెపి మాజీ సోషల్ మీడియా కో- కన్వీనర్ కొబ్బి సూర్య మండల యువకులతో కలిసి నిజామాబాదులోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆయనతోపాటు మండల యువకులు డేవిడ్, ప్రేమ్, బన్నీ, జగన్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం...





**- ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం**
**- భైంసాలో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు**

నిర్మల్ జిల్లా భైంసా(లోకేశ్వరం)మార్చ్ 19 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు మంగళవారం అసెంబ్లీలో అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలపగా శాసనసభలో బిల్లు ఆమోదం పొందడంతో ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో భైంసాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ముందుగా పార్టీ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 30 ఏళ్ల కళను సాకారం చేయటంతో నిమ్న వర్గాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి నిరూపితమైందన్నారు. వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతు తెలపడంలో ముఖ్యమంత్రి అవలంబించిన తీరు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తానూర్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, రాంచంద్ర రెడ్డి, షాహిద్ శ్రీనివాస్, ఓం ప్రకాష్ లడ్డా, సాహెబ్ రావు, శరత్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధికి కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**- గత వానాకాలం వరదల వల్ల నష్టపోయిన మౌలిక సదుపాయాలకు మరమ్మత్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి**





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 19:- బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైనా నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. మున్సిపాలిటీల వారిగా కేటాయించిన నిధులు, చేపట్టిన పనులు, ఖర్చు చేసిన నిధులు, అందుబాటులో ఉన్న నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత వానాకాలం వరదల వల్ల నష్టపోయిన మౌలిక సదుపాయాలకు మరమ్మత్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, తదితర భవంతుల విద్యుత్ బిల్లులు సమయానికి చెల్లించాలన్నారు. అధికారులంతా ఆదాయ సృష్టిపై దృష్టి సాధించాలన్నారు. మున్సిపాలిటీల పరిధిలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేయాలన్నారు. సుందరీకరణ పనులను చేపట్టి ప్రజలను పార్కులకు వచ్చే విధంగా ఆకర్షించాలన్నారు. పార్కుల్లో పచ్చదనం పెంపొందించలన్నారు. గేట్లు, గోడలకు పెయింటింగ్ వేసి, మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ వాసులను భాగస్వామ్యం చేస్తూ, పార్కులకు అసోసియేషన్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించి వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్, ఖానాపూర్, భైంసా మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**
**- పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండడం నిషేధం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 19:- జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల,ఐపీఎస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 9129 విద్యార్థు లకు 47 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగాపరీక్షా కేంద్రాల వద్ద ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.









# సింగరేణి ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ డే పార్టీ వేడుకలు

మందమర్రి టౌన్ మార్చి 19 (తెలంగాణ పత్రిక) సింగరేణి ఉన్నత పాఠశాలలో 2024 25 సంవత్సరానికి 10వ తరగతి పూర్తి చేసి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ ఏర్పాటు చేసిన ఫేర్వెల్ డే పార్టీ వేడుకలు ఆనందోత్సవాల నడుమ ఘనంగా నిర్వహించారు. మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో సీనియర్ విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు బుధవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కు విద్యార్థులు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో భాగంగా పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు హాల్ టికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులకు గౌరవాన్ని అందిస్తూ చదువు పూర్తి చేసుకుని పాఠశాలను వదిలి వెళుతున్న వారి కోసం ఏర్పాట్లు అభినందనీయమని కొనియాడారు. అనుభవజ్ఞులైన






ఉపాధ్యాయుల శిక్షణలో విద్యను అభ్యసించిన అందరూ పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశాభవం వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడులకు లోను కాకుండా చదువు పైనే దృష్టి పెట్టి ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. సింగరేణి పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం సింగరేణి యాజమాన్యం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలతో పాటు ఉచితంగా పుస్తకాలు యూనిఫాం పంపిణీ చేస్తూ మధ్యాహ్న భోజనం కూడా కల్పిస్తుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

**- ముఖ్యమంత్రి మరియు మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 19:- రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారు అన్నారు. బీసీ రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తానని హామీ ఇచ్చి దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలల్లో శాసన ప్రక్రియను పూర్తి చేసిందని 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభించినట్లైందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహరెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉప అధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి ,కౌన్సిలర్లు కత్తి నరేందర్,ఎస్పీ రాజు ,రామకృష్ణ , దర్శనం చిన్నయ్య, ఆలయ కమిటీ చైర్మన్ లు గంగోని భూరాజ్ ,కొండ శ్రీనివాస్ ,కొడుకుల శ్రీకాంత్ కొండ్రు రామ్ రెడ్డి ,గాజుల రవి కుమార్,అయ్యన్నగారి పోశెట్టి ,బండిశీల సాగర్ ,చిరంజీవి. నరేందర్,కత్తి సురేష్ , కత్తి విష్ణు ,బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.







# పెండింగ్ లో ఉన్న భూములు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించిన తహసిల్దార్ సంధ్యారాణి

తెలంగాణ పత్రిక మార్చి 19 దండేపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దండేపల్లి మండలంలో వివాదాస్పద సర్వే నెంబర్లలో రైతులకు మధ్య గల సమస్యలను మండలం పరిధిలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు పోలీస్ సిబ్బంది ఉమ్మడిగా కలిసి రైతులతో మాట్లాడి మండల స్థాయిలో సివిల్ డిస్ప్యూట్ గ్రీవెన్స్ నిర్వహించి వివాదాస్పద భూములను పరిష్కరించాలని జిల్లా స్థాయిలో నిర్వహించిన సమావేశములో జిల్లా కలెక్టర్ ఆదేశించినారు ఇట్టి ఆదేశాల మేరకు మార్చి 10 తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో కాసారపు సునీత భర్త పేరు సురేష్ మేదరి పేట శివారులో సర్వేనెంబర్ 120 లో భూమి హద్దుల విషయమై దరఖాస్తు సమర్పించగా తేదీ 11 తారీకున పోలీస్ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి ఇరు వర్గాల రైతులను పిలిచి మోకాపై వెళ్లి సర్వేర్ సహాయంతో హద్దులు నిర్ణయించి ఇట్టి సమస్యను పరిష్కరించడం జరిగినది కావున దండేపల్లి మండల రైతులు భూముల పట్టా విషయంలో ఏమైనా వివాదాస్పదం ఉన్నచో ప్రతీ సోమవారం జరిగే గ్రీవెన్స్ లో దరఖాస్తు సమర్పించవలెను అట్టి దరఖాస్తులను సివిల్ డిస్ప్యూట్ కమిటీ సాధ్యమైనంత తొందరగా సమస్యను పరిష్కరించబడును మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు డివిజన్ మరియు జిల్లా స్థాయి కమిటీ లలో పరిష్కరించబడును కావున దండేపల్లి మండలం రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని దండేపల్లి మండల తాసిల్దార్ సంధ్యారాణి మరియు ఎస్ఐ తాజావుద్దీన్ తెలిపారు,,

## కాసిపేట్-2 ఇంక్లైన్ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు



మందమర్రి టౌన్ మార్చి 19 (తెలంగాణ పత్రిక ) మన కాసిపేట్-2 ఇంక్లైన్ చరిత్రలో మరో సువర్ణాధ్యాయాన్ని రచిస్తూ, 18.03.2025 న మనం ఒకే రోజు 646 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాం, తద్వారా ఉత్పత్తి మైలురాయి లో మరో అద్భుతమైన విజయాన్ని అందుకొని కాసిపేట్-2 ఇంక్లైన్ ఉత్పత్తి చరిత్రను తిరగరాశము. ఇది నిజంగా అంతులేని కృషి, సామూహిక శక్తి, అంకితభావానికి నిలువుటద్దం. ఈ మైలురాయిని అందుకోవడం ద్వారా మీరు చూపిన పట్టుదల, సరైన ప్రణాళిక మరియు సంకల్పబలం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. మీ కృషి మన కాసిపేట్-2 ఇంక్లైన్ కు నూతన పథాలను ఏర్పరచింది. మన అందరి కృషి వల్లే ఇది సాధ్యమైంది. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని, మరింత ఉన్నతమైన లక్ష్యాలను చేరుకునేందుకు ముందుకు సాగుదాం. మనం కలసి కృషి చేస్తే, ప్రతి కల సాకారం అవుతుంది. మనం మరిన్ని చరిత్రాత్మక విజయాలను సాధించడానికి సిద్ధంగా ఉందాం. మరొకసారి ఈ విజయం లో భాగమైన అధికారులకు, సూపర్వైజర్లకు, టెక్నీషియన్లకు, ఉద్యోగులకు, యూనియన్ నాయకులకు గని మేనేజర్ హృయపూర్వక అభినందనలు తెలిపారు

## దక్షిణాది ఆందోళనలూ సనాతన సమర్థకులూ

మార్చి 22న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం దేశవ్యాపితంగా చర్చకు దారితీస్తున్నది. ఏకపక్షంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయడం దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందనే ఆందోళనతో జరుగుతున్న ఈ సమావేశానికి హాజరవుతున్నట్టు కేరళ, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పినరయి విజయన్, రేవంత్ రెడ్డి, సిద్దరామయ్య ప్రకటించారు. ప్రతిపక్షంలో వున్న వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్‌నూ, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. ఒరిస్సా బిజెపి ముఖ్యమంత్రి చరణ్ మాఝీని, బెంగాల్ తృణమూల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని కూడా పిలిచారని చెబుతున్నారు. ఇంకా ఆప్ వంటి పలు రాజకీయ పార్టీల అధినేతలను కూడా ఆహ్వానించారు. 'ఇండియా' వేదిక 2024 ఎన్నికలతో ముగిసిపోయిందని సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్ చెప్పిన నేపథ్యంలో-రాజకీయ చర్చ కాకపోయినా రాజ్యాంగ అంశంపై జరిగే ఒక విస్తృతమైన రాజకీయ సమీకరణ వేదికగా ఈ సమావేశం దృష్టిని ఆకర్షించడంలో ఆశ్చర్యం లేదు. సరిగ్గా ఈ నేపథ్యంలోనే హిందీని బలవంతంగా రుద్దడం కూడా పునర్విభజన చర్చకు తోడై వేడి పెరిగింది.ఎదురు దాడి దేనికి?ఈ సమావేశం ఇంకా జరగక ముందే బిజెపి, దాని భాగస్వాములైన టిడిపి, జనసేన వంటివి ప్రత్యక్షంగా పరోక్షంగా దాడి చేస్తున్నాయి. బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు ఎంపి లక్ష్మణ్ దేశాన్ని విభజించే రాజకీయాల కోసం చెన్నైలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కలసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఈ దేశం ఏమైనా కేక్‌లా కోసుకు తినడానికా అంటూ ఎ.పి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం జయకేతనం సభలో చేసిన వ్యాఖ్య ఇందుకు పరాకాష్ట. ఇదేదో భాషల మధ్య, ఉత్తరాది దక్షిణాది మధ్య, మతాల మధ్య యుద్ధమన్నట్టు పవన్ వ్యాఖ్యలు సాగాయి. తెలుగువారి పట్ల తమిళులు వివక్ష చూపిస్తారని ఆరోపించడమే గాక షరామామూలుగా తన సనాతన మంత్రంతో లౌకికతత్వంపైన విశృంఖల వ్యాఖ్యలకు ఆయన పాల్పడ్డారు. అసలు వివాదానికి కారణమైన కేంద్ర బిజెపిని నెత్తినెత్తుకుని ఉత్తరాది, దక్షిణాది తేడాలేమిటని లౌకిక పార్టీలపై చిందులేశారు. మరోవైపున మంత్రి లోకేశ్ అనేక భాషలు నేర్చుకుంటే తప్పేమిటని హిందీ రుద్దే ప్రయత్నాలకు వంత పాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విషయానికి వస్తే నియోజకవర్గాలు తగ్గుతాయనేది కేవలం ఊహాగానంగా వుందంటూ దాటవేశారు (మళ్లీ ఆయనే 2029 నాటికి మహిళా రిజర్వేషన్ కింద ఎ.పి శాసనసభలో 70 స్థానాలు పెరుగుతాయని సభ సాక్షిగా ఊహించి చెప్పారు. లోక్‌సభలో పెరగకుండా శాసనసభలో మాత్రమే పెరిగే అవకాశముండదని వేరే చెప్పనవసరం లేదు.). దక్షిణాదికి ఒక్క సీటు కూడా తగ్గబోదని హోంమంత్రి అమిత్ షా ఇటీవల చెప్పడాన్ని ఇలాంటి వారు ప్రస్తావిస్తున్నారు. కానీ ఇక్కడ తగ్గకపోయినా అ క్కడ పెరిగితే కథ మళ్లీ మొదటికి వస్తుంది కదా అని దక్షిణాది నాయకులు వేసే ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. కనుక పునర్విభజన అయినా, హిందీ భాషను రుద్దడమైనా పూర్తి వివరాలు చెప్పకుండా కేంద్రం ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి ఇది. పవన్ వంటి వారు దక్షిణాది మోడీల్లా మారిపోయి ఎదురు దాడి చేసినంత మాత్రాన, చంద్రబాబు, లోకేశ్ దాటేసినంత మాత్రాన ఒక వాస్తవ సమస్య లేకుండా పోదు. బిజెపితో అనుకూలంగా వుండే జగన్ కూడా తమ ఎంపీల సమావేశంలో ఈ అంశంపై పూర్తి చర్చ తర్వాతే నిర్ణయం తీసుకోవాలని చెప్పారని అంటున్నారు. చెన్నై సమావేశానికి ఆయన కాకపోయినా వైసిపి ఎంపీలు హాజరయ్యే అవకాశముందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి గానీ నిజంగా ఏం జరుగుతుందో చూడాలి. ముందే చెప్పినట్టు ఈ విషయం వరకూ బిఆర్ఎస్ కూడా హాజరవుతానని ప్రకటించింది. కాకపోతే ఆ సమయంలో కూడా రేవంత్ సర్కారుకు సంస్కారం లేదనీ, స్టాలిన్‌కు సంస్కారం వుంది గనక పిలిచారని కెటిఆర్ వ్యాఖ్యానించారు. 2023 శాసనసభ ఎన్నికలకు కాస్త ముందు నుంచి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బిజెపిపై విమర్శలు తగ్గించి కాంగ్రెస్ పైనే కేంద్రీకరించడం తెలిసిన విషయమే. ఏతావాతా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక పరిస్థితి కూడా ఈ దక్షిణాది సమ్మేళనంలో ఎలా వ్యక్తమవుతుందనేది మరో అంశం.పునర్విభజన రహస్యం?ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నట్టు నియోజక వర్గాల తగ్గింపు అనేది ఊహాజనితమైన ప్రశ్న కాదు. పినరయి

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోపదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు మరియు వార్షికోత్సవ ఉత్సవాలు

### - బంగారు భవితకు బాటలు వేసుకునే తరుణం ఇదే

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 19:- జీవితంలో చదువుకుంటున్న సమయంలో 10 వ తరగతి విద్యార్థులకి 9వ తరగతి విద్యార్థులతో పాటు పాఠశాల పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు సైతం వీడ్కోలు తెలిపే సమయం వారి జీవితాల్లో ఏదైనా మర్చిపోవచ్చు కానీ ఈ సందర్భాన్ని మాత్రం ఎవ్వరు ఏ రోజు మర్చిపోరు. కారణం అంతలా ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాల పరంగా కానివ్వచ్చు, లేదా పాఠశాలతో తమరికున్న సంబంధం కావచ్చు లేదా ఆ తరగతి చదువుకునే విద్యార్థుల్లో స్నేహపూర్వకమైనటువంటి సంబంధాలు ఇలా ఏ ఇతర కారణాలు ఏవైనా పదవ తరగతి విద్యార్థులకు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారికి వీడ్కోలు దినం ఒక మరచిపోని మరవలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది. అచ్చం అలాంటిదే నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని సిద్దుల కుంట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు పరీక్ష ప్యాడులు, పెన్నులు ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు పాటలపై నృత్యాలు చేసి అలరింపజేశారు. ముందుగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు తమ తమ సందేశాలు తెలియజేశారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని మంచి మార్కులు సాధించాలని తెలిపారు. గ్రామానికి చెందిన సురకంటి మధుసూదన్ రెడ్డి పరీక్ష సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి ఉపాధ్యాయులు కడారి దశరథ్, చంద్రశేఖర్ రావు టి.నరెందర్ బి నరేందర్ భూమారెడ్డి ముర్తూజాఖాన్, సురేఖ, పాఠశాల కమిటీ చైర్మన్ రేఖ మేడం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. వ్యాఖ్యాతలుగా సానియా ఖానం, ప్రవళిక విద్యార్థులు వ్యవహరించారు.





# మాకు న్యాయం కావాలి: బాధిత కుటుంబం...

మందమర్రి టౌన్ మార్చి 19 (తెలంగాణ పత్రిక )విచారణ పేరిట రైల్వే ఎస్ఐ దురుసు ప్రవర్తన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని భార్య డిమాండ్.మంచిర్యాల జిల్లా మందమర్రి కి చెందిన నస్పూరి వినయ్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, మృతుని భార్య భాగ్యలక్ష్మి తన కుటుంబ సభ్యులతో కలిసి మందమర్రి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఆత్మహత్యకు కారణమైన వారు ఎవరుమాట్లాడిన భాగ్యలక్ష్మి, తన భర్తను వోద్నల శ్రీనివాస్, అతని భార్య వోద్నల మమత ప్రేరేపించారని ఆరోపించారు. మమత తన భర్తను వలలో వేసుకుని మానసికంగా వేధించిందని, ఇందుకు సంబంధించిన ఫోటోలను మీడియా ముందు ప్రదర్శించారు. అంతేకాకుండా, శ్రీనివాస్ మిత్రులు నరేందర్, సురేందర్, రాజిరెడ్డి కలిసి పలుమార్లు వినయ్ పై దాడులు చేసినట్లు వెల్లడించారు.ఈ వేధింపుల కారణంగా వినయ్ మానసికంగా కుంగిపోయి పలుమార్లు ఆత్మహత్యాయత్నం చేశారని, చివరికి ఈ వేధింపులను తట్టుకోలేక గత నెలలో ప్రాణాలను తీసుకున్నారని ఆమె కన్నీటి మధ్య వివరించారు.రైల్వే పోలీసుల తీరుపై అనుమానంవినయ్ మృతి విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మందమర్రి పోలీసులకు ఫిర్యాదు చేశామని, అలాగే మంచిర్యాల రైల్వే పోలీస్ స్టేషన్ లోనూ ఫిర్యాదు చేసినట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. అయితే, విచారణ పేరిట రైల్వే ఎస్ఐ సాక్షులను దురుసుగా తిట్టినట్లు, వారి ప్రవర్తనపై తనకు అనుమానం కలిగిందని పేర్కొన్నారు.ఈ కేసును రైల్వే పోలీసుల నుండి మందమర్రి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయాలని కోరిన ఆమె, తమకు న్యాయం జరగకపోతే సామూహిక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బాధ్యులపై కఠిన



చర్యలు తీసుకోవాలిఈ ఘటనపై పోలీసులు సత్వర చర్యలు తీసుకోవాలని, వినయ్ మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు ఎంత త్వరగా స్పందిస్తారో చూడాలి,

# మాదిగ కుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 19:- నిర్మల్ జిల్లా కేంద్రంలో మాదిగ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు గాజుల రవికుమార్ మాట్లాడుతూ.. పట్టణంలో అన్ని కుల సంఘాలకు భవనాలు ఉన్నాయని మాదిగ కుల సంఘానికి భవనం లేకపోవడంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోలేకపోతున్నామని తెలిపారు. వెంటనే స్థలం కేటాయించి భవనానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గాజుల రవి కుమార్, అడ్డిగ లక్ష్మణ్, బండి ఆనంద్ , కత్తి నరేందర్, కత్తి సురేష్ , శివ దాసరి, దర్శనం సాయన్న , పడిగెల గంగాధర్, సాయేందర్ , రాజేష్ ఆర్ట్స్ , సుంకె ప్రభాకర్, కత్తి విష్ణు, బిక్క



రాజేశ్వర్ , బందిశీల సాగర్ తదితరులు ఉన్నారు.

# కల చెదిరింది కన్నీళ్లు మిగిలింది



### - కొడుకు చితికి నిప్పంటించిన తల్లి...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జంగ పద్మ అనే నిరుపేద మహిళలకు ఇద్దరు పిల్లలు కొడుకు కూతురు పిల్లలు చిన్నతనంలోనే భర్త చనిపోవడు ఉండడానికి ఇల్లు కూడా లేకపోవడంతో దినసరి కూలీగా పని చేసుకుంటూ తన పిల్లల్ని ప్రయోజకుల్ని చేసింది కొడుకు చేతికి రావడంతో తన కష్టాలు తొలగిపోతాయని భావించింది కానీ తాను ఒకటి అనుకుంటే దేవుడు ఒకటి చేస్తాడని అన్నట్టు విధి ఆడిన వింత నాటకంలో భాగంగా తన కొడుకు సిద్దిపేట జిల్లాలోని తన బంధువుల నూతన గృహప్రవేశానికి వెళ్లగా అక్కడ చెరువులో పడి మరణించాడు అనే వార్త తెలియడంతో శోక సముద్రంలో మునిగిపోయింది చిన్నప్పటి నుండి ఎన్నో ఒడిదుడుకులను కష్టాలను నెట్టుకొస్తూ ఇప్పుడు తనకు చేదోడుగా ఉంటాడనుకున్న కొడుకు దూరమవడంతో స్థానికులు ఆ తల్లిని చూసి ఎంతో కన్నీరు మున్నీరయ్యారు సందీప్ అందరితో మమేకమై ఉంటూ తన స్నేహితులతో ఎంతో సరదాగా గడిపేవాడు మిత్రుడు దూరం అవ్వడంతో తన చివరి చూపు కోసం అంతిమక్రియలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు తల్లికి కొడుకు చితి పెడతాడు అనుకుంటే కొడుకుకే తల్లి చితి పెట్టడాన్ని చూసి అందరూ కన్నీరు మునిరయ్యారు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు

# మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ ని సన్మానించిన-ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్

### - మానవ హక్కుల పరిరక్షణ అనేది విలువైనది-రాష్ట్ర చైర్మన్ ఎంఎ సలీం

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 19:- మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, మాజీ న్యాయమూర్తి ఎంఏ సలీం ముఖ్యఅతిథిగా పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై హక్కులను కాలరాస్తున్న కొంతమందికి ఇలాంటి వేదిక చాలా అవసరమని అందుకు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మానవ హక్కుల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పాలుపంచుకొని వారి సేవలను వారే పొందేలా సాధ్యమైనంతవరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. అందుకు పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా లో ఉన్న కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలిపినట్లైతే తప్పకుండా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ ద్వారా న్యాయం జరిగే వరకు వెన్నంటి ఉండేందుకు నిర్మల్ వాసవిలోగా రాష్ట్ర వైస్ చైర్మన్ హైదర్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర వైస్ చైర్మన్ హైదర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కమిటీలో భాగమైనందుకు మరియు ఈ బాధ్యతలను తనకు అప్పజెప్పినందుకు రాష్ట్ర ఇన్చార్జి సలీం కి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లోనే కాకుండా మారుమూల గ్రామాల్లోనూ మానవ హక్కుల పరిరక్షణ కొరకై కమిటీలను ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు. నిర్మల్ జిల్లా వాసులు ఎప్పుడైనా తమ కార్యాలయానికి రావచ్చని సమస్యలు ఏవైనా ఉంటే తప్పకుండా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ ద్వారా పరిష్కరించేందుకు తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని మరే ఇతర సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్, డివిజన్ ప్రెసిడెంట్ జహీర్ అహ్మద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్

### - అభినందనలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 19:- జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ లభించిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని సారంగాపూర్ మండలం చించోలి.బి, లక్ష్మణచందా మండలం మల్లాపూర్, ముధోల్ మండలం తరోడ, బాసర మండలంలోని కౌట నాలుగు ఆరోగ్య కేంద్రాలకు ఈ జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్లు లభించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి బృందం అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, పలు నాణ్యత ప్రమాణాలను బేరీజువేసి ఉత్తమ నాణ్యత ప్రమాణాలు గల ఆరోగ్య కేంద్రాలుగా గుర్తింపును ఇచ్చినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు తమ పనితీరు కనబరిచి భవిష్యత్తులో మరిన్ని ప్రోత్సాహకాలు, అవార్డులు అందుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.







# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

## బీసీ వర్గీకరణ 42 శాతం రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేసిన - వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్




వనపర్తి జిల్లా ప్రతినిధి/ఎం.గోపాలకృష్ణ మర్చి 18 తెలంగాణ పత్రిక: ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బీసీ. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలు బాగుపడతాయని అనుకున్నాం కానీ అందుకు భిన్నంగా పది సంవత్సరాలు వివక్షతకు గురయ్యారని అన్నారు. కామారెడ్డి బహిరంగ సభలో రాహుల్ గాంధీ బడుగు బలహీనవర్గాలకు అన్ని రంగాలలోన్యాయం చేయకురాలంటే కులగణన జరగాలని అందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ప్రకటించడం జరిగింది దాని అమలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని అందుకు క్యాబినెట్ ఆమోదించిందని అన్నారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు కులగణన సక్రమంగా చేయలేదని విమర్శించిన మళ్లీ కులగణన చేపట్టి వారి విమర్శలను తిప్పి కొట్టారని అన్నారు. కులగణనలో కొందరు బిఆర్ఎస్ నాయకులు ఈ రోజు వరకు పాల్గొనలేదని అట్టి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించే స్థాయి కాదని అన్నారు. బిసి కులగణన బిల్లు ద్వారా విద్యా సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాలలో 42% రిజర్వేషన్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డికి బట్టి విక్రమార్కకి మంత్రివర్గ సభ్యులకు ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలియజేశారు. తమిళనాడు రాష్ట్రం మాదిరిగా 42% రిజర్వేషన్ అమలు చేసేందుకు దేశ ప్రధానమంత్రి కలవడానికి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వనపర్తి జిల్లాకు ఏ అభివృద్ధి జరగలేదని బిజెపి, టిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు వారికి విమర్శలను తిప్పి కొట్టడానికి రాజేంద్రప్రసాద్ యాదవ్ లెక్కలతో మీడియా ముందు పెట్టారు. వనపర్తి జిల్లాలో సన్నరకం వడ్లు వేసిన రైతులు 25,239 కాగా 51 కోట్ల 88 లక్షలకు పైగా బోనస్ వేయడం జరిగిందని అన్నారు. రైతు బీమా కింద డిసెంబర్ 9 నుంచి దాదాపు 912 మంది రైతులకు ఐదు లక్షల రూపాయలును వారి ఖాతాలలోజమ చేయడం జరిగింది. 2 లక్షల రుణమాఫీ 59వేల 257 మందికి 472 కోట్ల 12 లక్షల పైగా రుణమాఫీ జరిగిందని అన్నారు. 8310 మందికి పాస్ బుక్ లో ఆధార్ లో తప్పుగా వివరాలు నమోదు కావడం వల్ల 40 కోట్ల రుణమాఫీ ఇంకా జరగలేదని అది త్వరలో రైతాంగానికి రుణమాఫీ జరుగుతుందని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని నిరుపేదలకుసంవత్సరానికి 12000 రూపాయలను ఇవ్వడంలో6780 మందికి నాలుగు కోట్ల 60 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని అన్నారు. వడ్డీ లేని రుణాల కింద మహిళా సంఘాలకు నాలుగు కోట్ల 13 లక్షల రూపాయలు అందజేయడం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మిస్ చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంచిందని అన్నారు. వనపర్తి జిల్లాలో 12 మండలాలకు మహిళా సమైక్య ద్వారా నెలకు 77,000 జమ చేయడం రేషన్ కార్డులు6073 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. బీసీ కులగణన ద్వారా 42% రిజర్వేషన్ అమలు చేయుటకు అసెంబ్లీలో ఆమోదం తెలిపినందుకు ప్రతి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకాలు చేయాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. తెలంగాణ మాదిగ జాతికి ఇతర 58 ఉపకులాలకు ఫిబ్రవరి 4వ తేదీ సోషల్ జస్టిస్ డే గా పాటించాలని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోళ్ల వెంకటేష్ మాదిగ దండోరా ఉద్యమ నేత, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర దళిత నాయకులు కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు గత 30 ఏళ్ల నుంచి నిర్విరామ పోరాటంగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 2024 ఆగస్టు ఒకటవ తేదీన భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్ర చూడ్ ఆరు మంది జడ్జిల బృందం అవసరం ఉన్న రాష్ట్రాలు భారత రాజ్యాంగం కేటాయించిన 15% రిజర్వేషన్ను జనాభా దామాస ప్రకారం విద్యా,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ రంగాలలో సమానం గా పంచుకోవాలని తీర్పునిచ్చారు. తీర్పునిచ్చిన మరుసటి గంటలోనే అసెంబ్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ తెలియజేయడంతో ఒక గంటలోనే సంబంధిత అధికారులతో, ఎమ్మెల్యేలతో, మంత్రులతో, సమావేశం నిర్వహించి భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తారో లేదో కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హామీ ఇవ్వడం మాదిగ జాతి హర్షించదగ్గ విషయమని కోళ్ల వెంకటేష్ చెప్పారు. గత 30 ఏళ్ల నుంచి జరుగుతున్న ఎస్సీ ఏబిసి వర్గీకరణ పోరాటం ఫిబ్రవరి నాలుగో తేదీన అసెంబ్లీలో తీర్మానం చేస్తామని చెప్పడం గొప్ప విషయం అని చెప్పారు, 30 ఏళ్ల దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు వందనాలు పోరాటంలో జైళ్ల పాలైన వారు అనారోగ్యాల పాలైన వారు ఆస్తులు కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు వారందరూ నేడు సంతోషంతో ఉన్నారని కోళ్ల వెంకటేష్ తెలియజేశారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి తెలంగాణ రాష్ట్రంలో రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ డాక్టరు షమీం అక్తర్ నేతృతంలో ఏకసభ్య కమిషన్ను నియమించారు. ఏకసభ్య కమిషన్ తెలంగాణ రాష్ట్రంలోని 10 పాత జిల్లాల్లో 82 రోజులు పర్యటనలు చేసి 199 పేజీల రిపోర్టులు తయారుచేసి ఫిబ్రవరి 3 తారీఖున అసెంబ్లీలో ముఖ్యమంత్రికి ఇవ్వడం వెనువెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఫిబ్రవరి 4వ తేదీన ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తున్న ప్రకటించడం చూస్తే. 18/3/2025 నాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటన చేశారు. అందుకు యావత్తు మాదిగ జాతితో పాటు మాల జాతి, ఆదిఆంధ్ర జాతి, బుడగజంగాలు, పంబాల ఇతర వర్గాలన్నీ హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి చేరుతోడు వాదోడుగావెన్నుదున్నగా ఉండాలని కోళ్ల వెంకటేష్ కోరారు. ఈ నెల రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మల్లికార్జున్ ఖర్గ కి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్ పెద్దల చిత్రపటాలకు ఎక్కడికక్కడ సంబంధిత కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి కృతజ్ఞతలు తెలియజే యాలి అని కోళ్ల వెంకటేష్ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి దేవిజ నాయక్ ఎస్సీ నాయకులు కోళ్ల వెంకటేష్, వనపర్తి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు నారాయణ వనపర్తి జిల్లా మీడియా కమ్యూనికేషన్ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్ అందచేసిన జుర్రు పరశురాం యాదవ్

చిన్నంబావి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ అయ్యవారిపల్లి పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థి, విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్ను, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ వంటి ఎక్సమ్ కిట్టు ను శ్రీ శివసాయి కమ్యూనికేషన్ యజమాని జుర్రు పరశురాం యాదవ్ తన సొంత డబ్బులతో అందించడం జరిగింది. అంతేకాకుండా జెడ్పిహెచ్ఎస్ అయ్యవారిపల్లి లోని పదవ తరగతి విద్యార్థి, విద్యార్థినిలు ఎవరైనా ఈ పబ్లిక్ పరీక్షలో పదికి పదిశాతం లేదా తొమ్మిది పాయింట్ తొమ్మిది మార్క్స్ పర్సంటేజ్ సాధించిన ఎవరికైనా ఎంతమందికైనా మూడు వేల రూపాయలను బహుమతిగా అందిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు మంచిగా రాయాలని అందరికీ ఆల్ ద బెస్ట్ తెలియజేయడం జరిగింది. తాను చేసిన ఈ సయాయని ప్రోత్సహిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరుకుంటూ పరుశురాం యాదవ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్ మరియు యూత్ ఉపాధ్యక్షుడు విభిషణ్ యాదవ్, వై స్వామి, శంకర్ యాదవ్ , ప్రణవ్ శివ, యుగేందర్, అంజి, దేవేందర్,లోకేష్, టోని,తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం

## అమరుల త్యాగ ఫలితమే ఎబిసి వర్గీకరణ

## ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ

వనపర్తి ప్రతినిధి/ఎం.గోపాలకృష్ణ మర్చి 19 తెలంగాణ పత్రిక: మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కొమ్ము చెన్న కేశవులు మాదిగ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ముందు ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. అలాగే మాదిగ అమరుల కుటుంబాలను గుర్తు చేసుకుని నివాళులర్పించారు. మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు. డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు. న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు. మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని, అమరులకు జోహార్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు, సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి



తీసుకురావాలని కోరారు.

ఈకార్యక్రమంలో గంధం గ ట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, గంధం నాగరాజు మాదిగ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు, రాజారాం ప్రకాష్, ప్రజా వాగ్దేవికారుడు, సిరిగిరి మన్యం, బేడ బుడగ జంగం వ్యవస్థాపక అధ్యక్షులు, బోరెల్లి వెంకటయ్య మాదిగ, ఎంఈఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, అరకల రమేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు, మచ్చ తిరుపతి మాదిగ, ఎమ్మార్పీఎస్వనపర్తి మండలం అధ్యక్షులు,మిద్దె నాగన్న మాదిగ, జానపద కళాకారుడు, డాక్టర్ భగవంతు మాదిగ, గంధం లక్ష్మయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వడ్డేమాన్ రవి, పానుగంటి సురేష్, డిఎన్ఆర్ నాగరాజ్ మాదిగ, మధు మాదిగ, రాములు మాదిగ, నరసింహ మాదిగ, కృష్ణయ్య మాదిగ, గోవింద్ మాదిగ, ఎంఎస్పి, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాచాలపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## వనపర్తి జిల్లా ఎస్పి రావుల గిరిధర్ - బీసీ పొలిటికల్ జెఏసి ఫిర్యాదు

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తాం - వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ

వనపర్తి ప్రతినిధి/ఎం.గోపాలకృష్ణ మర్చి 19 తెలంగాణ పత్రిక : బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పై తప్పుడు కథనాలు రాసి వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తున్న వారిపై మరియు గ్రూపు అడ్మిన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ని ఆయన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ మీడియాతో మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గత 15 ఏళ్లుగా బీసీ ఉద్యమంతో పాటు అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. 2010లో ప్రభుత్వ టీచర్లకు అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష, 2012 లో బీసీ సబ్ ప్లాన్ అమలుకై మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆమరణ దీక్ష చేపట్టడం, 2019 లో కేజిబివి పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని నిరవదిక దీక్ష చేపట్టడం, 2022 లో ఉచిత విద్య, వైద్యం అందించాలని కోరుతూ దేవరకద్ర నియోజకవర్గంలో 21 రోజులపాటు 300 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టడం, కానాయపల్లి శంకర సముద్రం రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని కొత్తకోటలో ఆమరణ దీక్ష చేపట్టడం, కానాయపల్లి నుండి వనపర్తి వరకు పాదయాత్ర చేయడం చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా స్నేహా చికెన్ పరిశ్రమ అక్రమాలపై ఢిల్లీ జాతీయ



మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేయడం, ఎక్సైజ్, సివిల్ సప్లయ్, బీసీ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అధికారుల అవినీతిపై, పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాం అగ్నిప్రమాద నిందితులను పట్టుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం వంటి అనేక అంశాలపై నిరంతరం స్పందిస్తూ పోరాటం చేస్తున్నారన్నారు. తాజాగా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో మార్చి 9న మదనాపూర్ నుంచి మార్కింగ్ వాక్ కార్యక్రమం చేపట్టారన్నారు.

# బడ్జెట్ ప్రసంగమా ? రాజకీయ ప్రసంగమా ?

వనపర్తి ప్రతినిధి/ఎం.గోపాలకృష్ణ మార్చి18 తెలంగాణ పత్రిక: అసెంబ్లీ సాక్షిగా అబద్దాల చిట్టా చదివారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనా వికాసాన్ని15 నెలల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం చేశారు. దక్షతతో, బాధ్యతగాహోహామీలు ఇచ్చాం, నెరవేర్చడం మాకు కష్టం కాదు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఒక్క ఏడాదిహోనోరు కట్టుకుంటే అన్ని హామీలు నెరవేరుస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒక మధ్యంతర బడ్జెట్ తో కలిపి ఇప్పుడుహోకాంగ్రెస్ ప్రభుత్వంహోప్రవేశ పెడుతున్నదిహోమూడో బడ్జెట్. అజ్ఞానం, అనుభవరాహిత్యం, అహంకారం వెరసి తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్న పాలన రెండేళ్ల పాలన పూర్తి కాక ముందేహోతెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు. 2050 తెలంగాణ రైజింగ్ ప్రణాళిక తయారు చేస్తున్నాంహోఅని చెప్పడం హాస్యాస్పదం.



కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుతో పాలన వికేంద్రీకరించబడింది పదేళ్ల కేసీఆర్ పాలనలో విధ్వంసం మూలంగానే తెలంగాణ తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ వన్ గా నిలిచిందా ? విద్యారంగం, వైద్యరంగంలో మార్పులు, ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి సదుపాయం మూలంగాహోపంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచింది వాస్తవం కాదా ?హోపదేళ్లలో పచ్చబడ్డ తెలంగాణను ఎండబెట్టి చోద్యం చూస్తున్నది కాంగ్రెస్ అద్భుతమైన మిషన్ భగీరథ పథకం అమలై ప్రజలు బిందెలు పట్టుకుని వెళ్లే పరిస్థితి లేకుండా మార్చిన తెలంగాణలో మళ్లీ నీటి ఎద్దడితో బిందెలు పట్టుకుని వెళ్లే మంచినీటి కటకట దుస్థితి తెచ్చింది కాంగ్రెస్ పల్లెప్రగతితో పల్లెలు, పట్టణ ప్రగతితో కళకళలాడిన పల్లెలు, పట్టణాలు నేడు పారిశుధ్యం లోపించి కంపుకొడుతున్నాయి. హరితహారం మొక్కలు నీళ్లు పోసే దిక్కు లేక ఎండిపోతున్నాయి విశ్వవిద్యాలయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ఫ్యూ పరిస్థితి తీసుకువచ్చింది. పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ, ఆశాలు, ప్రభుత్వ ఉద్యోగుల వరకు అన్ని వర్గాలను ఆశల పల్లకిలో ఊరేగించి అధం పాతాళానికి విసిరేసింది కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ అని రైతులకు ఆశ చూపి మోసం చేశారు ఎకరాకు ఏడాదికి రూ.15 వేల రైతుభరోసా అని చెప్పిహో 15 నెలల పాలనలో రెండు సార్లు ఎగ్గొట్టి రూ.12 వేలకుహోకుదించి కూడా కనీసం మూడు ఎకరాలు ఉన్న రైతులకు ఇవ్వలేదు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు మొదలే పెట్టలేదు. దానిని అమలు చేస్తున్నాం అని పచ్చి అబద్దాలు చెప్తున్నారు. కౌలు రైతులకు కూడా ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని చెప్పి దాని ఊసెత్తడం లేద సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ బోగస్ అని తేలిపోయింది. అసలు రాష్ట్రంలో పంటల కొనుగోలు అన్నదే ప్రహసనంగా మారింది కాంగ్రెస్ 15 నెలల పాలన పాపం ఫలితంగా 450 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు విద్యారంగంలో కాంగ్రెస్ 15 నెలల పాలన విధ్వంసం రేపింది. గురుకుల పాఠశాలలలో 50 మందికి పైగా విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కేసీఆర్ పాలనలో పూర్తయిన పరీక్షల ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందించి మేమే ఇచ్చాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో వెలుగులు మాయమై చీకట్లు అలుముకున్నాయి. కేవలం 15 నెలలలో రూ.లక్ష 58 వేల కోట్లు అప్పులు చేసి ఒక్క పథకం అమలు చేయలేదు ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. బడ్జెట్ ప్రసంగం నిండా అన్నీ అబద్దాలే వండి వార్చారు ధ్వంసం, విధ్వంసమే కాంగ్రెస్ రచన నవ నిర్మాణాన్ని నరనరాన నింపుకుని పనిచేసిన కేసీఆర్ సర్కార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు రాష్ట్ర బడ్జెట్ పై ఒక ప్రకటనలో విమర్శించిన మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

# అభివృద్ధి సంక్షేమ సేవారంగా ప్రగతిశీల బడ్జెట్

## రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి/ ఎం.గోపాలకృష్ణ మర్చి 19 తెలంగాణ పత్రిక: రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమ, సేవారంగా, ప్రగతిశీల బడ్జెట్ అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, అన్నారు. బుధవారం డా. బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం మీడియా సెంటర్ లో చిన్నారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ ప్రగతికి బాటలు వేస్తుందని, అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమపాళ్ళలో నిధుల కేటాయింపులు జరిగాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. సేవారంగానికి ఎక్కవ భాగం ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని, వృద్ధి రేటు గణనీయంగా సాధించామని, తలసరి ఆదాయం 1.8 శాతం పెరిగిందని చిన్నారెడ్డి అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, నీటి పారుదల, విద్యుత్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పట్టణాభివృద్ధి రంగాలకు బడ్జెట్ లో పెద్ద పీట వేశారని చిన్నారెడ్డి గారు పేర్కొన్నారు. జీ ఎస్ డీ పీ 10.1 శాతం నమోదు కావడం గొప్ప విషయం అని అన్నారు. బడ్జెట్ ను విశ్లేషణ చేస్తే ఫ్యూచర్ సిటీ, మూసి సుందరీకరణ, హైదరాబాద్ మహా నగరంగా అభివృద్ధి చెందడం ఖాయమని చిన్నారెడ్డి తెలిపారు.

## గుండెపోటుతో టిడిపి నాయకుడు, రైతు ఎల్లారెడ్డి మృతి



చిన్నకోడూరు, మార్చి 19 (తెలంగాణ పత్రిక):గుండెపోటుతో రైతు పాతూరి ఎల్లారెడ్డి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు పాతూరి ఎల్లారెడ్డి బుధవారం తెల్లవారుజామున తనకు బలహీనంగా ఉండటంతో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లకుండానే ఇంటిదగ్గర ఉండటంతో తన భార్య వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే వరకు ఎల్లారెడ్డి మృతి చెందినట్లు తెలిపారు. ఎల్లారెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ తరపున చిన్నకోడూరు మండల అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పనిచేశారు. ఇటు వ్యవసాయం చేసుకుంటూ... అటు రాజకీయంగా ముందుకు సాగుతూ ప్రజాక్షేత్రంలో తన జీవితాన్ని గడిపారని తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక -- కొండపాక మండల అధ్యక్షునిగా దొమ్మాట చంద్రశేఖర్



కొండపాక, మార్చి 19,(తెలంగాణ పత్రిక):కొండపాక మండల ఎమ్మార్పిఎస్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. దుద్దెడ ఎల్లమ్మ దేవాలయం వద్ద ఎమార్పిఎస్ నాయకులు సమావేశమైన అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు లింగాపురం నర్సింలు, దొమ్మాట గండయ్యల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎమ్మార్పిఎస్ మండల నూతన అధ్యక్షునిగా దొమ్మాట చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా వీరుపాక సంజు, వెల్కటూర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా ఇద్దూం శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా సనువాల రవి, సహాయ కార్యదర్శిగా తలపాక పర్షరాములు, మినకూరి స్వామి,కార్యవర్గ సభ్యులుగా సురేష్ ,రాజు, సాయికిరణ్, మల్లేశం తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.మండల అధ్యక్షునిగా ఎన్నుకొని బాధ్యతలను అప్పగించినందుకు ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్ పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



కొండపాక, మార్చి 19,(తెలంగాణ పత్రిక):మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనబడటం లేదని కాంగ్రెస్ నాయకులు బుధవారం సిద్దిపేట త్రీ టౌన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఎమ్మెల్యేగా ఓట్లేసి గెలిపిస్తే, ప్రజలకు అందుబాటులో ఉండకుండా, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కొండపాక యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మెరుగు ప్రభాస్, ఎన్ఎస్యుఐ మండల ప్రెసిడెంట్ త్రినేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బట్ట నరేష్, బడేకోల్ నరేష్, అమ్ముల నవీన్, రొడ్డ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## దశ దినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి మార్చి 19 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామం బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కన్నెబోయిన రవి ఇటీవలే గుండెపోటు తో మరణించగా వారి దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీసర్పంచులు ,ఎంపీటీసీలు , క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

తెలంగాణ పత్రిక మార్చ్ 19 రాయికోడ్ మండల పరిధిలోని సింగీతం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన రాష్ట్రమంత్రి దామోద రాజనర్సింహకు సింగీతం గ్రామ ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు పాల్గొన్నారు.



# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

## - ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట నిరసన - గెలిచి 15 నెలలు గడిచిన ఒక్కసారి కూడా తన నియోజకవర్గం వైపు తిరిగి చూడని కేసీఆర్

గజ్వేల్ టౌన్,మార్చి 19,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే క్వార్టర్స్ ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి, బండారి మహేష్ ఆధ్వర్యంలోబుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జస్వంత్ రెడ్డి, బండారి మహేష్ మాట్లాడుతూ నీళు,,నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నీళ్లు నిధులు ఫామ్ హౌస్ కు మళ్ళించి, నియామకాలు తన కుటుంబ సభ్యులకి ఇప్పించుకొని అధికారం కోల్పోగానే ప్రజలను నట్టేట ముంచి కేసీఆర్ మాత్రం తన ఫామ్ హౌస్ లో ప్రశాంతమైనటువంటి జీవితాన్ని గడుపుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాల్లో అనాధ నియోజకవర్గం ఏదైనా ఉంది అంటే అది మా గజ్వేల్ నియోజకవర్గం మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మధుసూదన్, సుధా వెంకటరెడ్డి, దేవేందర్, జిల్లా నాయకులు కోదండరాం శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, వెంకట్ రామ్ రెడ్డి, ఐల మహేందర్, పంజాల వెంకటేష్ గౌడ్, బారు అరవింద్, యువ మోర్చా నాయకులు కరుణాకర్ కొన్ని రాజశేఖర్ రెడ్డి, రంగంపేట




లక్ష్మణ్, కోమటి బండ నవీన్, స్వామి, రమేష్, మహిళా మోర్చా నాయకులు సుమతి, నీరజ, మమత, భర్త మాల, స్వరాజ్యలక్ష్మి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు

– జిల్లాలోని 79 పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ – 2023 సెక్షన్ అమలులో ఉంటుంది – పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 19 (తెలంగాణ పత్రిక): ఈ నెల 21 నుండి ఏప్రిల్ 04 వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించేందుకు జిల్లాలోని 79 పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విదించనైనదని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ తెలిపారు. ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు అమల్లో ఉంటుందని... పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ ప్రజలు గుమికూడవద్దని సూచించారు. పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్లో నుండి ప్రశ్నపత్రాలు పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని.., పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన



బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## ఎస్సీ , బీసీ బిల్లులు అసెంబ్లీ చరిత్రలో ప్రతిష్టాత్మకం

### - సీఎం, చిత్ర పటానికి పాలాభిషేకం

మార్చి19. (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా.చిన్నశంకరంపేట:-ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత , బీసీ లకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం తెలంగాణ అసెంబ్లీ లో ప్రతిష్టాత్మకమైన దని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ మెంబర్ ఉష నగర్ మురళి, దప్పు నర్సింలు అన్నారు. మండల కేంద్రమైన చిన్న శంకరం పేటలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును ప్రవేశపెట్టి , ఆమోదించడం హర్షనీయమని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకి ప్రాతినిధ్యం వహించిన మంత్రి దామోదర రాజనరసింహ కృషి ఫలితం దేశం లోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు ఆవుల గోపాల్



రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల కృష్ణయ్య,. మురళి.దప్పు నర్సింలు, శంకర్, కాడిగల శంకర్, మద్దూరి కృష్ణ, రామస్వామి నీలి రాములు దప్పు నర్సింలు , జనార్ధన్, దుర్గపతి, విజయ్ కుమార్ సుధాకర్ మధు,మాజీ వార్డ్ మెంబర్ కర్ర సత్తయ్య, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నూనె కుమార్




కొండపాక, మార్చి 18,(తెలంగాణ పత్రిక):సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరమన్నారు కొండపాక మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో లబ్ధిదారులకు గుర్రాల చైతన్య 27000/, ఆత్కూరి సుధాకర్ 21000/, మారమైన వెంకటయ్య 18,000/, తాళ్లపల్లి నరసింహులు 27,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను నూనె కుమార్ యాదవ్ అందజేశారు. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ అనంతరం నూనె కుమార్ మాట్లాడుతూ నలుగురు లబ్ధిదారులకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ల సహకారంతో ఈ సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేయించి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో దుద్దెడ మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను ప్రకాష్, ఎస్టి విభాగం అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మండల యువజన విభాగం నాయకులు తాళ్లపల్లి కిరణ్ కుమార్, కొండపాక స్వామి యాదవ్, పోతుగంటి నర్సింగారావు, గాదగోని రాకేష్ గౌడ్, కెమ్మసారం సంతోష్, మెరుగు శివకుమార్, గుర్రాల నాగయ్య, మారమైన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీ తప్ప హామీల అమలు ఎక్కడ

# - ఆరు గ్యారెంటీల ఊసే లేని బడ్జెట్

### - గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ టౌన్, మార్చి 19,(తెలంగాణ పత్రిక): ప్రభుత్వం ఇవాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంకెల గారడీ తప్ప ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఎక్కడ కనబడడం లేదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో మాత్రం మొండి చేయి చూపిస్తుందన్నారు.ప్రజలకు నేరుగా దక్కాల్సిన సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇవాల్టి బడ్జెట్ కూడా గతంలో లాగానే అంకెలకే పరిమితమైందన్నారు. ఆరు గ్యారంటీలతోపాటు అనేక వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు గడిచిన ఏ హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందన్నారు. ఈ బడ్జెట్లో సైతం వాటికి నిధులు కేటాయించకపోవడం వల్ల ఆ హామీలు ఇక నెరవేరవని స్పష్టత వచ్చిందన్నారు. ప్రజల్ని



మోసగించడంలో కాంగ్రెస్ పార్టీ తర్వాతే ఇంకా ఎవరైనా అని ప్రజల పట్ల, సంక్షేమం పట్ల ఏమాత్రం పట్టింపు లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.అధికారంలోకి రావడం,అందిన కాడికి దోచుకోవడం తప్ప రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలి పేదలకు పంచాలనే విధానానికి ఈ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం :బిఆర్ఎస్



గజ్వేల్ టౌన్, మార్చి 19,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కొంతమంది అల్లరి మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి అన్నారు.తాళాలు పగలగొట్టి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి గురించి బుధవారం గజ్వేల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై చర్యలు తీస్కోని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంటేరు ప్రతాప రెడ్డి తో పాటు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, బిఆర్ఎస్ నాయకులు ఖాజా విరాసత్ అలీ, నవాజ్ మీరా, జకియొద్దీన్, మాజీ జడ్పీటీసీ లు పంగ మల్లేష్ం, బొల్లారం ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్లు బొగ్గుల చందు, గుంటుకు రాజు, ఉప్పల మెట్టయ్య, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ అందజేత



చిన్నకోడూరు, మార్చి 19, (తెలంగాణ పత్రిక):అకాల మరణం పొందిన మిత్రుని జ్ఞాపకార్థం చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, స్టేషనరీ, నోట్ బుక్స్ అందించి మిత్రుత్వాన్ని చాటుకున్నారు. బుధవారం రామంచ ఉన్నత పాఠశాల 1999-2000 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇటీవల అకాల మరణం చెందిన ఎడ్ల శ్రీకాంత్ రెడ్డి జ్ఞాపకార్థం 15 వేల విలువగల సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అందించిన చేయూతను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధాన ఉపాధ్యాయులు సత్తవ్వ, అబ్దుల్ షరీఫ్, అమ్మ కమిటీ చైర్మన్ భారతమ్మ, మిత్ర బృందం సభ్యులు బాలస్వామి, సుధాకర్, నాగరాజు, కనకయ్య ఎల్లం, రాజేశం, నాగరాజు యాదయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ దేవాలయం వార్షికోత్సవం



సదాశివపేట, మార్చ్ 19, (తెలంగాణ పత్రిక ) పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో గల శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం రాత్రి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు బోధించారు. శ్రీ మాడుగుల సరోత్తమ శర్మ ఆధ్వర్యం లో వైదిక నిర్వహణ నిర్వహించారు. జి టి ఆర్ డెవలపర్స్, బెజగం సాగర్, మున్నూరు మచ్చందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయికోడ్ లో సిఎం రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్ర పటాలకి పాలాభిషేకం

రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 19 అసెంబ్లీలో, మండలిలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందినందుకు గాను మరియు బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నందుకు గాను మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి రాయికోడ్ మార్కెట్ యార్డ్ నుండి మండల కేంద్రం వరకు ర్యాలీ చేసి సంబరాలు చేసుకున్నారు. వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడానికి అహర్నిశలు కృషిచేసిన మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారికి నాయకులు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ (సతీష్) మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ నాయకులు సుల్తాన్ రాయికోడ్ మండల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాలకు మేలు

**- బీసీ గణన చారిత్రాత్మక నిర్ణయం- బీసీలంతా కాంగ్రెస్ కు రుణపడి వుంటారు- సీఎం, పీసీసీ అధ్యక్షులు, జిల్లా మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

చిన్నకోడూరు, మార్చి 19, (తెలంగాణ పత్రిక): అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ వెనుకబడిన బీసీ కులాలకు కుల గణన చేసి తగిన రిజర్వేషన్ కల్పించి తగిన ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడి కుల గణన చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందేదుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, జిల్లా మంత్రులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో చిన్నకోడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య పెద్ద ఎత్తున ధన్యవాదములు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమగ్రకుటుంబ సర్వే పేరుతో సర్వే చేసి కోడి పిల్లల లెక్కలు సైతం రాసుకొని ఆ సర్వే వివరాలను కేసీఆర్ ఫామ్ హౌస్ లో దాచుకొని బీసీలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ ది అన్నారు. అంతే కాకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను సర్వే చేసి లెక్కలు తేల్చి బీసీలకు తగిన రిజర్వేషన్ కల్పిస్తే బీసీలకు న్యాయం జరిగి ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే ఉద్దేశ్యంతో బీసీ సర్వే తప్పుల తడక అని గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ కేసీఆర్ కుటుంబానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ అధ్యక్ష పదవి ఒక బీసీ బిడ్డకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో బిఆర్ఎస్ బీసీలను మోసం చేసినందుకు క్షేమాపణ కోరాలన్నారు. అదేవిధంగా



అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులకు బీసీల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు నముండ్ల వినోద్, కాల్వ జగన్, నక్క రాజు, భాస్కర్, తాళ్లపల్లి రాజు, మందల తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, అనిల్ ఎన్ఎస్యుఐ నాయకులు ఉడుత నాగరాజు, కుమార్ స్వామి, గొట్టపర్తి చందు, రాజు, కర్రే మధు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టులో రేవంత్ రెడ్డికి

# భారీ ఊరట- అప్పటి కేసు కొట్టివేత

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 19, (తెలంగాణ పత్రిక):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర హైకోర్టులో భారీ ఊరట దక్కింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో ఆయనపై అప్పట్లో నమోదైన కేసును హైకోర్టు బుధవారం కొట్టివేసింది. జన్వాడలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి, మరికొందరిపై అప్పట్లో కేసు నమోదైన విషయం అందరికి తెలిసిందే. కేసు నమోదైన అనంతరం 2020 మార్చిలో రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అదే నెల ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. జన్వాడ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని రేవంత్ రెడ్డి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని చెప్పారు. డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని చెప్పారు. వాదనలు విన్న హైకోర్టు నార్సింగి పీఎస్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జన్వాడ ఫాంహౌజ్ పై రేవంత్ రెడ్డి అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేయించారని 2020 మార్చిలో కేసు నమోదైంది. నిషేధిత ప్రాంతంలో డ్రోను ఎగరవేశారని రేవంత్ రెడ్డిపై కేసు నమోదైంది. అప్పట్లో ఈ కేసు




తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి జైలుకు తరలించడంతో ఇదే విషయం హాట్ టాపిక్ అయింది. కేటీఆర్‌పై అప్పట్లో రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు సైతం చేశారు. తెలంగాణ హైకోర్టులో ఆ కేసు కొట్టి వేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి అభిమానులకు ఊపిరి పీల్చుకున్నట్లు అయిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## మాచాపూర్ జడ్పీహెచ్ఎస్

# విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

చిన్నకోడూరు, మార్చి 19 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గజిటెడ్ హెడ్‌మాస్టర్ బుచ్చి రెడ్డి, ఏ. రాములు, పాఠశాల భూమి దాత ఏలేటి రాజా రెడ్డి, మాజీ సర్పంచ్ జి. బాబు, ఏఏపీసీ చైర్‌పర్సన్ ఎం. జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఉపాధ్యాయులు బూర శ్రీనివాస్, కత్తుల బాపురెడ్డి, బొజ్జ రాజయ్య, రామ్ మోహన్, కల్వా మురళీధర్, షాదుల్లా రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజా రెడ్డి విద్యార్థులకు పరీక్షల కోసం ప్యాడ్, కాంపస్ బాక్స్ వంటి ఉపకరణాలను అందజేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మంచి మార్కులు సాధించాలని



ఆకాంక్షించారు.గత సంవత్సరంలో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ ఆధారంగా మొదటి రెండు స్థానాల్లో ఉన్న విద్యార్థులకు నగదు బహుమతి రాములు, బుచ్చిరెడ్డి, బాలచంద్రం అందించారు .

# కల చెదిరింది కన్నీళ్లు మిగిలింది... కొడుకు చితికి నిప్పంటించిన తల్లి...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జంగ పద్మ అనే నిరుపేద మహిళలకు ఇద్దరు పిల్లలు కొడుకు కూతురు పిల్లలు చిన్నతనంలోనే భర్త చనిపోవడు ఉండడానికి ఇల్లు కూడా లేకపోవడంతో దినసరి కూలీగా పని చేసుకుంటూ తన పిల్లల్ని ప్రయోజకుల్ని చేసింది కొడుకు చేతికి రావడంతో తన కష్టాలు తొలగిపోతాయని భావించింది కానీ తాను ఒకటి అనుకుంటే దేవుడు ఒకటి చేస్తాడని అన్నట్టు విధి ఆడిన వింత నాటకంలో భాగంగా తన కొడుకు సిద్దిపేట జిల్లాలోని తన బంధువుల నూతన గృహప్రవేశానికి వెళ్లగా అక్కడ చెరువులో పడి మరణించాడు అనే వార్త తెలియడంతో శోక సముద్రంలో మునిగిపోయింది చిన్నప్పటి నుండి ఎన్నో ఒడిదుడుకులను కష్టాలను నెట్టుకొస్తూ ఇప్పుడు తనకు చేదోడుగా ఉంటాడనుకున్న కొడుకు దూరమవడంతో స్థానికులు ఆ తల్లిని చూసి ఎంతో కన్నీరు మున్నీరయ్యారు సందీప్ అందరితో మమేకమై ఉంటూ తన స్నేహితులతో ఎంతో సరదాగా గడిపేవాడు మిత్రుడు దూరం అవ్వడంతో తన చివరి చూపు కోసం అంతిమక్రియలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు తల్లికి కొడుకు చితి పెడతాడు అనుకుంటే కొడుకుకే తల్లి చితి పెట్టడాన్ని చూసి అందరూ కన్నీరు మునిరయ్యారు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు

## కాంగ్రెస్ హయాంలో

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

**- సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత- మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**



గజ్వేల్ టౌన్, మార్చి 19,(తెలంగాణ పత్రిక):గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డితో కలిసి శ్రీగిరిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేస్తూండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికిరూ. 5 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండగా, ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన పనుల ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కేసీఆర్ ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు పొందుతున్నప్పటికీ ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని నిలదీశారు. ఆయన హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిఅవసరం ఉందని, పెండింగ్ పనులను ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. మూడుసార్లు గెలిపించిన ఇక్కడి ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు కుమార్,చిమ్మి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, సురేష్, దప్పు గణేష్ పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలి

**- క్యాంపస్ రిజిస్టర్ తీసుకునివచ్చిన అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యూలర్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలి.-ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్.**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 19 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ: తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థీ, ప్రజా పోరాటాలకు ఉస్మానియా కేంద్రంగా విశ్వవిద్యాలయంలో విద్యార్థి హక్కులు కోసం కాకుండా క్యాంపస్ వెలుపల జరిగే పోరాటాలకు వెన్నుదన్నుగా ఉస్మానియా నిలుస్తోందినీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్ తెలిపారు. వందేమాతరం ఉద్యమం మొదలు తెలంగాణ ఉద్యమం వరకు పోరాటాలకు కేంద్రం ఉస్మానియా విశ్వవిద్యాలయంనీ, ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలను ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ మా ఏడవ గ్యారంటీ అని ప్రకటించి నియంతృత్వ పోకడలు ఇక్కడ చెల్లదంటూ నాడు ప్రగతి భవన్ కంచెలు తీసిన రాష్ట్ర ప్రభుత్వం నేడు క్యాంపస్ లో నినాదాలు, పోరాటాలు, ధర్నాలు ఉండకూడదు అని అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యూలర్ రిజిస్టర్ నరేష్ రెడ్డి చేత జారీ చేయించారునీ విమర్శించారు. ఈ సర్క్యూలర్ అప్రజాస్వామ్యం, అనైతికం, తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని (ఏఐఎస్ఎఫ్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి గా డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యలు అనేకం ఉన్నాయి. మెస్ బకాయిలు, స్కాలర్ షిప్స్, హస్టల్స్ రీపేర్లు, పెండింగ్



ఫెలోషిప్స్, రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగా అభివృద్ధి కోసం నిధులు, నూతన భవనాలు ,రెగ్యూలర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పేరుతో వేలాది రూపాయలు ఫీజులు పెంపు ఈ అంశాలపై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. వీటి గురించి మాట్లాడకుండా విద్యార్థులు గొంతు నొక్కె ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు. ప్రజాపాలన పేరుతో నియంతృత్వం అమలు చేయడాన్ని వెనక్కి తీసుకుని, తక్షణమే ఈ సర్క్యూలర్ వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ, నాయకులు కమల్ రాజ్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# 3 ఏళ్ళుగా 3 నెలలు మజ్జిగ పంపిణీ

**- కల్లూరు బస్టాండ్ లో నిర్విరామంగా కొనసాగుతున్న కార్యక్రమం- వేసవిలో ప్రయాణికులు దాహార్తిని తీర్చడం హర్షణీయం- ఆర్టీసీ సిబ్బందిని అభినందించినసత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి,ఎంపీడీవో చంద్రశేఖర్**




కల్లూరు మార్చి19(తెలంగాణ పత్రిక): గత మూడు సంవత్సరాలుగా కల్లూరు బస్టాండ్ లోని వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు ఉచితంగా మూడు నెలల పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయమని, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బందిని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , ఎంపీడీవో చంద్రశేఖర్ లు అభినందించారు. బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా కల్లూరు బస్టాండ్ లో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష మొదటిరోజు ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో కల్లూరు బస్టాండులో వేసవి లో మజ్జిగ పంపిణీ నిరంతరాయంగా సాగుతుందని అందుకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలు ఆర్టీసీని ఆదరించడం గొప్ప విషయమని అన్నారు. ఏ కార్యక్రమం చేపట్టిన మండల ప్రజలు సహకరించి విజయవంతం చేస్తున్నందుకు ఆర్టీసీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణికుల ఆరోగ్యం దృష్ట్యా సత్తుపల్లి ఆర్టీసీ డిపో వారు ప్రత్యేక చొరవ తీసుకొని కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులు అందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఇప్పటికీ మూడు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా భవిష్యత్తులో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎల్ డి సి శామ్యూల్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మునీర్ పాషా, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ వైవిలు సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు టిఫిన్ సౌకర్యం కల్పించాలి

**ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపిన కాంట్రాక్ట్ కార్మికులు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 19 సుజాతనగర్ మండల్( తెలంగాణ పత్రిక ) సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఉదయం పూట టిఫిన్ సౌకర్యం కల్పించాలని కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.కొత్తగూడెం కార్పొరేట్ లో రైటర్ బస్తి సివిల్ కార్యాలయం వద్ద బుధవారం నాడు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ – ఏఐటియుసి ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికులు తమకు టిఫిన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ తో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టఫర్ లు మాట్లాడుతూ సింగరేణిలో పర్మినెంట్ కార్మికులతో పాటుగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా టిఫిన్ సౌకర్యం కల్పించాలని సింగరేణి ఉన్నతాధికారులు నిర్ణయించినప్పటికీ స్థానికంగా కొన్ని పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికులకు టిఫిన్ సౌకర్యం ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా ఉదయం పూట సుదూర ప్రాంతాల



నుండి వచ్చి విధులు నిర్వహిస్తూ ఉంటారని వీరికి సరైన టిఫిన్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సింగరేణి యాజమాన్యం వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు రైటర్ బస్తి మరియు ఇల్లందు బంగ్లోస్ తదితర పని ప్రదేశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ టిఫిన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైటర్ బస్తి హౌస్ కిపింగ్, సివిక్, వాటర్ సప్లై విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఏఐటియుసి నాయకులు సింగరేణి పర్సనల్ విభాగం అధికారులకు,సివిల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

# విశ్వహిందూ మహాసంఘ్ రాష్ట్ర కమిటీ సమావేశం

సత్తుపల్లి , మార్చి 19 (తెలంగాణ పత్రిక)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లాలో విశ్వ హిందూ మహాసంఘ్ నేషనల్ కన్వీనర్ మహంత్ ముఖేష్ నాథ్ మరియు జాతీయ ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఠాకూర్ ఆదేశాల మేరకు దేవరపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం విశ్వహిందూ మహాసంఘ్ రాష్ట్ర నుండి హిందూ సోదరులు పాల్గొన్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశ్వ హిందూ మహాసంఘ్ ని విస్తరింప చేసేందుకు విస్తృత స్థాయిలో కమిటీలు వేసి రానున్న కాలంలో పెద్ద ఎత్తున విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులు మరియు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ని ఆహ్వానించి ఆంధ్రప్రదేశ్ లో సభను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో చర్చించారు. అదే విధంగా మే నెల 5 వ తేదీన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వైభవ్ సూర్య అధ్యక్షతన తెలంగాణ లో జరిగే గోహారతి సభకు ఆంధ్రప్రదేశ్ టీమ్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వహణ




అధ్యాక్షులు తుమ్మలపల్లి బ్రహ్మాజీ, ముఖ్య సలహాదారు బుచ్చయ్య చారి, ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ యూవీ రత్నం, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పలగాని శ్రీనివాసరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వ్రతంలో ఊరేగిన శ్రీ కొమ్మల లక్ష్మీ నరసింహ స్వామి



పరకాల మార్చి 19 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా గీసుకొండ మండలం లో ప్రత్యర్థి గ్రహించిన కొమ్మల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర 14 శుక్రవారం హోలీ పౌర్ణమితో హోలీ రోజున వివిధ రాజకీయ పార్టీల ప్రభలతో జాతర మొదలవుతుంది 18 మంగళవారం రోజు రాత్రి ఈవో అద్దంకి నాగేశ్వరరావు అర్చకులు రామాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి స్వామివారిని పల్లకిలో గుట్టపై నుంచి కిందకు తీసుకొచ్చి అంగరంగ వైభవంగా వ్రతంలో దేవుణ్ణి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దేవదయ కమిటీ సభ్యులు మాజీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి, అర్చకులు విష్ణు, సాయిల్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవిక బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చిన బడ్జెట్



కొత్తగూడెం టౌన్ మార్చి 19 ( తెలంగాణ పత్రిక) రాష్ట్ర బడ్జెట్2025–26 ప్రవేశపెట్టింది రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి బడ్జెట్ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటిని అన్నిటిని అధిగమించే ప్రయత్నం చేస్తూనే మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల 65 కోట్ల ప్రణాళికతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షిస్తూ తీసుకొచ్చినటువంటి బడ్జెట్ మహిళలకు విద్యార్థులకు నిరుద్యోగులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు స్కూలు విశ్వవిద్యాలయాలు రైతన్నలకు ఇటు విద్యుత్తు నీటిపారుదల శాఖ వైద్యం పౌరసర రోడ్లు భవనాలు ఒకటి కాదు అన్ని వర్గాలు అన్ని వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ సంతృప్తినిచ్చిందిఆమోదయోగ్యంగా ఉన్నది.

## శివకుమారి రజక అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షురాలు, తండ్రి అంత్యక్రియలో పాల్గొన్న,రజక వృత్తిదారుల సంఘం,జిల్లా అధ్యక్షులు ముదిగొండ, రాంబాబు.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 19 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని. ఎర్రగుంట గ్రామానికి చెందిన అన్నపురెడ్డిపల్లి మండల రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షురాలు సాలికోల శివకుమారి తండ్రిగారైన కంబాల దాసు గారు మరణించడం జరిగింది, వారు అంత్యక్రియలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు, మరియు జిల్లా కమిటీ సభ్యులు హాజరై అంత్యక్రియలకు 5000 ఆర్థిక సహాయం చేశారు అనంతరం ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ, శివకుమారి తండ్రి కంబాల దాసు, మరణం చాలా బాధాకర విషయమని వారి ఆత్మ శాంతి చేకూరాలని, వారి కుటుంబానికికుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రానున్న కాలంలో రజకులు అందరూ ఐక్యంగా ఉండాలని ఇటువంటి విషయాలు అందరూ సహాయ సహకారాలు అందించుకోవాలని, రజక వృత్తిదారుల సంఘంగా ఎల్లవేళల జిల్లాలోని రజకుల్ని వారి సమస్యల పట్ల అంటిపెట్టుకొని పనిచేస్తుందని తెలియపరిచారు, ఎవరు అధైర్య పడవద్దని సంఘం జిల్లాలో రజకులకి అందరికీ అండగా ఉంటుందని తెలియపరిచారు,హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు సత్తెనపల్లి లక్ష్మీ , సందీప్ డాక్టర్ , ఉప్పునూరి నాగయ్య, నంద్యాల వెంకటేశ్వర్లు,యాదగిరి,రామ తులసి, కంచర్ల శ్రీనివాస్,నాగేశ్వరరావు, హరినాథ్ శ్రావణి,రమేష్ ఉలంగుల రాము, సీత, రాధా కృష్ణవేణి తదితరు గ్రామస్తులు పాల్గొన్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కమిటీ కమిటీ



# అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాల జోరు...?

- నామమాత్రపు నోటీసులతో సరిపెడుతున్న అధికారులు.
- అక్రమ నిర్మాణాల అదుపులో అధికారులు వైఫల్యం...?
- రెవిన్యూ,పంచాయతీ అధికారుల అనినీతే అసలు కారణమా.?

పినపాక,, మార్చి 19(తెలంగాణ పత్రిక) పినపాక మండలంలో అక్రమ నిర్మాణాల జోరు గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్న కూడా చర్యలు తీసుకోవలసిన రెవిన్యూ, పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం స్థానికుల ఊహాగానాలకు బలం ఇస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా బయ్యారం క్రాస్ రోడ్ నందు గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా ఎన్నో బహుల అంతస్తుల నిర్మాణాలు నిర్మించిన కూడా చర్యలు తీసుకోవడం దీనికి నిదర్శనం. పినపాక మండల పరిధిలో సీతంపేట రహదారి ప్రక్కన అనేక గృహ నిర్మాణాలు జోరుగా సాగుతున్న పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. అతిపెద్ద విచిత్రం ఏంటంటే ఇదే రహదారిపై మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాల్లో పనిచేసే ఉన్నత అధికారులు ప్రయాణించే రహదారి కావడం గమనార్హం. అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అండ్ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక భారీగా లంచాలు ముట్టయి అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏడేళ్ల బయ్యారం క్రాస్ రోడ్ వంటి ప్రాంతాలలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై పత్రికల్లో కథనాలు వచ్చిన ఒక్క నోటీసు జారీ చేసి రెవిన్యూ అండ్ పంచాయతీ అధికారులు అక్రమ నిర్మాణదారులకు అమ్ముడుపోయి పూర్తిగా సహకరిస్తున్నారు. అంటే ఎంత భారీ స్థాయిలో లంచాలకు అమ్ముడుపోయారో అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు అంతస్తులు అక్రమంగా నిర్మాణం చేసి కమర్షియల్ దుకాణాలకు ఉపయోగిస్తుంటే చర్యలు తీసుకోవాల్సిన రెవిన్యూ అండ్ పంచాయతీ అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిర్లక్ష్యం వహించడం,రెవెన్యూ, పంచాయతీ అధికారులు అందిన కాడికి



దండుకుంటున్నారు. లక్షలలో జీతాలు తీసుకొని అధికారులు విధులు నిర్వహించకుండా లంచాలకు మరిగారన్న విమర్శలు ఉన్నాయి. పత్రికల్లో కథనాలు వచ్చిన వాటిపై కూడా రెవిన్యూ అండ్ పంచాయతీ అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే అక్రమ నిర్మాణాలను అధికారులే ప్రోత్సహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇలాంటి రెవెన్యూ అండ్ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్లే మండల పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్నాయని,ఇప్పటికైన రెవిన్యూ, పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు .

# వీర తెలంగాణ నిప్పు కణిక మల్లు స్వరాజ్యం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

కొత్తగూడెంటౌన్ మార్చి 19 ( తెలంగాణ పత్రిక) వీర తెలంగాణ నిప్పు కణిక మల్లు స్వరాజ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్లో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలు అలవర్చుకొని దోపిడీకి వ్యతిరేకంగా,తన సొంత గ్రామంలో గ్రామ పటేళ్ళను,పెత్తందార్లను ఎదిరించి పాలేర్ల సంఘం పెట్టి కూలిరేట్ల ఉద్యమంతో ప్రారంభమైన ఆమె విప్లవ జీవితం ఎనిమిది దశాబ్దాల పాటు ఎన్నడూ వెనుదిరగలేదనీ అన్నారు.విప్లవమే జీవితంగా భావించారని, ఎన్ని కష్టనష్టాలొచ్చినా, పోరాటాలకు తట్టుకోలేక భూస్వాములు ఆమె సొంత ఇంటిని ధ్వంసం చేసినా, స్వరాజ్యంను పట్టుకుంటే బహుమతులిస్తామని నాటి సర్కార్ ప్రకటించినా మొక్కవోని ధైర్యంతో తన అన్న భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి (బి.యన్.) అడుగు జాడల్లో నడిచిన పోరాటయోధురాలు స్వరాజ్యమని కొనియాడారు. వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో స్వరాజ్యం కీలక పాత్ర పోషించారని,నైజాం సర్కారును గడగడలాడించారని,ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో దళ కమాండర్గా, గోదావరి అడవుల్లో మూడేండ్ల పాటు పనిచేశారని అన్నారు.ఆమె మొదట జోన్ కార్యకర్తగా ఆ తర్వాత ప్రాంతీయ కమిటీ సభ్యురాలిగా, గుండాల కేంద్రంలో కోయ లను ఉత్తేజపరిచి వారికి నాయకత్వం వహించి పోరాటాల్లోకి దింపారని అన్నారు.భూస్వామ్య కుటుంబం నుండి వచ్చినప్పటికీ అణగారిన వర్గాల్లోకి, వ్యవసాయ కార్మికుల్లోకి చొచ్చుకొని పోయి వారిలో ఒకరిగా ప్రజలతో



మమేకమయ్యే లక్షణం కలిగి ఉన్న స్వరాజ్యం జీవితాంతం పేదల అభ్యు న్నతికే తపించారని,మార్క్సిస్టు పార్టీ ఉద్యమంలో కీలకమైన బాధ్యత నిర్వహిస్తూ తుంగతుర్తి శాసనసభ్యురాలిగా గెలిచి ప్రజాప్రతినిధిగానూ సేవలందించారని అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలిగా,మహిళా సంఘం ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వ హిస్తూ అనేక పోరాటల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారని,నైజాం రజాకార్ల బారి నుండి రైతాంగాన్ని రక్షించుకొనేందుకు పదివేల మంది గ్రామరక్షక దళాలు, రెండు వేల మంది గెరిల్లా సాయుధ దళాలు నిర్మించిన యోధురాలని కొనియాడారు. కమ్యూనిస్టుల నాయకత్వాన సాగిన సాయుధ రైతాంగ పోరాటం అనేక విజయాలు సాధించిందని,ఫలితంగా దేశవ్యాప్తంగా భూసంస్కరణ చట్టం, కౌలుదారి చట్టాలు రూపొందాయి. పౌర హక్కులు, ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించాయని, ఈ చారిత్రక పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం పాత్ర అద్వితీయం ,అజరామరం అని ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, నాయకులు ఎస్ లక్ష్మి,నందిపాటి రమేష్, వై వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ కు బీసీ సమాజం రుణపడి ఉంటుంది

- బీసీ రిజర్వేషన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు - ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్లో ఘనంగా సంబరాలు

పినపాక, మర్చి 19(తెలంగాణ పత్రిక)విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కోట కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పోడెం వీరయ్య, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే ఎక్కడ లేనివిధంగా బీసీలకు 42% రిజర్వేషన్లు పెంపుదల చేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని, బీసీలకు ఆత్మగౌరవ ప్రతీకను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు ఎల్లప్పుడు అండగా ఉంటారని అన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ బీసీలను పావులుగా వాడుకున్నదే తప్ప, బీసీల సంక్షేమానికి అభివృద్ధికి ఏమాత్రం బాటలు వేయలేదని విమర్శించారు. వచ్చే పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక శాతం ప్రజలను



చేకూరుతుందని , తద్వారా బీసీ సాధికార సాధిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం పథకాలతో దేశం మొత్తాన్ని తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగించారని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లలాంటివని, మరో పాతికెళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాల్వంచ సొసైటీ గోడౌన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మార్చి 19 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ వివిధ గోడౌన్ ల నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం,జిల్లా కలెక్టర్ జితేష్ వి,పాటిల్,ను కోరారు. బుధవారం పాల్వంచలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాల్వంచ సొసైటీ పాలకవర్గం సభ్యులు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కొత్వాల,మాట్లాడుతూ,పాల్వంచ సొసైటీలి ద్వారా,రైతులకు రుణాలు,ఇవ్వడమే కాకుండా సబ్సిడీపై విత్తనాలు, ఎమ్మార్పీ, ధరలకు విత్తనాలు పంపిణి, చేస్తున్నామన్నారు.,6 ధ్యాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, చేస్తున్నామన్నారు. వీటికి సరైన గోడౌన్ సదుపాయం లేదన్నారు. ప్రభుత్వం,స్థలం ఏర్పాటు చేసినట్లయితే ఎరువులకు విత్తనాల గోడౌన్, గ్యాస్ ఏజెన్సీ గోడౌన్, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వకు గోడౌన్ నిర్మించుకుంటామనిలి, దానికి సరిపడా స్థలం కేటాయించాలని,కలెక్టర్ ను కొత్వాల,కోరారు. జిల్లా కలెక్టర్ ను సత్కరించిన కొత్వాల, సొసైటీ పాలకవర్గం ఈ సందర్భంగా,కలెక్టర్




జితేష్ వి, పాటిల్,ను,కొత్వాల, తోపాటు సొసైటీ పాలకవర్గం సభ్యులు శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో,సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడ్గామ్ రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూధనరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ,, సీఈఓ,జి, లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ,సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, తదితరులుహాపాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ఉద్యోగాల పంట



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 19మార్చ్ ( తెలంగాణ పత్రిక)– చక్కటి ర్యాంకులతో విద్యార్థులు గ్రంథాలయం పై ఆధారపడి చదివిన విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు. విడుదలైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పరీక్ష ఫలితాల్లో ఇద్దరు చక్కటి ర్యాంకులు సాధించి ఉత్తమ ఫలితాన్ని కైవసం చేసుకున్నారు.జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గత మూడు సంవత్సరాలుగా గ్రంథాలయంలో వినియోగించుకుని వెలువడిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లలో రాష్ట్రస్థాయిలో 142వ ర్యాంకుతో జోనల్ స్థాయిలో 18వ ర్యాంకుతో ఓపెన్ కేటగిరిలో భారీ లక్ష్మణ్ యాదవ్ మరియు రాష్ట్రస్థాయిలో 25 ర్యాంకుతో జోనల్ స్థాయిలో 35 ర్యాంక్ తో ఓపెన్ కేటగిరీలో ఉద్యోగం పొందిన సతీష్ శ్రీలత యాదవ్ ఉద్యోగం పొందారు. ఈ ఫలితాన్ని ఎంతో సంతోషాన్ని ఇచ్చాయని జిల్లా కార్యదర్శి అర్జున్ గారు అన్నారు. విద్యార్థుల కృషి పట్టుదల అమోఘం అని వీరు ఉద్యోగం సాధించడం కొత్తగూడెం జిల్లా గ్రంథాలయకే గర్వకారణం అని వీరు ఉద్యోగానికి పొందడానికి గ్రంథాలయంలో ఏర్పాట్లతో సహాయ సహకారాలు అందించిన గ్రంథ పాలకురాలు మణి మృదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమకు మూడు సంవత్సరాల గ్రంథాలయమును వినియోగించుకున్నామని ఎటువంటి కష్టం వచ్చినా గ్రంథపాలకురాలు తక్షణమే చర్యలు తీసుకొని సహాయ సహకారాలు అందించారని వారు ప్రోత్సాహంతోనే ఉద్యోగం పొందాలని ఇందుకు మేము జిల్లా గ్రంథాలయ సంస్థకు రుణపడి ఉన్నామాటు ఉద్యోగం సాధించిన ఇరువురు తెలియజేశారు

# ఉప్పలపాటి సుబ్బయ్యకి ఘన నివాళులర్పించిన సండ్ర...



సత్తుపల్లి , మార్చి 19 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం దూళ్ళ కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి సుబ్బయ్య మృతి చెందగా వారి పార్థివ దేహాన్నిసండ్ర వెంకట వీరయ్య సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి కృష్ణయ్య, ఉప్పలపాటి సత్యనారాయణ, రాజు, కలపాల వాసు, వి.వెంకటేశ్వరరావు, ప్రసాద్, కుక్కలపాటి సుధాకర్ , కూసంపూడి రామారావు, కూసంపూడి మహేష్, పగుట్ల వెంకటేశ్వరరావు, పాల వెంకటరెడ్డి, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకా యల శంకర్ రెడ్డి, దొడ్డ చెన్నకేశవరెడ్డి, గాదె శ్రీను, వీసంపల్లి మోహనరావు , చాంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు తదితరులున్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బార్ ఎన్నికల కోలాహలం

కొత్తగూడెం టౌన్ మార్చి 19 ( తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బార్ అసోసియేషన్ లో ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది మార్చి 17 నుండి 20 మార్చి వరకు నామినేషన్ల ఘట్టంలో 34 మంది సభ్యులు వివిధ పోస్టులకు నామినేషన్ దాఖలు చేశారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, జనరల్ సెక్రెటరీ జాయింట్ సెక్రెటరీ, లైబ్రరీ సెక్రెటరీ, ట్రెజరర్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ, మహిళా రిప్రజెంటేటివ్ ల పోస్టులు భర్తీ కానున్నాయి. నేటి వరకు 34 సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 22న విత్ డ్రాస్ అదేరోజు నాలుగు గంటలకు, ఫైనల్ లిస్టు ఐదు గంటలకు బార్ నోటీసు బోర్డుపై పెడతారు. ఈనెల 27న సభ్యుల భవితవ్యం తేలనున్నది. చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ పలువెల గణేష్ బాబు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్స్ ఎర్రపాటి కృష్ణ మరియు పాల రాజశేఖర్లు గా నిర్వహిస్తారని పలివెల గణేష్ బాబు తెలిపారు.



# మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం

కొత్తగూడెం ఆర్ సి మార్చి 19 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ ఏరియాలో, మందకృష్ణ మాదిగ కి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు.మూడు దశాబ్దాలుగా వర్గీకరణ పోరాటం విజయం సాధించినసందర్భంగా ఈ ఈ విజయాన్ని మాదిగ అమరవీరులకు అంకితం చేస్తా మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఈ విజయాన్ని సాధించామని ఈ విజయాన్ని మాదిగ అమరవీరులకు 30 సంవత్సరాలు పడ్డ కష్టం నిలిచిన సమాజానికి మాదిగ జాతికి అంకతమిస్తున్నాం. మాదిగ జాతి సుదీర్ఘ పోరాటం అనంతరం వర్గీకరణ సాధించుకోవడం చాలా గర్వకారమని పోరాటాల ఫలితంగా దేనినైనా సాధించవచ్చు అని మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నడిపించిన మందకృష్ణ దండోరా నిరూపించిందని విజయాన్ని పేద వర్గాలకు స్ఫూర్తినిచ్చే మరో హక్కుల పోరాటాలకు నాంది పలుకుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ గంగపురి శీను మాదిగ, పాల్వంచ మండల అధ్యక్షులు దాసరి సారథి మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి విద్యార్థి సంఘం జె శీను మాదిగ, దాసరి సంజీవి, చర్మకారుల సంఘం,నవీన్, వంశీ, శత్రువు, పోచం మనోజ్, రాము గోపి, నరసమ్మ,తెన్నేటి పవన్, బాబు, చర్మకాల సంఘం, అక్రమ్ కిరణ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలలో మౌలిక వసతుల జాడేది..?

## - తీరని విద్యార్థుల దాహం..!- నిబంధనలను బేకాతర్ చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు- మౌలిక వసతులను పకడ్బందీగా అమలు చేయాలి- జిల్లా,మండల విద్యాశాఖ అధికారికి - సామాజిక కార్యకర్త కర్నె రవి వినతి

పినపాక, మార్చి 19(తెలంగాణ పత్రిక) విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు కనీస మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహ రిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ఆయా ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యార్థు లకు కనీస సౌకర్యాలు కల్పించా లని, సామాజిక కార్యకర్త కర్నె రవి జిల్లా విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పినపాక నియోజకవర్గం లో ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నా యాజమాన్యాలు ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్నేషనల్, ఫౌండేషన్ వంటి తోక పేర్లతో పాఠశాలలను ఏర్పా టు చేస్తున్నారని, ఆరోపించారు. ఇలాంటి స్కూల్ లను నిర్వహించ వద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ తమను ఆపేది ఎవరన్నట్టు%ా% పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నా యన్నారు.ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు%ా%. విద్యార్థులకు కనీస వసతలు కల్పించడంలో విఫలమ వుతున్నాయని, అగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదన్నారు.ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రులకు కన్నీరే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పీజుల పేరుతో లక్షలు కుమ్మరిస్తున్నా సౌకర్యాలు మాత్రం కరువయ్య యన్నారు. కోన్ని ప్రైవేట్ పాఠశాల ల్లో విద్యార్థుల దాహం తీరడం లేదని, పాఠశాలల్లో సౌకర్యాలు మేడిపండు చందంగా ఉన్నాయని పేర్కొన్నారు.రోజంతా బడిలో గడిపే ఆడిపాడే విద్యార్థులకు ఇంటి నుంచి తెచ్చుకునే లీటరు మంచినీరు ఏ మాత్రం చాలడం లేదని,దీంతో పాఠశాలల్లో ఉన్న చేతిపంపులు, కుళాయిలు, వాటర్ ట్యాంకుల్లో రక్షితం కాని నీటినే తాగుతున్నారని,దీంతో విద్యార్థు లు పలు మార్లు జబ్బుల బారిన ఘటనలు ఉన్నాయన్నారు. ఒకవైపు వేసవితో మండే ఎండలు ఇరుకైన గదులలో విద్యార్థులకు వేడినీరే ఆధారమవుతుందని, సౌకర్యాలు కల్పించాల్సిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కనీసం స్పందించకుండా కూల్ వాటర్ ను కూడా అందుబాటులో ఉంచకుండా విద్యార్థుల జీవితాల తో చెలగాటమాడుతున్నాయన్నా రు.ప్రైవేటు పాఠశాలలలో మౌలిక వసతుల జాడే మచ్చుకైనా కనిపించడం లేదని



ధ్వజమెత్తారు. చాలా ప్రైవేటు పాఠశాలలకు సరైన భవనాలు ఉండటం లేదని, అద్దెకు భవనాలతో గాలి, వెలుతు రు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయని, కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ కూడా లేదని, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ప్రతి ప్రవేట్ పాఠశాలలో బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా%ా%. లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలలో తనిఖీలు చేపట్టాలని, విద్యార్థులకు కనీస మౌలిక వసతులను కలిపించాలని కర్నెరవి డిమాండ్ చేశారు.

# ఆరోగ్య మహా సభలు.. గొప్ప సదవకాశం

## డాక్టర్. రమేష్ బాబు

కొత్తగూడెం ఆర్సి మార్చి 19 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఆరోగ్య మహాసభలు.కొత్తగూడెంలో జరగడం మనకు గొప్ప సదవకాశమని ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్, ప్రకృతి ఆశ్రమం గౌరవ సలహాదారు డాక్టర్. వాసిరెడ్డి రమేష్ బాబు అన్నారు. ఈనెల 23 ఆదివారం, కొత్తగూడెంలోనే కొత్తగూడెం క్లబ్ లో జరుగనున్న ప్రకృతి ఆరోగ్య మహాసభల కరపత్రాలను, ఆశ్రమ సభ్యులతో కలిసి, బుధవారం ఆయన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజలందరికీ, శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని, సామాజిక ఆరోగ్యాన్ని మరియు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ విషయాలను తెలియచేసేందుకు ఈ సభలు నిర్వహిస్తున్నామన్నారు. మన ప్రాంతవాసి, మనందరికీ ఇష్టుడు, ప్రముఖ ప్రకృతి కవి, ప్రజా కవి, సినీగేయ రచయిత, సింగరేణి బిడ్డ జయరాజు నేతృత్వంలో ఈ ఆరోగ్య మహాసభలు జరగడం అభినందనీయమన్నారు. ఈ సభలలో జయరాజు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, స్టెప్ రెండు రాష్ట్రాలు సమన్వయకర్త డాక్టర్ ప్రత్యూష



సుబ్బారావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజు లు పాల్గొంటారని వెల్లడించారు. కొత్తగూడెం వాసులు ఈ మహాసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కరపత్రాల ఆవిష్కరణలో, సభల కో-ఆర్డినేటర్ జి సుగుణారావు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, శోభారాణి, దయానందసాగర్, బంగారి శంకర్, టి. రాయాలింగు, కె.రమేష్ బాబు, తుంపురు శివ, ముబారక్, దశరథ్ లు పాల్గొన్నారు.

# పిడిఎస్ యూ సదస్సుకు అనుమతి నిరాకరించడం అప్రజాస్వామికం

## పిడిఎస్ యూ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు,కే,సింధు.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 19 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- రాష్ట్ర యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ, రాష్ట్ర యూనివర్సిటీలో కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యూ ) శాతవాహన యూనివర్సిటీలో 20-03-2025 నా (రేపు) నిర్వహించబోయే సదస్సుకు శాతవాహన యూనివర్సిటీ అధికారులు వివిధ రకాల కారణాలను పేర్కొంటూ సదస్సుకు అనుమతిని నిరాకరించడం అప్రజాస్వామ్యం. విద్యార్థి సంఘాలను నిర్వీర్యం చేసే కుట్ర. ఈ అప్రజస్వామిక చర్యను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పిడిఎస్ యూ,అధ్యక్షురాలు కె సింధు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు యూనివర్సిటీలు విద్యను వ్యాపారమయంగా మారుస్తున్నాయని ప్రభుత్వ యూనివర్సిటీలు సామాజిక సేవను అందిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పరిధిలోని యూనివర్సిటీల అభివృద్ధికి, పరిశోధనకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, విశ్వవిద్యాలయాల్లో సరైన విద్యా బోధన జరగాలంటే అధ్యాపక నియామకాలు జరపాలని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ఇచ్చే గ్రాంటులను తగ్గించిందని అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇచ్చే యుజిసి ఫెలోషిప్ స్కాలర్షిప్ల కోత విధించిందని తెలిపారు. గవర్నర్ల వ్యవస్థను అడ్డం పెట్టుకొని వీసీలను నేరుగా కేంద్రమే విద్యకు సంబంధంలేని వ్యక్తులను నియమించడం వల్ల కేంద్రం కర్ర పెత్తనం చేయడానికి అవకాశం ఏర్పడుతుందని ఇది రాష్ట్రాల హక్కుల ను, ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని




కాలరాస్తున్నదని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ యూనివర్సిటీలను కాపాడుకోవాలని, ఉన్నత విద్యారంగాన్ని మరింత వ్యాపారమయంగా మార్చడానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రైవేట్ యూనివర్సిటీలకు, డీమ్డ్ యూనివర్సిటీలకు యూజీసీ విచ్చలవిడి అనుమతిలిస్తుందని మరోపక్క పేద వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ యూనివర్సిటీల్లో విద్యార్థి వ్యతిరేక సంస్కరణలు తీసుకొస్తున్నారని ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించాలని ఈ క్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యూ ) ఆద్వర్యంలో "యూజీసీ నూతన నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి" అనే అంశంపై సదస్సు నిర్వహించేదుకు శాతవాహన యూనివర్సిటీ అధికారులను అనుమతి కోరగా వివిధ కారణాలను పేర్కొంటూ అనుమతులు నిరాకరించడం హేయమైన చర్య అని ప్రజాస్వామిక చర్యను మేధావులు విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని వారు కోరారు.

# సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేసవి పని వేళలు మార్చాలని

# జేఏసీ ఆధ్వర్యంలో జిఎం సివిల్ కి వినతిపత్రం అందించిన జేఏసీ నాయకులు



కొత్తగూడెం మార్చి మార్చి 19 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మార్చి నెలలో నే వేసవి ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున సింగరేణిలో పనిచేస్తున్న అన్ని ఏరియాల్లో ఉన్న సివిల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని కోరుతూ బుధవారం నాడు హెడ్ ఆఫీస్ సివిల్ చాంబర్లో వినతి పత్రం అందించిన కార్మిక సంఘాల జేఏసీ నాయకులు. కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే పని వేళలు మార్చాలని అన్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విధులు నిర్వహించాలని ముఖ్యంగా సివిల్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఈ పని వేళలు మార్చాలని కోరారు. అలాగే అన్ని విభాగాల కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో అగోమ్య చరణంలో కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు ఉన్నాయని ఈనాడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని తక్షణమే కార్మికుల వేతనాలు పెంచే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని సందర్భంగా కోరారు. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు టీజేఎస్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం. హెచ్ఎంఎస్ రాష్ట్రనాయకులు గడిపల్లి కృష్ణ ప్రసాద్. సీ ఐ టీ యూ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సూరం ఐలయ్య. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాసూరు శంకర్. ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎన్. సంజీవ్ టి యు సి ఐ పి ఎస్ సి డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద బోయిన సతీష్. ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు కందగట్ల సురేందర్. ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు. టీఏఎస్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వరదబోయిన బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై కేటాయింపు నిరాశ మిగిల్చింది:సిపిఐ

కొత్తగూడెం టౌన్ మార్చి 19 ( తెలంగాణ పత్రిక)గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లు భిన్నంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తమ బడ్జెట్ను ప్రవేశ పెట్టిందని, గతంలో అంకెల గారడీ స్పష్టంగా కనిపించగా ప్రస్తుత బడ్జెట్ వాస్తవానికి దగ్గరలో ఉందని, గత బడ్జెట్ కంటే 14,505 కోట్లు తగ్గుదలతో బడ్జెట్ ప్రెవేశపెట్టడం ఇందుకు నిదర్శనమని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అసెంబ్లీలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై సాబీర్ పాషా స్పందిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ముందస్తు వ్యూహంలో భాగమేనన్నారు. ఆరు గ్యారంటీలకోసం 56వేళా కోట్లు కేటాయించడం ఆహ్వానించదగిందే అయినప్పటికీ ఆచరణ అనుమానమేనన్నారు. వ్యవసా రంగానికి బడ్జెట్ పెంచి సాగునీటి ప్రాజెట్లులకు కేవలం రూ.23వేళా కోట్లు మాత్రమే కేటాయించడం సరైంది కాదన్నారు. విద్య, వైద్య రంగాలకు, సంక్షేమ రంగానికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రము రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోండని, అప్పులు తెస్తేనే రాష్ట్ర నడిచే పరిస్థితులు ఉ



న్నాయన్నారు. ఎస్సి, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని, ఐతే వీరికి కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా రంగాలకు కేటాయించిన బడ్జెట్లోని ప్రతి పైసా పూర్తి స్థాయిలో ఖర్చుచేస్తేనే ప్రజలు హర్షిస్తారాన్ని అన్నారు.

# పేరుకే బడ్జెట్ పేదలకు ఒరిగిందేమీ లేదు

## :సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహా కార్యదర్శి గౌని నాగేశ్వరరావు

కొత్తగూడెం టౌన్ మార్చి 19 ( తెలంగాణ పత్రిక)ఈరోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేదలకు ఒరిగింది ఏమీ లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు.ఈరోజు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 304965 కోట్లు కేటాయిస్తే దీంట్లో రైతులకు విద్యకు ఉపాధికి వైద్యానికి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని ఇది పేదలకు ఉపయోగపడేది కాదని వారన్నారు. ఏజెన్సీ పోడు భూములకు ఉపయోగపడే సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా వర్క్ పెండింగ్ లోనే ఉందని దానికి పూర్తిగా అవడానికి బడ్జెట్ కేటాయించలేదని కార్మిక పారిశ్రామిక రంగంగా పేర్కొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి మొండి చేయి చూపించారని వారిదేవ చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదని దీనితో పేదలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న మహిళలకు తక్కువ బడ్జెట్ కేటాయించడం వారి అభివృద్ధిలో నుంచి వెనక్కి నెట్టడమేనని వారన్నారు. రోడ్లు భవనాల పేరుతో కేటాయించిన నిధులు సరిపోవని వారన్నారు. ఇంకా వర్క్ పెండింగ్ లోనే ఉందని దానికి పూర్తిగా అవడానికి బడ్జెట్ కేటాయించలేదని కార్మిక పారిశ్రామిక రంగంగా పేర్కొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి మొండి చేయి చూపించారని



ఈ బడ్జెట్ లోని రోలపాడు రిజర్వాయర్ ప్రాజెక్టు తుమ్మలచెరువు రిజర్వాయర్ సీతారాం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రత్యేక నిధులని కేటాయించాల్సి ఉండగా కేటాయించలేకపోయారని వారు అన్నారు. ఈరోజు అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదవారికి ఉపయోగపడేది కాదని ఇది ఇంకా అభివృద్ధి కొంటెకు ఉపయోగపడేది అని వారన్నారు.

# దివ్యాంగులకు లింగనబోయిన పుల్లారావు సేవలు అభినందనీయం

## డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

కల్లూరు, మార్చి19 ( తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాస్ లు అందించడానికి ఆర్థిక సహకారం అందించిన కల్లూరు ఏఎంసి డైరెక్టర్ , బీసీ సంఘం నాయకులు లింగనబోయిన పుల్లారావు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజలక్ష్మి తెలిపారు. బుధవారం కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో అర్హులైన దివ్యాంగులకు బస్సు పాస్ లు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ సొంత ఖర్చులతో తన గ్రామంలో ఉన్న దివ్యాంగులందరికీ ఉచితంగా బస్పాసులు పంపిణీ చేయాలని సంకల్పంతో సత్తుపల్లి డిపో వారితో సంప్రదించి తమ గ్రామంలోనే క్యాంపును ఏర్పాటు చేయాలని కోరగా బుధవారం ఏర్పాటు క్యాంపు చేసినట్లు ఆమె తెలిపారు. అర్హులైన దివ్యాంగులు 50 శాతం రాయితీతో కూడిన బస్పాసులతో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ,డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చునని ఆమె తెలిపారు. ఒక్కొక్క కార్డుకు అయ్యే ఖర్చును తానే భరిస్తూ ఉచితంగా పాసులు పంపిణీకి సహకరించిన ఏఎంసీ డైరెక్టర్, బీసీ సంఘం నాయకులు పుల్లారావును ప్రత్యేకంగా అభినందించారు. సుదూర ప్రాంతమైన సత్తుపల్లి కి వచ్చి దివ్యాంగులు బస్సు పాసులు తీసుకోవడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయం కావడంతో తమ స్వగ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా దివ్యాంగులందరికీ బస్ పాసులు అందించాలని సంకల్పంతో ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించిన పుల్లారావును పలువురు దివ్యాంగులు, గ్రామస్తులు అభినందించారు. 61 దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాస్ లు అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, సిబ్బంది కంచి శాంసన్, గ్రామ పెద్దలు తూము నరసింహారావు, రామ నర్సింహారావు, చప్పిడి.నరసింహారావు,గోసు.కృష్ణారావు, రాయి నాగేశ్వరరావు, పరిగడుపు బాబురావు, కె యాలాద్రి, భారతి రాజా, పి వెంకటేశ్వర్లు (మేస్త్రి) మహేష్, జగదీష్, ఎల్ నాగేశ్వరరావు, పలువురు గ్రామస్తులు దివ్యాంగులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏరియాలో జిఎం

# అధ్యక్షతన రెండవ స్ట్రక్చర్ కమిటీ మీటింగ్

కొత్తగూడెం టౌన్ మార్చి19 ( తెలంగాణ పత్రిక)బుధవారం సాయం కాలం నాలుగు గంటలకు కేజీఎం ఏరియా లో రెండవ స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ జియం అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది ఈ స్ట్రక్చర్ కమిటీలో గుర్తింపు సంఘం నాయకులు కేజీఎం ఏరియా బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ కామ్రేడ్ జే గట్టయ్య సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ సముద్ర సుధాకర్ మరియు పివికే ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ హుమాయున్ స్ట్రక్చర్ కమిటీలో హాజరై పలు సమస్యలు అనగా1, జీకే ఓ సి నుండి సత్తుపల్లి కి పర్మనెంట్గా లేక డిప్యూటేషన్ పై వెళ్లిన వారిని తిరిగి జీకే ఓ సి కి తీసుకు రావాలి 2, రుద్రంపూర్ డిస్పెర్సరి నందు మహిళా వైద్యాధికారి నియమించవలెనని మరియు ఫిజియోథెరపీ ని ఏర్పాటు చేసి వాటికి సంబంధించిన పరికరములు ఏర్పాటు చేయాలి 3, ఏరియా వర్క్ షాప్ మరియు ఏరియా స్టోర్స్ నందు బరువైన సామాగ్రిని లేపుటకు ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలి 4, ఆర్ సి హెచ్ పి నందు దీర్ఘకాలంగా యాక్టింగ్ చేయుచున్నవారికి ఆయా డెసిగ్నేషన్లపై ప్రమోషన్ ఇవ్వగలరు5, కిష్టారం ఓసి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని 51 రోజు ముందుగానే సాధించినందుకు సూపర్వైజర్లకు ఉ



ద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలి6, గౌతమ్ పూర్ కాలనీలో ఉంటున్న కార్మికులకు ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి 7, జేవియర్ సిహెచ్ పి నందు పనిచేయు ఉద్యోగులకు వెహికిల్ సెడ్ నిర్మించాలి8, పీవీకే ఉద్యోగులకు సరియైన విధంగా మోటార్ సైకిల్ షెడ్ నిర్మించాలి అని తదితర డిమాండ్లపై జిఎంతో చర్చించడం జరిగినది వాటిపై జిఎం సానుకూలంగా స్పందించానారు

# ఆటో డ్రైవర్ల హామీలను నెరవేర్చాలి

### పినపాక మండల తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి



పినపాక, మార్చి 19(తెలంగాణ పత్రిక)పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని ఆటో అడ్డాను పినపాక మండలం తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డిహొ బుధవారం నాడు సందర్శించి ఆయన ఆటో కార్మికులతో కాసేపు మాట్లాడటం జరిగింది వారు కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో అన్ని విధాలుగా నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందర ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు క్రియేటర్ 12000 బృతి ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతి జిల్లా కేంద్రంలో ఆటోనగర్ నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆటో డ్రైవర్లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాము కన్నయ్య సురేందర్ శంకర్ ప్రసాదు సతీష్ శ్రీను, ఆటో కార్మికులు తదితరులు ఉన్నారు.

# భద్రాద్రి జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమిళ్ళ శంకర్ కు సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్19 మార్చ్ ( తెలంగాణ పత్రిక) ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ ఈ జిల్లాలో బీసీల సంక్షేమం కోసం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ ని సాధించడానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెల్ల శంకరన్న అలుపెరుగని పోరాటాలు చేశారని ఎన్నోసార్లు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు అనేకసార్లు ధర్నాలు చేశారని వారి పోరాట ఫలితంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిన్న జరిగిన శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుని ఆమోదింప చేశారని తెలియజేస్తూ బీసీల ఆరాధ్య దైవం కురుమేల్లా శంకరన్న ని సన్మానించడం చాలా గర్వంగా ఉన్నదని తెలియజేశారు అనంతరం కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ మా యొక్క పోరాటాలని గుర్తించి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి వీరబాబు ని అభినందించారు



రాబోయే బీసీల రాజ్యంలో కాబోయే నాయకుడు పసుపులేటి వీరబాబు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొప్పుల రమేష్ తంగళ్ళపల్లి సందీప్, ముత్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణకు నిరసిస్తూ జిల్లా

# ప్రజాప్రతినిధులను అడ్డుకుందాం




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 19): ఖమ్మం మార్చి 19 రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ నిరసిస్తూ జిల్లా వ్యాప్త ఉద్యమం మృదుతం చేద్దాం మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య తెలిపారు ఎస్సీ వర్గీకరణకు మాట్లాడకుండా ఉన్నా పదవులు అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులు లకు ఈసారి జరగబోవు ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపాలిటీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని పేరం మల్లయ్య కోరారు గతంలో ఒక ముఖ్యమంత్రి అతి ఉత్సాహం చూపించి రాష్ట్రంలో లేకుండా పోయాడు అదేవిధంగా ఈ పాలకులకు అదే గతి పడుతుందని వారు హెచ్చరించారు దేశవ్యాప్తంగా ఎస్సీలను ఎనగదొక్కేందుకు కుట్ర జరుగుతుందని ఇది మోడీ తత్తులైన సీఎం రేవంత్ రెడ్డి మరియొక సీఎం చంద్రబాబు నాయుడు ఎస్సీ సామాజిక వర్గాలను విభజించడం తగదన్నారు ఎస్సీ కులాల మధ్య వివాదం రేపేందుకు క్షేత్రస్థాయిలో కుట్ట జరుగుతుందన్నారు ఈ వర్గీకరణ బిల్లును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమర్ధించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి దోతుల వెంకన్న యువజన నాయకుడు పోతురాజు కమలాకర్ ప్రచార కన్వీనర్ పాగా యోనా తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

# కొప్పుల రమేష్ మాదిగ కి ఘన సన్మానం

కొత్తగూడెం క్రైమ్ రిపోర్టర్ మార్చి 19( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. బీసీ సంక్షేమ సంఘం ఆఫీసులో. ఈరోజు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. కొప్పుల రమేష్ మాదిగని, ఘనంగా సన్మానించిన, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజర్ సెక్రెటరీ పసుపు లేటి వీరబాబు ఆధ్వర్యంలో, ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రజా పాలన ప్రభుత్వంలో. ఎస్సీ రిజర్వేషన్ అమలు చేసినందుకు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో. ఎస్సీ వర్గీకరణ సాధించినందుకు. ఎస్సీలను ఏ బి సి. విభజించి రిజర్వేషన్ చేసినందుకు గాను. రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారి మంత్రివర్గ అనుచరులతో. కలిసి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకుగాను. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో. వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ. రేపు రానున్న రాజుల్లో ఎస్సీలకు. వర్గీకరణ ఫలాలు అందే విధంగా. 59 కులాలకు గాను. ఫలాలు అంతే విధంగా చర్ల తీసుకోవాలని. ఎస్సీ కార్పొరేషన్ లో. లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా చర్య తీసుకోవాలని. ఈ సభ ముఖంగా వారు తెలియజేస్తున్నారు. రానున్న



రోజుల్లో. కాంగ్రెస్ పార్టీ మరో ఐదేళ్లు. ముందుకు సాగే విధంగా. కాంగ్రెస్ పార్టీకి చేతులుగా వాదులుగా ఉంటామని. ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వానికి. ఎల్లవేళలా అండదండ ఉంటామని. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో. ఎస్సీలకు పెద్దపీట వేస్తారని. ఎస్సీలు జనాభా ఉన్న కాడ. సర్పంచులు గాని ఎంపీటీసీలు అయితే గాని జెడ్పిటిసిలు అయితే గాని వాళ్లకి అవకాశం కల్పించాలని. ఈ సందర్భంగా వారు తెలియజేస్తున్నారు.

## సునీతా విలియమ్స్ కు హృదయపూర్వక

# శుభాకాంక్షలు - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 19): తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమిమీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ కు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధన రంగంలో విశేష సేవలు అందించిన సునీతా విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని నామ నాగేశ్వరరావు అన్నారు. సునీతా విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్ మరియు స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. సునీతా విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులకు, వ్యోమగాములకు, యువతకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.





# శ్రీ సాయిబాబా మందిరం 25వ వార్షికోత్సవము సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 19): ఖమ్మం సారధినగర్ శ్రీ సాయి జ్ఞాన మందిరం 25వ వార్షికోత్సవము సందర్భముగా బాబా వారికీ ప్రత్యేక పూజాలు , కాకడ హారతి , పంచామృతాభిషేకము అనంతరం అలంకరణ , సాయి ఏకనామ సంకీర్తన , సహస్ర నామార్చన , మధ్యాహ్న హారతి అనంతరం 48వ డివిజన్ పట్టణ కార్యవర్గ సభ్యులు అల్లె సాయి కిరణ్ – రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ పూనకొల్లు నిరజ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదు రమేష్ రెడ్డి , పాల్గొని ప్రారంభించారు . సుమారుగా 2000 నుండి 3000 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు . ఈ సందర్భంగా వచ్చిన అతిథులను శాలువాల తో సత్కరించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొజడ్ల సత్యనారాయణ , కార్పొరేటర్ కన్నెం లక్ష్మీ ప్రసన్న , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య , మాజీ వైస్ చైర్మన్ కంకిపాడు శ్రీనివాస్ , బాణా లక్ష్మణ్ , మేచినేని రామకృష్ణ , శ్రీనివాస్ నాయక్ , జహీర్ , శివ , సారంగపాణి , బాలాజీ తదితరులు పాల్గొన్నారు .





# వాస్తవాలను ప్రతిబింబించని తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

కొత్తగూడెం టౌన్ మార్చి 19( తెలంగాణ పత్రిక)మార్చి 19 కొత్తగూడెంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలను ప్రతిబింబించేదిగా లేదని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఈ బడ్జెట్లో తగిన శ్రద్ధ కనబరచలేదని, నిధులు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీలను సమర్ధవంతంగా అమలు చేయడానికి కేటాయించిన నిధులు ఏ మేరకు సరిపోతాయి అని ప్రశ్నించారు. 30 లక్షల మంది ఇందిరమ్మ గృహాలకు దరఖాస్తులు చేసుకొని ఉంటే కేవలం నాలుగున్నర లక్షల మందికి మాత్రమే సరిపడా నిధులు కేటాయించినట్టుగా బడ్జెట్లో ప్రతిపాదించారు. 40 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఉంటే వారికి 12 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పి కేవలం ఐదున్నర వేల మందికి మాత్రమే నిధులు విడుదల చేస్తున్నట్టుగా ప్రతిపాదించారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదని అన్నారు. సంక్షేమ రంగాన్ని విస్మరించేదిగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. విద్యారంగానికి గతం కంటే 2% తగ్గించి బడ్జెట్లో ఏడు శాతం మాత్రమే పెట్టారని బడ్జెట్లో కనీసం 30% నిధులు కేటాయించాలని, వైద్య రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలేదని, విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం ఆధీనంలో




ఉంచాలని ప్రజల యొక్క ఆకాంక్షను తెలంగాణ బడ్జెట్లో విస్మరించిందని ఆరోపించారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం, ఉద్యోగ భద్రత కోసం గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునే విధంగా ఈ బడ్జెట్లో కేటాయింపులు లేవని అన్నారు. 2500 సబ్సిడీ నిధులు సరిగా కేటాయింపు జరగలేదని అన్నారు. కామారెడ్డి లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు? మైనారిటీలకు కేవలం నామమాత్రపు నిధులు కేటాయించారని, మొత్తంగా చూసినప్పుడు ఈ బడ్జెట్ ఊహల్లో లెక్కలు ఉన్నాయని, ఆచరణ సాధ్యం కానీ గత హామీలు ఈ బడ్జెట్ లో ప్రతిబింబించాయని ఈ బడ్జెట్ వాస్తవాలకు విరుద్ధంగా ఉంది అని ఇటువంటి బడ్జెట్ పెట్టడం ద్వారా ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు.

# బీసీ బిల్లు పై హర్షం వ్యక్తం చేసిననాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి రమణ నాయి



చర్ల మార్చి 19 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు కార్పొరేషన్ ద్వారా రూ 6 వేల కోట్లు రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా చర్ల మండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు, బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తోటపల్లి రమణ నాయి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుల వృత్తిపై కేవలం నాయీ బ్రాహ్మణులకే హక్కును కల్పించాలని, నాయి బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని కించపరిచే పదాలపై నిషేధించే విధంగా జీవో ఒకటి కావాలని కోరడమైనది నాయి బ్రాహ్మణు పేదలకు ఇలాంటి ప్రోత్సాహకరమైన సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకు వచ్చినటువంటి పథకం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేస్తున్నాం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలో ఉన్నందున సమస్యలను పరిష్కరించుకునే ది శగా అడుగులు వేయనున్నట్లు తెలిపారు. నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఏ ర్పాటుకు త్వరితగతిన ఏర్పాటు చేసే దిశగా ఉందని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. చర్ల మండలం నాయి బ్రాహ్మణ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, బీసీ జాతీయ సంక్షేమ సంఘం తరఫున కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం.

గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల పరిధిలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. పద్మజ మాట్లాడుతూ పాఠశాల స్థాయే భవిష్యత్ తరాలకు పునాది అని పది పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐతరాజు గిరి వర్ధన్, వెంకటరామిరెడ్డి, వెంకటేష్, హేమలత, సుధారాణి, లావణ్య, సాయి శశాంక్ , భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి



తెలంగాణ పత్రిక ఖమ్మం/తల్లాడ, మార్చి 19తల్లాడ మండల అన్నారుగూడెం ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని అందజేసింది. బుధవారం నాడు అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గిరిజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై పరీక్షా సామాగ్రి అందజేసారు. ఖమ్మం జిల్లా విద్యారంగంలొ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ట్రస్ట్ చేయూత అందిస్తుందని దామోదర ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదాదేవి, మురళీకృష్ణ, స్వరాజ్యలక్ష్మి, రత్నకుమారి, రామకృష్ణ స్వామి, లాల్సయ్యద్, ఇమ్మాన్యుల్ రాజు, రామారావు, గోపాలరావు, వింధ్యాధర, శ్రీదేవి, రాములు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెడ్డి బిజినెస్ గ్రూప్ డైరీ ని కిక్కిరెడ్డీ ఈశ్వర్ రెడ్డి అందజేసిన ఖమ్మం జిల్లా అధ్యక్షులు



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 19): రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎల్ఐ సి ఎండిఆర్టి ఏజెంట్ ,కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ హెల్త్ ప్లానర్ నలబోలుప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కల్లూరు మండలం నారాయణపురం చెందిన కిక్కి రెడ్డి ఈశ్వర్ రెడ్డి మంచి మనసున్న మనిషి అని కొరివి వీరభద్ర స్వామి భక్తుడు అని మరియు అతను స్వయంగా కష్టపడుతూ దశలవారీగా ఎదుగుతూ ఉన్న దాంట్లో సాటివారికి సాయం చేస్తూ ముందు కు వెళుతున్న మనిషి అని ఒక ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీలో జాబ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు అని అతన్ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కిక్కిరెడ్డి భద్ర రెడ్డి ,కిక్కిరెడ్డి పద్మా రెడ్డి, కిక్కిరెడ్డి వేదాంత రెడ్డి మరికొంత పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా




కల్లూరు మార్చి19(తెలంగాణ పత్రిక)కల్లూరులోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ కల్లూరు మండలంలో గత ఎనిమిది నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని లేనిచో దశల వారి ఆందోళన చేస్తామని వేసవికాలం తీవ్రత దృష్ట్యా పని గంటలు మార్చాలని ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలు చెల్లించాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో చంద్రశేఖర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో వేము రాంబాబు ,సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు ,మండల గౌరవ అధ్యక్షులు శేషగిరిరావు పంచాయతీ కార్మికులు అరిగల బసవయ్య, ఏలూరి శ్రీను, కోలా వెంకట్ నరసయ్య, జమలమ్మ ,నాగేశ్వరరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎర్రగుంట జామే మసీద్ నందు మారగాని శ్రీనన్న ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 19 ( తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జామే అన్నపురెడ్డిపల్లి మండల పరిధి ఎర్రగుంట మసీదులో ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన నెల సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు, శివాలయం పునర్నిర్మాణ వ్యవస్థాపకులు శ్రీ మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు,పెద్దలకు,ఉపవాసాలు చేస్తున్న ముస్లిం లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమం పాల్గొన్న ఎంఎస్ఆర్ యూత్ సభ్యులు చల్లా. రమేష్, ఇనపనూరి రాంబాబు, చిట్టి బొమ్మల బాబు, షేక్ దస్తగిరి , షేక్ అమీర్ , షేక్ షరీఫ్ , షేక్ వహిద్, షేక్ మాసూద్ అలీ, సయ్యద్ అహ్మద్, షేక్ అక్మల్ఎర్రగుంట ముస్లిం పెద్దలు, సోదరులకు తదితరులు పాల్గొన్నారు..

# విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించుటకు జాబు మేళ

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 19మార్చ్ ( తెలంగాణ పత్రిక) తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), తెలంగాణ ప్రభుత్వం లోని కార్మిక, ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖ క్రింద ఒక రెజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ వారి అధ్వర్యంలో ది. 21-03-2025 నాడు ఉదయం 10.00 గంటలకు ప్రభుత్వ ఐ.టి.ఐ. కొత్తగూడెం నందు, క్రింది విద్యార్హతలు కలిగిన అబ్యర్థులకు విదేశాలలో ఉపాది అవకాశాలు కల్పించుటకు జాబ్ మేలా కు హాజరు కావలసినదిగా కోరడమైనది. సిరామిక్ కాస్టర్ (కనీసం 2 సంవత్సరాల అనుభవం లేదా సిరామిక్ సెంటర్ నుండి శిక్షణ సర్టిఫికేట్ అవసరంతో 10వ తరగతి ఉత్తీర్ణత), జూనియర్ ప్రాసెస్ ఆపరేటర్ (ఐ టి ఐ తప్పనిసరి), ప్రెస్ మెకానిక్ (మెకానికల్ డిప్లొమా), పాలిషింగ్ మెకానిక్ (ఐ టి ఐ /మెకానికల్ డిప్లొమా), డిజైనర్ (సిరామిక్స్లో డిప్లొమా), ప్రొడక్షన్ సూపర్వైజర్ (సిరామిక్స్లోబి ఇ ), బాడీ ప్రిపరేషన్ ఇన్ ఛార్జ్ (సిరామిక్స్లో డిప్లొమా), ఫోరిఫ్ట్ ఆపరేటర్ (సంబందిత లైసెన్స్ అవసరం), షావెల్ ఆపరేటర్ (సంబంధిత లైసెన్స్ అవసరం) యూఏఈ లో ఖాళీలు ఉన్నాయి. పేర్కొన్న ఉద్యోగ పాత్రలకు దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు 18-40 సంవత్సరాల మధ్య ఉండాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకొనవలసినదిగా ప్రభుత్వ ఐ.టి.ఐ. కొత్తగూడెం



పత్రిక ప్రకటన

Principal
Government I.T.I

ప్రధాణాచార్యులు మరియు భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా లోని ప్రభుత్వ/ ప్రైవేట్ ఐ.టి.ఐ నోడల్ ఆఫీసర్ శ్రీ జి.రమేష్ తెలియజేసారు

# రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 19మార్చ్ ( తెలంగాణ పత్రిక)తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ కి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించడం జరిగింది హైదరాబాద్ దిల్కుశ గెస్ట్ హౌస్ లో రెండు రోజుల పర్యటనలో భాగంగా నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ శ్రీ వడ్డేపల్లి రామ చందర్ హైదరాబాదులో రెండు రోజులపాటు హియరింగ్ డేట్ నిర్వహించడం ప్రత్యేకంగా కోర్టు నిర్వహించడం జరిగింది. ఈ హియరింగ్ సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలని ఔట్సోర్సింగ్ వ్యవస్థ వల్ల ఔట్సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యాలు కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులను నిలువుగా దోపిడీ చేస్తున్నాయని వెంటనే ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు అన్నిటిని రద్దు చేయాలని ప్రభుత్వమే నేరుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులందరినీ ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి మన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు అందరికీ న్యాయం చేయాలని కోట శివశంకర్ నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ శ్రీ వడ్డేపల్లి రామచందర్ కి వినతి పత్రం అందించడం జరిగింది అదేవిధంగా సింగరేణిలో ఇంటర్నల్ అభ్యర్థులతోనే ఉద్యోగాలన్నీ నింపుతున్నారని దీనివలన చదువుకున్న నిరుద్యోగులకు చాలా అన్యాయం జరుగుతుందని 1:3 ప్రకారం ఇంటర్నల్ ఎక్స్టర్నల్ ఉద్యోగ నియామక భర్తీ జరగాలని ఇంటర్నల్ ఉద్యోగులకి వయస్సు 40 సంవత్సరాలు పెంచినట్టు ఎక్స్టర్నల్ అభ్యర్థులకు కూడా ఉద్యోగ అర్హత 40 సంవత్సరాలు పెంచాలని తద్వారా తెలంగాణలో నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ శ్రీ వడ్డేపల్లి రామచందర్ కి ఈ రెండు విషయాలపై వినతి పత్రాలు అందించడం జరిగింది....

## సమాచారం ఇస్తే కుదరదు

# అంటున్న రెవెన్యూ అధికారులు

**- రెవెన్యూ అధికారులకు వివరాలు తెలవదట..?-ముదిగొండ హైవే రోడ్డు పక్కన దర్జాగా కొనసాగుతున్న భూమి అభివృద్ధి పనులు..?- రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం అంటున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ -ఫిర్యాదు చేయకుంటే మేము చర్యలు తీసుకో-ప్రదేశం స్పష్టంగా తెలవదు..! వెళ్లి పరిశీలిస్తాను- మండల తహసీల్దార్ సునీత ఎలిజిబెత్ వివరణ- ప్రదేశానికి వచ్చి మీడియా ప్రతినిధులు చూపించాలట..- ముదిగొండ మండలంలో రెవెన్యూ అధికారులనిబంధనలు..- సమాచార చట్టం ద్వారా దరఖాస్తు చేసిన అందని వివరాలు**



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం:ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ ముదిగొండ రెవెన్యూ పరిధిలోని నేషనల్ హైవే రోడ్డు పక్కన ఓ కంకర మిల్లు కు సుమారు వంద మీటర్ల దూరంలో ఓ గుట్టను గుల్ల చేసి భూమి అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఎటువంటి అనుమతులు లేకుండా భూమి అభివృద్ధి పనులు చేస్తున్నారు ఇంతకీ పట్టా భూమ అసైన్మెంట్ బూమి నా అనే నేపథ్యంలో భూమి అభివృద్ధి చేసే కొందరు ఎటువంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్లకు పాల్పడినట్లు పలువురు ప్రజలు రైతులు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కాగా ఆ భూమి కి సంబంధించిన వివరాలను కోరేందుకు ప్రయత్నించగా ఫిర్యాదు చేయండి ఆ లొకేషన్ ఎక్కడ అంటూ పలుమార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వివరాలు అడగడం విశేషం. మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా పని చేస్తూ ముదిగొండ సమీపంలోని కంకర్ మిల్లు పరిసర ప్రాంతంలో నేషనల్ హైవే రోడ్డు సమీపంలో ఈ వ్యవహారం జరుగుతున్న తీరు పలుమార్లు దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి ప్రయోజనం లేకుండా ఉన్నదని కొందరు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక తహసిల్దారును పత్రిక ప్రతినిధి వివరాల కోరగా ఎక్కడ భూమి ఏ విషయం మీరు చెప్పేది అవును నిన్న ఫిర్యాదు చేశారు. లక్ష్మీపురం కాదా అంటూ మీడియాను ఎదురు ప్రశ్నించిన నేపథ్యం. ఫిర్యాదు చేసి ఆ ప్రదేశానికి రావాలని తహసీల్దార్ సూచించడం విశేషం. కాగా ఈ విషయంపై తహసీల్దారును ప్రశ్నిస్తూ మీడియా ప్రతినిధులు ఎలా ఫిర్యాదు చేస్తారు మేడం అని అడగగా అవును మాకు ఎలా తెలుస్తుందని అన్నారు. కాగా సమాచార హక్కు చట్టం ద్వారా భూమి వివరాలు కోరిన ఓ దరఖాస్తుదారునికి పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించగా సమాధానం దాటవేశారు. కాగా గత పది రోజులుగా భూమి అభివృద్ధి పనులు చేస్తున్న నేపథ్యంలో పత్రికలు గోషిస్తున్న కనీసం ప్రదేశానికి రెవెన్యూ అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించిన పాపాన పోలేదని పలువురు రైతులు ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం సర్వే నెంబర్లు రెవెన్యూ వివరాలను కూడా అందించేందుకు అధికారులు నిరాకరించడం పట్ల పలు అనుమానాలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా విశ్వసనీయ సమాచారం ప్రకారం భూమి అభివృద్ధి ప్రదేశానికి రెవెన్యూ అధికారులు వెళ్లినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ యధావిధిగా భూమి అభివృద్ధి పనులు జరగడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భూమికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని కనుమూరు మండల ప్రజలు కోరుతున్నారు.

# - కప్పల బంధం గ్రామం లో జాతరకు ముస్తాబవుతున్న అంకమ్మ దేవాలయం

కల్లూరు మార్చి 19 (తెలంగాణ పత్రిక): మండల పరిధి కప్పల బంధం గ్రామం లో బత్తులపల్లి గ్రామం వెళ్లే రోడ్డు లో గల అంకమ్మ అమ్మ వారి జాతరకు వివిధ రకాలుగా హంగూ ఆర్భాటాతో అంకమ్మ దేవాలయం ఇప్పటికే భక్తులను ఆకట్టుకుంటుంది సుమారుగా ఈ దేవాలయం 20 నుండి 25 సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని ఇక్కడ ఈ దేవాలయం ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు కూడా జరుపుకుంటామని కమిటీ సభ్యులు మీడియాతో అన్నారు ఈ ఉత్సవ జాతరకు మండలంలో గ్రామ గ్రామం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని వారు తెలిపారు ఈ ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కి ఈ ఆలయాన్ని ప్రభుత్వ గుర్తింపు ఆలయంగా చేయమని మట్టా కు తెలిపినట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఇట్టి విషయంపై డాక్టర్ మట్ట సానుకూలంగా స్పందించి దేవాదాయ శాఖ అధికారులను కప్పల బంధం గ్రామం లో ఉన్నటువంటి అంకమ్మ దేవాలయం వద్దకు అధికారులు వచ్చారని వారు తెలిపారు అందులో భాగంగాఈ అంకమ్మ తల్లి మీద ఉన్న పూర్తి విశ్వాసం ఏమిటంటే ఏమన్నా మొక్కులు ఉంటే ఈ అంకమ్మ తల్లి దేవస్థానంలో మొక్కుకున్న వారికి మొక్కుకున్నంత మేలు



భక్తులకు జరుగుతుందని కమిటీ వారు తెలిపారు ఈ జాతర ఏప్రిల్ 9 వ తారీకు నుండి ఏప్రిల్ 15 వ తారీఖు వరకు ఈజాత వేడుకలు జరుగుతాయని వివిధ గ్రామాల నుండి భక్తు లు వేలాదిగా తరలి రావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అంకమ్మ దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రూప్ - 1 పరీక్షా ఫలితాలలో మంచి మార్కులను సాధించిన ఇల్లందు ఎస్ఐ సందీప్ ను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 19 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసిన గ్రూప్ వన్ పరీక్ష ఫలితాలలో 502.5 మార్కులను సాధించిన ఎస్సై సందీప్ ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గ్రూప్ - 1 పరీక్షలకు హాజరయ్యి మంచి మార్కులు సాధించినందుకు గాను సందీప్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కష్టపడుతున్న ఎస్సై సందీప్ భవిష్యత్తులో కూడా మంచి విజయాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంబరాలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 19 తెలంగాణ పత్రిక అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్సా వెంకట్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మరియు మంత్రులు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఎస్సీ కులాల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేముల రమణ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు మల్లెల నరసింహారావు, దుబ్బకుల రాము, మరకాల లక్ష్మారెడ్డి వీరబోయిన నాగేశ్వరరావు కట్ట శివ చల్లా వెంకట్రావు మరియు ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అధిక రుసుము వసూలు చేస్తే చేస్తే చర్యలు తప్పవు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 19 యాదాద్రి భువనగిరి జిల్లా ఈ - జిల్లా మేనేజర్ యన్.సాయి కుమార్ బుధవారం రాజపేట మండలంలోని పలు మీసేవ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నూతనంగా చేపట్టిన పథకాల గురించి మీసేవ కేంద్రాల నిర్వహకులకు తగు సూచనలు,సలహాలు ఇచ్చారు. ప్రజలు నిర్ణీత రుసుము చెల్లించి మీ సేవని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవని మీసేవ నిర్వాహకులను హెచ్చరించారు.

# బీసీ కులగనన ఏర్పాటు మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తుర్కపల్లి, మార్చ్ 19 (తెలంగాణ పత్రిక)కామారెడ్డి డిక్లరేషన్ బీసీ కుల గణన ఏర్పాటు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తుర్కపల్లి మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డాక 15 నెలల్లోనే 42% బిసి కులగనన, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎప్పుడు పేదవారికి అండగా ఉంటుందని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు పట్టు నాయక్, ఎలగల వెంకటేష్, గడ్డమీది నిఖిల్ గౌడ్ , రామగొని ప్రవీణ్ కుమార్, సుధాకర్ నాయక్, దేవరుప్పల మల్లేష్ ,ఇంద్ర బాలకృష్ణ, కిషన్, బేతాళ సాయి, తదితరులు పాల్గొన్నారు.



## కిసాన్ సెల్ అధ్యక్షుడుగా నర్రా శీపాల్ రెడ్డి నియామకం



మునగాల – ప్రతినిధి, మార్చి 19, (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షున్ని ఎంపిక చేశారు. మండలంలో గల ముకుందాపురం గ్రామానికి చెందిన నర్రా శీపాల్ రెడ్డికి కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శీపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన రైతులకు అందే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి బసవయ్య, ఐఎన్టిసి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెనేపల్లి వీరబాబు, జల్లా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి : ఎంఈఓ



మునగాల – ప్రతినిధి, మార్చి 19 (తెలంగాణ పత్రిక)విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తాడువాయి తండలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగాలంటే విద్యా బోధనలో మార్పు రావాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. హాజరు పట్టీలను పరిశీలించారు. విద్యార్థులు చదువుతున్న తీరును ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. వారు రాస్తున్న నోటు పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నెమ్మాది ఉపేందర్, అమరగాని సరిత పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ ఒక శిఖరం



మార్చి 19 తెలంగాణ పత్రిక మందకృష్ణ మాదిగ ఒక శిఖరం అని ఎంఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం లో మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేసి వారు మాట్లాడారు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదంతో బిల్లు పాస్ అవ్వడం ద్వారా ఎస్సీ వర్గీకరణ జరిగింది అని 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించామని అన్నారు. మాదిగల ఆరాధ్య దైవం మన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. మందకృష్ణ మాదిగ పేరు భవిష్యత్తులో చిరస్మరణీయంగా నిలిచిపోయేలా పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజ్ మాదిగ, గంధం పాండు, గుండెపంగు రమేష్, కత్తి భగత్, యలమర్తి ఉపేందర్, క్రైస్తవ నాయకులు మాదాస్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆనాడే ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం సర్వాయి పాపన్న గౌడ్

యాదాద్రి జిల్లా భువనగిరి ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 19మొఘల్ చక్రవర్తి అయిన ఔరంగజేబు కు ముచ్చెమటలు పట్టించి తెలంగాణను బానిస సంకెళ్లనుండి విముక్తిగావించిన వీరుడు సర్వాయిపాపన్న గౌడ్.అటువంటి వీరుడు జన్మించిన జిల్లా ప్రస్తుత జనగాం జిల్లాకు సర్వాయిపాపన్న జిల్లాగా నామకరణము చేయాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌండ్లొళ్ల శివకుమార్ గౌడ్ తెలిపారు.అదేవిధంగా ఈ నెల 21న జనగాం జిల్లాలో రాష్ట్రస్థాయి గౌడ సంఘాల సమన్వయంతో నిర్వహించే దీక్షా వేధికలో గౌడ మహాశయులు బహుజన నాయకులు పాల్గొనాలని పేర్కొన్నారు.

# ఆలేరు పెద్దవాగు పై ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేయాలి

### ఎంఎ ఇక్బాల్ సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి19 బుధవారం రోజున సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆలేరు పెద్ద వాగు పై ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ మాట్లాడుతూ.నిజాం కాలంలో నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని గతంలో అనేకసార్లు ఈ బ్రిడ్జి పై ప్రమాదాలు జరిగి అనేకమంది వికలాంగులుగా మారారని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అయినప్పటికీ మన పాలకులు ఆలేరు పెద్దవాడి పై బ్రిడ్జిని నిర్మించడంలో నిర్లక్ష్యం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఆలేరు పట్టణానికి శివారు న ఇరుకు బ్రిడ్జి వల్ల పట్టణ వ్యాపార సముదాయాలు పెరగడం కోసం ఈ బ్రిడ్జి ఆటంకంగా ఉందని ఆలేరు పట్టణానికి పెద్ద వాగు ముగింపు ప్రాంతంగా నిలిచిపోయిందని వివిధ గ్రామాల నుండి ఆలేరు పట్టణానికి వ్యాపార నిమిత్తం వచ్చే ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి దాటడం కోసం అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.బ్రిడ్జినికి అవతల ప్రభుత్వ ఆసుపత్రి ఎంపీడీవో కార్యాలయంవ్యవసాయ మార్కెట్ కార్యాలయాలకు వెళ్లేవారు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉందని అన్నారు.వృద్ధులు వికలాంగులు ఈ బ్రిడ్జి దాటాలంటే ప్రాణగండంగా ఈ బ్రిడ్జి తయారైందని ఆయన అన్నారు.సిపిఎం పోరుబాట సందర్భంగా ప్రజా సమస్యలను పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల సందర్భంగా ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఇక్కడ ప్రజలకు హామీ ఇచ్చారని వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద వాగు పై బ్రిడ్జిలు వెడల్పు చేయడం కోసం నిధులు వెచ్చించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్ బొప్పిడి యాదగిరి కాసుల నరేష్ చెక్క పరశురాములు మోరిగాడి లక్ష్మణ్ ఎండి మతిన్ యాసారపు ప్రసాద్ ఎండి ఖలీల్ మాదాను నవీన్ కటకం సుదర్శన్ ఎండి అమీర్ బర్ల సిద్ధులు ఘనగాని రాజు గాడిపెల్లి ప్రశాంత్ మోరిగాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ హెల్త్ సెంటర్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### - ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలి:జిల్లా కలెక్టర్ హనుమంతరావు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 18:ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రోజు వలిగొండ మండలం లో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు.ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు.ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు,సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మానస సీనియర్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది.జగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.జగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బంది ని ఆదేశించారు.ఆసుపత్రి కి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా ఒక్క డెలివరీలు మాత్రమే చేశారని ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విప్లవ కెరటం మల్లు స్వరాజ్యం

### ఎండి జహంగీర్,సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 19:వీరనారీమని మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగింది.స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి అరుణాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే నిజాం,భూస్వామ్య దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా గెరిల్లా శిక్షణ పొంది శత్రువును తుదముట్టించిన ఘనశీలి స్వరాజ్యం గారని అన్నారు. కఠినమైన నిర్భందాన్ని సైతం లెక్కచేయక ఎందరికో ఆదర్శ%శీ%గా నిలిచారు.ప్రజాప్రతినిధిగా శాసనసభను వేదికగా చేసుకొని గళమెత్తి గ్రామాల అభివృద్ధికి బాటలు వేశారు.నేటి తరానికి స్వరాజ్యం గారి జీవితం ఎంతో ఆదర్శమని వారు అన్నారు.వీరితోపాటు కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,గడ్డం వెంకటేష్, సిపిఎం తుర్కపల్లి మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండమడుగు నాగమణి,%ూచీవీ% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటెపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు,రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, ప్రజానాట్యమండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రంజాన్ తోఫా నిత్యవసర సరుకులు పంపిణి




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 19పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైద రాబాద్,వారి సౌజన్యంతో బుధవారం యాదాద్రి భువనగిరి,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని,ఇస్లాంపూర మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాగృతి విద్య సంస్థ ల అధినేత డా,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాల సంక్షేమాన్ని దృష్టియం దుంచుకొని స్వచ్ఛందంగా నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్ ల సేవలను గుర్తించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.దీనికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు.అనంతరం మైనార్టీ వెల్ఫేర్ సొసై టీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ.నిరుపేద ముస్లింలకు,అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరా బాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సహకా రంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు.ప్రతి ఏటా లాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ వారి సౌజన్యంతో పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాల కు ఒక్కొక్కరికి 1500 రూపాయల విలువ గల రెండు లక్షల రూపాయల విలువ గల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.తమ పై ఎంతో నమ్మకంతో ప్రతి ఏటా భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ కు ఈ సందర్భంగా ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియక్ అహ్మద్ లు కృతజ్ఞతలు తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించా లన్నదే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.ఇస్తియాక్ అహ్మద్,ఎండీ కామ్రాన్ హుస్సేన్ ఎండీ.మొఖ్తా ఎండీ సలీం,సయ్యద్ షకీల్ ఖాజాపాషా,కాఏరా నాజ్ రిదా నాజ్,ఇమ్రాన్ ఖాన్ మొఖ్తార్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం పోరాటాలు యువతకు మార్గదర్శకం



మునగాల – ప్రతినిధి, మార్చి 19, (తెలంగాణ పత్రిక)తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ నాయకులు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భారతదేశానికి సమాజ మార్పులలో మహిళల హక్కుల పరిరక్షణలో అగ్రగామిగానిలిచి సమాజానికి ఆమె చేసిన సేవలకు అందరి మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారు. చిన్నతనంలోనే ఆమెకు సమాజసేవ పట్ల నిబద్ధత ఏర్పడింది పేదల హక్కులు కాపాడటమే కాకుండా మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు ఆమె చేసిన ఉద్యమాలు నిర్వహించిన పోరాటాలు యువత కోసం చేసిన కార్యాలు మన అందరికీ మార్గదర్శకంగా నిలిచాయి ప్రతి మహిళా ప్రతి పేదవాడు సమాజంలో సమాన హక్కుల పొందాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ , రేణుకా, నాగమ్మ, మణెమ్మ , సునీత తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి : వడ్డె బోయిన వెంకటేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)రజకుల సంక్షేమానికి మరింతగా బడ్జెట్ ను పెంచాలని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ పత్రిక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2025–06 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు.ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మరియు మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు.రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు.నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి జీవనాధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నారు.కావున సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను

సవరణ చేసి రూ:1000కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇప్పటికే రాష్ట్రంలో 4000రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు.రజక వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం కోరుతుంది. మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ– ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ ధోబిఘాట్లను మరియు నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము.వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

## ప్రతి ఒక్కరూ ఆశ్రమ అభివృద్ధికి సహకరించాలి

మునగాల – ప్రతినిధి, మార్చి 19, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన గంగూరి సంతోష్ , తేజ దంపతుల కుమారుడు గుహాన్ష చౌదరి పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత సంతోష్ మాట్లాడుతూ మా బాబు పుట్టిన రోజు సందర్భంగా అనాథ వృద్ధుల మధ్యన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అలాగే గత 25 సంవత్సరాలుగా ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ సేవలు మరువలేనివి అని ముఖ్యంగా ఈ ఆశ్రమం వెలుగులోకి రావడానికి సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ క్రుషి అభినందనీయం అని ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా వార్తలు రాస్తూ ఆశ్రమం అబివృద్ధి కి దోహద పడుతున్న ఈ ప్రాంత ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారానికి ధన్యవాదాలు అని ఇలా ప్రతి ఒక్కరు స్పందించి ఈ ఆశ్రమానికి అండగా నిలిచి ఆశ్రమ అబివృద్ధి కి సహకరించాలని అన్నారు. తదుపరి సూర్యాపేట పట్టణానికి చెందిన బోలగాని మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు బిక్షపతి ఉమ దంపతులు కమల హాస్పిటల్ వారు త్రిశక్తి వనితా గ్రూప్ సహకారంతో ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైర్ మిషన్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ముత్తవరపు రమేష్, త్రిశక్తి గ్రూప్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి కృష్ణ మూర్తి, గుడుగుంట్ల విద్యాసాగర్ దంపతులు, సీనియర్ సిటిజన్స్ ఆరె రామకృష్ణ రెడ్డి, ముస్కుల గోవింద రెడ్డి ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లాకు

# రాష్ట్ర బడ్జెట్లో అరకొర నిధులే

### - ఎండి జహంగీర్,సిపిఎం జిల్లా కార్యదర్శి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 19:2025 – 26 రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లకు పైగా నిధులతో ప్రతిపాదన పెట్టారు.దీనికి సవరించాల్సిందిగా సిపిఎం డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు అరకుర నిధుల కేటాయించారని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.జిల్లాకు జీవనాధారమైన బస్వాపురం రిజర్వాయర్ గంధమల్ల రిజర్వాయర్ మూసీ ప్రక్షాళన ఈ అంశాలపై సమగ్రమైన నిధుల కేటాయింపు లేదు. మూసి ప్రక్షాళన పైభాగం తప్ప జిల్లా పరిధిలో ఎస్టిపి నిర్మాణంపై ప్రకటన లేదు ప్రజా పోరాటాల ఫలితంగా బడ్జెట్లో పెట్టిన బునాదిగాని,ధర్మారెడ్డిపల్లి కాలువల నిధుల విషయంలో ఊరట కలిగిస్తుంది.జిల్లా కేంద్రంలో పీజీ మరియు డిగ్రీ కళాశాల, చౌటుప్పల ప్రాంతంలో డిగ్రీ కళాశాల పై ఎలాంటి కేటాయింపులు లేవని గతం కన్నా విద్యారంగానికి రెండు శాతం తక్కువ నిధులు కేటాయించారని, 30% నిధులు కేటాయిస్తే తప్ప విద్యారంగానికి న్యాయం జరగదని వారు అన్నారు.ప్రైవేట్ రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు బడ్జెట్ ఉంది అని వారన్నారు.ఆరు గ్యారెంటీల్లో మహిళలకు 2500 కూతురు పెళ్లికి తులం బంగారం పెన్షన్ల పెంపుపై దాటవేశారు సామాజిక తరగతుల కేటాయింపులు ఈ బడ్జెట్ అనుకూలంగా ఉన్నాయి.బిసి మైనార్టీ డిక్లరేషన్ కు ఈ ఈ ప్రభుత్వం కట్టుబడి లేదని బడ్జెట్ సూచిస్తుందని వారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమగ్రంగా చర్చించి సవరించాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా మాదాపురం గ్రామంలో శ్రీ పద్మావతి గోదాదేవి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో ఘనంగా అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతి గోదాదేవి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం వైభవంగా వేద పండితుల సమక్షంలో, గుడి నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి తోలిపురం వెంకటరెడ్డి సోలిపురం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో,నిర్వహించినారు, స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు సమర్పించినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి సోలిపురం వెంకటరెడ్డి, జిల్లా నాయకులు కోసంగి రాములు, సోమిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్, ఎదురుల్లగూడెం సేటు కుటుంబ సభ్యులు దంపతులు మరియు,వెద పండితులు కారంపొడి నరసింహాచార్యులు, శ్రీరంగ ఫణీంద్ర చార్యులు, గోవర్ధన శ్రీరామ్ ఆచార్యులు, వెంకటరమణాచార్యులు, ప్రజలు అధిక



సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు మొక్కులు తీసుకున్నారు, కళ్యాణ మహోత్సవం వేడుకల్లో తలంబ్రాలు తెచ్చే సమయంలో కోలాటాల వేడుకలు ఆడపడుచులు దాదాపు 500 మంది వరకు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్టు

మునగాల – ప్రతినిధి, మార్చి 19, (తెలంగాణ పత్రిక)మండల పరిధిలో గల బరాకత్ గూడెం గ్రామంలో పేకాట ఆడుతున్న వ్యక్తులను బుధవారం మునగాల పోలీసులు
పట్టుకున్నారు. మునగాల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బరాకత్ గూడెం గ్రామంలో నూకమళ్ళ ముత్తయ్య ఇంటి వేప చెట్టు కింద నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లుగా నమ్మదగిన సమాచారం రాగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిబ్బంది తో కలిసి వెళ్లేసరికి వేప చెట్టు కింద నలుగురు వ్యక్తులు పేకాడుతూ కనిపించినారు. వారు పోలీసు వారిని చూసి ముగ్గురు వ్యక్తులు పారిపోగా షేక్ లాలు అనే వ్యక్తి దొరికినాడు. పరారీలో ఉన్న వారు ముక్కర అంకారావు, నూకమల్ల సుందరయ్య
,కొమ్ము వీరబాబులు గా గుర్తించారు. వీరు మధ్యాహ్నం నుంచి పేకాట ఆడుతున్నట్లుగా ఒప్పుకున్నారు. అతని వద్ద నుండి మూడు పేక బాక్సులను, నాలుగు వేల రూపాయలను, రెండు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి వారిపై కేసు నమోదు చేసినట్లు మునగాల ఎస్ ఐ తెలిపారు.

## జిల్లాలో ఆహార భద్రత నిబంధ నలు

# పకడ్బందీగా అమలు చేయాలి

### అదనపు కలెక్టర్ వీరా రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి19 బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్. మరియు జిల్లా అధికారులతో కలిసి డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.అదనపు కలెక్టర్ మాట్లడుతూ..జిల్లాలో ప్రజలకు అందించే ఫుడ్ విధానాలపై ఈ కమిటీ విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకుంది ప్రజలకు,ఆహారం అందించే హెూటల్లలోను,హాస్టల్లోనూ పాఠశాలలలోనూ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోనూ పాల కేంద్రాలలోనూ బేకరీలలోనూ,స్వీట్ హౌస్లలోనూ ఇతరత్ర కేంద్రాలలో అందించే ఆహార పదార్థాలలో ఎలాంటి కల్తీ జరగకూడదని రంగులను కానీ.నాణ్యత లోపించిన పదార్థాలను కానీ. నూనెలను కానీ కుళ్లిపోయిన పదార్థాలను కానీ కల్తీ అయిన పాలను కానీ కల్తీ అయిన సీట్లను కానీ కూరగాయలకు రంగులు అద్దడం కానీ చేసిట్లయితే చట్టరీత్యా తప్పక శిక్ష అనుభవించాల్సి వస్తుందని ప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యవంతమైనవిగా శుభ్రమైనవిగా నాణ్యమైనవిగా అందించాలి,%టంయిఖఱ ఖీూూూ×% లైసెన్స్ పొందిన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని ఆర్గానిక్ ఫుడ్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు దాని వైపు మొగ్గు చూపాలని ప్రజలు ఆ పంటలను అత్యధికంగా పండించుటకు ప్రయత్నించాలని ఆహారం కల్తీ వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు రోగాలు వస్తున్నాయి కాబట్టి ప్రజలకు అందించే ఏ తిను పదార్థాలైనా కల్తీ లేకుండా నాణ్యమైనవిగా శుభ్రమైనవిగా ఆరోగ్యవంతమైనవిగా అందించాలని లేనిచో వారిపైన చట్టరీత్యా శిక్షలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అందరి సమిష్టి బాధ్యత, సురక్షిత ఆహారం అందించడంలో అధికారులు అందర సమన్వయంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సేఫ్టీ అధికారి స్వాతి, సుమన్ కళ్యాణ్, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, వ్యవసాయ అధికారి గోపాల్,డిప్యూటీ సివిల్ సప్లై అధికారు లు రోజా రాణి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల కేంద్రంలో శ్రీ సాయి,కూరగాయలు మరియు పండ్ల హెూల్సేల్ రిటైల్ షాపు ప్రారంభం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ చౌరస్తా మెయిన్ రోడ్డులో ఈరోజు కూరగాయల మరియు హెూల్సేల్ డీటెయిల్స్ షాపు షాపు ఓనరు తెలుసూరి మల్లేశం ప్రారంభించినారు. మీడియాతో మాట్లాడుతూ మా షాపుల్లో కూరగాయలు పండ్లు హెూల్ సేల్ మరియు రిటైల్ ధరకు అమ్మబడునని షాప్ కు ఒకసారి వచ్చి సంప్రదించాలని శుభకార్యములకు ముందుగా చెబితే సప్లై చేస్తామని కస్టమర్లు కు అందుబాటులో ఉండే ధరలు ఉన్నాయని,సంప్రదించగలరని కోరుతూ మాట్లాడినారు,కుటుంబ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు



## వలిగొండ ప్రాథమిక ఆరోగ్య

# హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ


జిల్లా కలెక్టర్ హనుమంతరావు. తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చ్ 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య హెల్త్ సెంటర్ ను, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఈరోజు మూడు గంటల సమయంలో ఆకస్మిక తనిఖీ చేసినారు,రికార్డులను పరిశీలించినారు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించినా, తర్వాత సిబ్బందిలో డ్యూటీలో సమయమానం పాటించని ఇద్దరికి సోకాజు నోటీసులు ఇవ్వమని పై అధికారులకు సిఫారసు చేసినారు. రోగులనువైద్య సదుపాయము ఎలా ఉన్నది అని తెలుసుకున్నారు, పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించినారు, మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని డ్యూటీ సమయంలో అందరూ డ్యూటీలోనే ఉండే విధంగా ప్రయత్నం చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆరోగ్య సంరక్షణ కోసం పాటుపడాలని,సూచనలు ఇచ్చినారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో మరియు ఎండిఓ మరియు హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ స్వర్ణలత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగ జాతి మహాత్ముడు మందకృష్ణ మాదిగ

### - మందకృష్ణ మాదిగ చేసిన పోరాటమే మాదిగ జాతి బిడ్డల భవిష్యత్తుకు రాజమార్గం - వల్దాస్ జానీ (జె)ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం - అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షనీయం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 19(తెలంగాణ పత్రిక ) :మాదిగ జాతి మహాత్ముడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజయ్య మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్దాస్ జానీ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని తెలిపారు. మందకృష్ణ మాదిగ పేరు భవిష్యత్తులో చిరస్మరణీయంగా నిలిచిపోయేలా పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. మందకృష్ణ మాదిగ లేకుంటే ఈరోజు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందేది కాదని 30 ఏళ్ల మందకృష్ణ మాదిగ పోరాటానికి, కళా సహకారానికి అడుగులు పడిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మాదిగ మాదిగ ఉప కులాలు ఎస్సీ రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుద్దేటి ఎల్లయ్య మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, వలపట్ల దయానంద్, ములకలపల్లి రాజు, లింగస్వామి, మేడి కృష్ణ, గంటా బిక్షపతి, కొనుకుట్ల వెంకన్న, కిరణ్, సునీల్, సాగర్ ,సతీష్, నాగరాజు, సైదులు బుచ్చిబాబు, గోపీచంద్ పాల్గొన్నారు.

# కూపన్‌లు, లక్కీ డ్రాలతో నయా దందా..?

సిరిసిల్ల:వేములవాడ పోలీసు సబ్ డివిజన్‌లో దసరా ధమాక పేరుతో 'రూ.100 కొట్టు మేకను పట్టు' అంటూ జిల్లా ప్రజలకు బంపర్ ఆఫర్ స్కీంను రూపొందించామని ప్రచారం చేసుకున్నారు. మరొకరు రూ.100లతో ఒక కూపన్ కొంటే మద్యం, కోడి, మేకలను లక్కీ డ్రాలో గెలుచుకోవచ్చంటూ పథకాన్ని తీసుకొచ్చారు. వీటిని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లోని వ్యాపార కేంద్రాల్లో విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. నెల రోజుల క్రితం వేములవాడ పట్టణంలో వాహన, గృహెూపకరణాల కొనుగోలుకు నెల వారీ వాయిదాలతో



భాగస్వాములు కావాలని బ్రోచర్ ద్వారా ప్రచారం చేశారు. చేరిన వారికి ఏడాదిలో లక్కీ డ్రా తీసి వారి పేరు తగిలితే నగదు, పలు రకాల వస్తువులు అందిస్తామని అందులో పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలు ఎక్కువ కావడంతో పోలీసులు దృష్టి సారించారు. వేములవాడ పోలీసు సబ్ డివిజన్‌లో కొడుముంజ, వేములవాడ పట్టణాల్లో స్కీంలు, లక్కీ డ్రాల ప్రచారంతో మోసాలకు పాల్పడుతున్న పది మందిపై బుధవారం కేసులు నమోదు చేశారు. జిల్లాలో మూడేళ్ల క్రితం ఒక సంస్థ ఒకేసారి రూ.30 వేలు చెల్లిస్తే ఆరు నెలల తర్వాత నుంచి రూ.10 వేల చొప్పున మొత్తం లక్ష రూపాయలు మీ సొంతం చేసుకోవచ్చని భారీగా డబ్బులు వసూలు చేసింది. గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని చాలా గ్రామాల్లో చాప కింద నీరులా వ్యాపించింది. డబ్బులు చెల్లించే సమయానికి రేపుమాపు అంటూ కాలం వెళ్లదీశారు. చివరికి తాము మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. వారిపై కేసులు నమోదైనా కట్టిన డబ్బులు మాత్రం రాలేదు. రూ.5 లక్షలకు రెండు పడక గదుల ఇల్లు నిర్మించి ఇస్తామని ఓ స్వచ్ఛంద సంస్థ గ్రామాల్లో ప్రచారం చేసింది. ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. వీరి మాటలు నమ్మి చాలా మంది డబ్బులు కట్టారు. కొన్ని చోట్ల నిర్మాణాలు కూడా ప్రారంభించారు. దీంతో కొందరైతే పాత ఇళ్లను కూల్చివేసుకుని కొత్త ఇంటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. కొన్ని నెలలకు సంస్థ నిర్వాహకులు, వారి కింద పని చేసేవారు గ్రామం విడిచి వెళ్లారు. రూ.లక్షల్లో డబ్బులు చెల్లించిన వారు లబోదిబోమంటూ మధ్యవర్తులను ఆశ్రయించారు. వారు కూడా చేతులెత్తేయడంతో పలువురు ఆత్మహత్యకు యత్నించారు. దీనిపై పోలీసులు విచారణ జరిపి సంస్థ నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

## ఆలయ అభివృద్ధి దిశగా అడుగులు

సిరిసిల్ల: దక్షిణకాశీగా పేరొందిన వేములవాడ రాజన్న ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రానున్నాయి. ప్రసాద్ (తీర్థయాత్రల పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక వారసత్వ వృద్ధి) పథకంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని చేర్చనున్నారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ ఈ ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో తుది నిర్ణయం తీసుకుని అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ పథకం కింద ఆలయ పరిసరాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేయడంతోపాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తారు. దీనికి ముందు వేములవాడ పురపాలిక మాస్టర్ ప్లాన్–2050 అమలు కావాలి. రెండేళ్ల క్రితమే ప్రారంభించిన ఈ ప్రక్రియ డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌కు ముందే నిలిచిపోయింది. రాజన్న ఆలయం, వేములవాడ పట్టణం అభివృద్ధి రెండూ ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్న అంశాలు. దీనికోసం ఏర్పాటు చేసిన వీటీఏడీఏతో ఆలయ విస్తరణ, అభివృద్ధి, పర్యాటకంగా తీర్చిదిద్దాల్సిన వాటిపై ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. ఇది పూర్తిస్థాయిలో అమలు కావాలంటే మాస్టర్‌ప్లాన్ ప్రధానం. దిల్లీకి చెందిన ప్రైవేటు ఏజెన్సీకి సర్వే బాధ్యతలు అప్పగించారు. వీరు డిసెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. భవి ష్యత్తు అవసరాలు తీర్చేలా కొత్త ప్రణాళిక అమలు కానుంది. పురపాలిక పరిధిలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ప్రాంతాల్లో నివాస, వాణిజ్య జోన్‌లుగా ఏర్పాటు చేయనున్నారు.

## నూతన జిల్లా చేనేత జౌలి శాఖ ఏ డి గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ కు ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 19ఉమ్మడి నల్గొండ జిల్లాలో నిరుపేద బడుగు బలహీన వర్గాల కుటుంబంలో పుట్టి ఉన్నతమైన స్థాయికి ఎదుగుతూ చేనేత ఏ డి ఓ మరియు డి ఓ గా కొనసాగుతూ అహర్నిశలు చేనేత వ్యవస్థ కోసం పాటుపడుతూ ముందుకు సాగుతున్నటువంటి శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌలి శాఖ ఏ డి గా శ్రీనివాస్ నూతనంగా పదవి బాధ్యతలు ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఈ సందర్భంగా గౌరవప్రదంగా బుధవారం రోజు పద్మశ్రీ చింతకింది మల్లేశం,ఆలేరు పట్టణ కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్,ఎలగందుల సిద్దులు, చేనేత కళాకారులు తదితరులు పాల్గొని ఏ డి శ్రీనివాస్ కు గౌరవప్రదంగా చేనేత శాలువాతో సత్కరించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ..చేనేత కళాకారుల,చేనేత వ్యవస్థ కోసం,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, చేనేత జౌళి శాఖ మంత్రి కమిషనర్ ద్వారా చేనేత కళాకారులకు రానున్న పథకాలు కానీ,చేనేత వ్యవస్థను మరింత ముందుకు తీసుకుపోవాలి అని చేనేత ఆదుకోవాలని కోరడం జరిగింది.దీనికి గాను ఏ డి శ్రీనివాస్ గమాట్లాడుతూ.చేనేత కళాకారుల



కోసం చేనేత వ్యవస్థ కోసం నా కృషి తోడ్పాటు మీకు ఎల్లవేళలా ఉంటానని మీతో పాటు చేనేత వ్యవస్థ కోసం అహర్నిశలు శ్రమించి పాటుపడతానని సానుకూలంగా స్పందించారు.